నమస్తే తెలంగాణ
వాతావరణం
గరిష్ఠం 29⁰
కనిష్ఠం 17⁰
# హైదరాబాద్
మంగళవారం 2, జనవరి 2018 ntnews.com nthyd.com పేజీలు : 20

## తాగి నడిపి.. బుక్కయ్యారు

3 కమిషనరేట్లలో 2499 మంది పట్టివేత

31 అర్ధరాత్రి విస్తృతంగా తనిఖీలు

4






# 'గేటెడ్' గృహమే కదా.. స్వర్గసీమ

పచ్చటి చెట్లు, చక్కటి సెక్యూరిటీతో పాటు సకల సదుపాయాలకే ఓటు

ధర ఎక్కువైనా వాటివైపే మొగ్గు

మారుతున్న నగరవాసుల అభిరుచి

ఔటర్ చుట్టూ పెరుగుతున్న కొత్త ట్రెండ్

మూడేళ్లలో 31 చోట్ల 'కమ్యూనిటీ'లు

18

**చుట్టూ పచ్చటి చెట్లుండాలి. చక్కటి సెక్యూరిటీ ఉండాలి.** పిల్లలకు ఆటస్థలాలు, పెద్దలకు వాకింగ్ ఏరియా ఉండాలి. అక్కడే క్లబ్, జిమ్, పార్క్ ఉంటే మరీ మంచిది. స్విమ్మింగ్ పూల్ కూడా ఉంటే ఎండాకాలం వినోదానికి కొరతే ఉండదు. ఫ్లాట్ లాంటి షేరింగ్ ప్రాపర్టీ కన్నా మనకే సొంతమైన ప్లాట్‌తో కూడిన ఇల్లు దొరికితే అంతకన్నా అదృష్టం ఇంకేముంటుంది. కొంచెం ధర ఎక్కువైనా సరే..ఇన్ని సదుపాయాలు ఉండాలని కోరుకుంటున్నవారి సంఖ్య రానురానూ పెరుగుతూ వస్తున్నది. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్, దూలపల్లి, బాచుపల్లి, మోఖిల, గుండ్లపోచంపల్లి, ఉస్మాన్ నగర్, కోకాపేట, శ్రీనగర్, కిష్టారెడ్డి పేట, నెక్నాంపూర్, ఆదిబట్ల, గండిపేట, కొల్లూరు, కిస్మత్‌పూర్, బండ్లగూడ, భౌరంపేట, మల్లంపేట, శంకర్‌పల్లిలలో గేటెడ్ కమ్యూనిటీల సంఖ్య పెరుగుతున్నది. ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ గత మూడేళ్ల కాలంలో 31 చోట్ల కొత్తగా ఇలాంటివి నిర్మితమవడం మారుతున్న నగరవాసి అభిరుచికి నిదర్శనంగా నిలుస్తున్నది. ఈ నేపథ్యంలోనే.. గేటెడ్ కమ్యూనిటీలకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకొని హెచ్ఎండీఏ కూడా అన్ని ధ్రువీకరణ ప్రతాలు కలిగిన రియల్టర్లకు కేవలం పదిహేనురోజుల్లోపే అనుమతులు ఇస్తుండడం గమనార్హం.

-సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

## నుమాయిష్ షురూ

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 45 రోజుల పాటు కొనసాగనున్న సందడి

20



లక్కీడ్రా పేరుతో కంట్రీక్లబ్ మోసం మెయిన్‌లో..
సందర్శకులకు రాష్ట్రపతి భవన్ ఆహ్వానం 20

# ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

• సందడి చేసిన యువతీయువకులు



బంజారాహిల్స్‌లోని ఓ పబ్‌లో డ్యాన్స్ చేస్తున్న యువతులు



హిమాయత్‌నగర్ : టీటీడీ ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ బండారు దత్తాత్రేయ



బంజారాహిల్స్ : న్యూ ఇయర్ సందర్భంగా జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో భక్తుల రద్దీ

**బంజారాహిల్స్, జనవరి 1 (నమస్తే తెలంగాణ) :** నూతన సంవత్సర వేడుకలు ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఘనంగా జరుపుకున్నారు. పబ్‌లు, రెస్టారెంట్లతో పాటు పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఈవెంట్లు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం నుంచి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ఇళ్ల వద్ద కార్యకర్తల సందడి మొదలైంది. తమ నాయకులకు శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్దసంఖ్యలో వచ్చిన కార్యకర్తలు కేక్‌లు కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.

## నేటి నుంచి టీటీడీలో సిల్క్, కాటన్ వస్త్ర ప్రదర్శన

**హిమాయత్‌నగర్, డిసెంబర్ 1 :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నేటి నుంచి ఈ నెల 13వ తేదీ వరకు హిమాయత్‌నగర్ లిబర్టీ టీటీడీ కల్యాణమండపంలో సిల్క్, కాటన్ వస్త్ర ప్రదర్శనను టాలీవుడ్ నటులు రవీంద్రారెడ్డి, విష్ణురెడ్డిలు ప్రారంభిస్తారని నిర్వాహకుడు అక్బర్ అలీ తెలిపారు. నేటితరం యువతులు, మహిళలకు నచ్చే విధంగా ఉన్న అన్ని రకాల వస్త్రాలను అందుబాటులో ఉంచామని తెలిపారు.

## సీఎం కేసీఆర్‌కు ఆత్మీయ శుభాకాంక్షలు



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రసన్నరాంమూర్తి

**ఖైరతాబాద్, జనవరి 1 :** నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ప్రసన్న, ఆమె భర్త, టీఆర్‌ఎస్ నాయకుడు కె.రామ్మూర్తి (లల్లు) సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అదేవిధంగా రాష్ట్ర గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్‌ను కూడా కె. ప్రసన్న, రాంమూర్తి దంపతులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మన్నె గోవర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న మన్నె గోవర్ధన్‌రెడ్డి, శ్రీవేంకటేశ్వర ఆలయం చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

**బంజారాహిల్స్ (నమస్తే తెలంగాణ) :** నియోజకవర్గం టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన టీఆర్‌ఎస్ కార్యకర్తలు, అభిమానులు గోవర్ధన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి కేక్‌లు కట్ చేయించారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, ఖైరతాబాద్, సోమాజిగూడ, హిమాయత్‌నగర్ డివిజన్లనుంచి భారీగా తరలిచ్చిన అభిమానులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, శ్రీవేంకటేశ్వర ఆలయం చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 87మందిపై కేసులు

**బంజారాహిల్స్, డిసెంబర్ 1(నమస్తే తెలంగాణ) :** న్యూ ఇయర్ సందర్భంగా అన్ని రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని చేసిన హెచ్చరికలను బేఖాతరు చేసిన మందుబాబులకు ట్రాఫిక్ పోలీసులు చెక్ పెట్టారు. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారు జాము దాకా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు మోతాదుకు మించి మద్యం సేవించిన 87మందిపై కేసులు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ రోడ్ నెం 45లో నిర్వహించిన తనిఖీల్లో 43మందిపై కేసులు నమోదు చేశారు. 27కార్లు, 16 బైకులను స్వాధీనం చేసుకున్నారు. బంజారాహిల్స్ పోలీసుల ఆధ్వర్యంలో కళింగభవన్ చౌరస్తా, టీడీపీ భవన్, జూబ్లీహిల్స్‌లోని నీరూస్ చౌరస్తా ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 14కార్లు ,30బైకులను స్వాధీనం చేసుకున్న ట్రాఫిక్ పోలీసులు 44మందిపై కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ డీసీపీ ఎల్‌ఎస్.చౌహాన్, ముగ్గురు ట్రాఫిక్ ఏసీపీలతో పాటు జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బల్వంతయ్య తదితరులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

**52 మందిపై..**

**ఖైరతాబాద్ :** నూతన సంవత్సరం సందర్భంగా మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ట్రాఫిక్ పోలీసులు కొరడా జులిపించారు. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో 52 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఈ మేరకు ట్రాఫిక్ ఏసీపీ కోటేశ్వర్‌రావు వివరాలు వెల్లడించారు. లైఫ్‌స్టైల్, పార్కు హోల్, గ్రీన్‌ల్యాండ్స్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్‌పాయింట్లలో ఏడు కార్లు, 45 ద్విచక్రవాహన దారులకు బ్రీత్ ఎనలైజింగ్ పరీక్షలు నిర్వహించగా, 100 నుంచి 400కు మోతాదు మద్యం సేవించినట్లు తేలింది. వారందరిపై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు.



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న సోమాజిగూడ డివిజన్ బీఎస్‌మక్తా వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉత్తమ్ జగన్ - ఖైరతాబాద్



**ఖైరతాబాద్ :** కురుమలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని టీఆర్‌ఎస్ నాయకులు మల్లప్ప, మాజీ కార్పొరేటర్లు దేవర కరుణాకర్, వెంకటేశ్ కోరారు. కురుమ సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను చింతలబస్తీలోని వారి కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు.



## కష్టజీవులకు సన్మానం

**ఖైరతాబాద్, జనవరి 1 :** నిత్యం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచటంతో పాటు ప్రజలకు ఆహ్లాదం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందిస్తున్న జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులను జీహెచ్ఎంసీ అధికారులు సన్మానించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సర్కిల్ 10ఎ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు, వైద్యాధికారి భార్గవ నారాయణ నేతృత్వంలో 18 మంది పారిశుధ్య సిబ్బందిని సోమవారం ఖైరతాబాద్ సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారితో కలిసి కేక్ కట్ చేయించారు.



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న డీసీ శ్రీనివాస రావు, ఎంఎంఓహెచ్ భార్గవ నారాయణ

## మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య

**బంజారాహిల్స్, జనవరి 1(నమస్తే తెలంగాణ) :** మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిలింనగర్‌లోని జ్ఞానీజైల్‌సింగ్‌నగర్ బస్తీలో నివాసం ఉంటున్న డి.సునీల్(35) స్థానికంగా కేబుల్ కనెక్షన్ బాయ్‌గా పనిచేస్తుంటాడు. సునీల్ భార్య పద్మ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తోంది. చాలాకాలంగా చీప్ లిక్కర్‌కు అలవాటు పడ్డ సునీల్‌కు ఊపిరితిత్తుల సమస్య ఏర్పడింది. మద్యం మానేస్తేనే బతుకుతావని డాక్టర్లు హెచ్చరించడంతో ఆరునెలలుగా మందు మానేశాడు. ఈ నేపథ్యంలో సోమవారం పీకల దాకా మద్యం సేవించి ఇంటికి వచ్చిన సునీల్ తనకు విపరీతమైన కడుపునొప్పి వస్తుందని, మందులు కొనుక్కోవడానికి డబ్బులు కావాలని అడిగాడు. దీంతో పక్కింటికి వెళ్లి డబ్బు అడిగి తెస్తానని భార్య పద్మ వెళ్లింది. కాసేపటికి ఇంటికి వచ్చి చూడగా ఫ్యాన్‌కు కేబుల్ వైర్‌తో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సునీల్ కనిపించాడు. స్థానికుల సాయంతో అపోలో ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు పేర్కొన్నారు. ఈ మేరకు సునీల్ మృతిపై భార్య ఇచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# పాత పేపర్లతోనూ ప్రజాసేవ

- రీసైక్లింగ్ చేయించి నోట్ పుస్తకాల తయారీ
- ఉచితంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ
- సేవా కార్యక్రమాల్లో 'యువత' ఆదర్శం

రాంనగర్: పేద వారికి సహాయం చేయాలంటే డబ్బు కాదు, మనసు ఉండా లని ఓ స్వచ్ఛంద సంస్థ నిరూపించింది. నోట్ పుస్తకాలు తయారు చేయించి, వాటిని పేద విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు 'యువత' అనే స్వచ్ఛంద సంస్థ ముందు కొచ్చింది. ఏడేళ్ల క్రితం రాంనగర్‌లో 'యువత' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపిం చారు. ఈ సంస్థ ద్వారా అనేక సేవ కార్యక్ర మాలు, ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వ హించారు. పర్యావరణం కాపాడేందుకు మట్టితో వినాయక విగ్రహాల పంపిణీ, మొ క్కల పంపిణీ, చదువుకు దూరమైన పేద పిల్లలను బడి వైపు మళ్లిస్తున్నారు. ప్లాస్టిక్ వాడొద్దని ప్రచారం చేయడం, రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, ట్రాఫిక్‌పై అవగాహన, పర్యావరణ అనుకూల దీపావళి వంటి కార్యక్ర మాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఇటీవల ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని ఈజీకే ఎన్ క్లేవ్ అపార్ట్‌మెంట్ వాసులతో మాట్లాడి వారి వద్ద ఉన్న పాతపుస్తకాలు, న్యూస్ పేపర్లను సేకరించారు. 'మిషన్ -బీ' కార్యక్రమం పేరుతో నగర వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 10వేల కిలోల పాత పేపర్లను సేకరించారు. దాదాపు 35వేల కిలోల పాత పేపర్లను సేకరించి వాటిని రీసైక్లింగ్ చేయించనున్నారు. దాంతో లక్ష నోట్ బుక్‌లను తయారు చేయించి ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచి తంగా పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ స్వచ్ఛంద సంస్థలో దాదా పు 200 మంది సభ్యులుగా ఉన్నారు. వారిలో ఎక్కువ మంది విద్యార్థులు కావడం విశేషం. అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు పేపర్లను సేకరించి జనవరి నుంచి రీసైక్లింగ్ చేయించే పనుల్లో నిమగ్నమవుతారు. ఈ సేవా కార్యక్రమాల గురించి తెలుసుకున్న పలువురు సినీ నటులు సైతం వారిని అభినందించి మద్దతు తెలిపారు.




## సామాజిక బాధ్యతగా...



మేం ఇంతవరకు ఎవ్వరి నుంచి సహాయంగాని, డబ్బులు గాని ఆశించలేదు. సొంత ఆలోచనతో కలిసి కట్టుగా తామే ఖర్చులు భరి స్తూ సేవ కార్యక్రమాలు చేస్తున్నాం. పేదలకు సేవ చేయడం సామాజిక బాధ్యతగా తీసుకున్నాం. ఇప్పటి వరకు దాదాపు 127 ఈవెంట్లు చేయడం జరిగింది. 35వేల కిలోల పాత పుస్తకాలు, పేపర్లు సేకరించడమే మా లక్ష్యం.

-నీలేష్, యువత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు

## అందరూ బాగుండాలనే కాన్సెప్ట్ మాది ...



తమతో పాటు అందరూ బాగుండాలనే లక్ష్యంతో సేవ కార్యక్రమాలు చేస్తున్నాం. ఓ వైపు చదువు మరోవైపు సేవ కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉన్నది. ప్రతి ఈవెంట్‌లో పాల్గొంటాను. పేదలకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. -శ్రీలేఖ, యువత సంస్థ కమిటీ సభ్యురాలు

# తరగతి గదులు వదిలి..

- ఓయూలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ మెగా క్యాంపు
- నగర వ్యాప్తంగా 6 కళాశాలల యూనిట్ల నుంచి 450 మంది విద్యార్థినీ, విద్యార్థుల హాజరు



ఉస్మానియా యూనివర్సిటీ : కేంద్రప్రభుత్వ యువజన సర్వీస్‌ల శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ మెగాక్యాంపును ఉస్మానియా యూనివర్సిటీలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపులో నగరంలోని ఆరు డిగ్రీ కళాశాలల నుంచి 450 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. ఇందులో 225 మంది అమ్మాయిలు, 225 మంది అబ్బాయిలు ఉన్నారు. అలాగే తొమ్మిది మంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కూడా విద్యార్థులకు గైడ్ చేసేందుకు పాల్గొన్నారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛ భారత్, శ్రమదానం లాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు.

అదేవిధంగా ఓయూ పరిసర ప్రాంతాలైన మాణికేశ్వరీ నగర్, సీతాఫల్‌మండి, రవీంద్రనగర్, ఓయూ బస్తీలు తదితర ప్రాంతాలలో కూడా వారు తమ కార్యక్రమాలను విస్తరిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, రక్తదానం, మూఢ నమ్మకాల నివారణ లాంటి అంశాలపై కూడా బస్తీ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఓయూ ఎన్ఎస్ఎస్ మెగాక్యాంపును గత నెల 27న ఓయూ ఫ్యాకల్టీక్లబ్‌లో వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎస్. రామచంద్రం ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం ఎన్ఎస్ఎస్ జెండా ఆవిష్కరణ, ప్రతిజ్ఞ చేయగానే విద్యార్థులు ఫీల్డ్‌కు వెళ్ళి సేవ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసాన్ని కలిగించి నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి భావి భారత భవిష్యత్ నిర్మాణం దిశగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ముందుకుసాగేందుకు పలు అంశాలపై పలువురు ప్రముఖులచే ఉపన్యాస కార్యక్రమాలను అందిస్తున్నారు. రహదారి భద్రతపై ట్రాఫిక్ పోలీసులచే అవగాహన కార్యక్రమాలను కూడా చేపడుతున్నారు. ఓయూలో కొనసాగుతున్న వారంరోజుల క్యాంపులో విద్యార్థులతో పాటు ప్రోగ్రామ్ ఆఫీసర్లు వీరి వెంటే ఉన్నారు. వీరిలో సైఫాబాద్ సైన్స్ పీజీ కళాశాల నుంచి నెథాలియన్, నవనీత, ప్రగతి మహావిద్యాలయ డిగ్రీ కళాశాల నుంచి భూపాల్‌రెడ్డి, భద్రుకా కామర్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల నుంచి కిషన్, మంజుల, ఫాతిమా, లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల నుంచి ప్రశాంత్, సికింద్రాబాద్ పీజీ కళాశాల నుంచి డాక్టర్ కె. రమేశ్‌బాబు, భవన్స్ న్యూ సైన్స్ కళాశాల నుంచి డాక్టర్ పట్టా వెంకటేశ్వర్లు, సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రెడ్డి శ్రీనివాస్, కోట్ల మహిపాల్, శరత్‌నాయక్ విద్యార్థులకు గైడ్ చేస్తున్నారు.



## క్రమశిక్షణ ప్రాధాన్యత తెలిసింది



విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ ఎంత అవస రమో ఎన్ ఎస్ ఎస్ ద్వారా తెలిసింది. అలాగే సమాజ నిర్మాణంలో, సమ స్యల పరిష్కారంలో ప్రజల మధ్య ఐక్యత ఎలా ఉండాలి అనే అంశం కూడా తెలిసింది.

రేణుక, లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల

## కమ్యూనిటీ కోసం



ఎన్ఎస్ఎస్ ద్వారా కమ్యూనిటీ కోసం పనిచేసే భాగ్యం కలుగుతోంది. ఒక వ్యక్తిగా కాకుండా ఒక సంస్థ ద్వారా చేస్తున్న మా కార్యక్రమాలను ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. మమ్మల్ని అభినందిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ అం శాలపై బస్తీ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

కవిత, భద్రుకా ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల

## బంగారు తెలంగాణ నిర్మాణంలో ...



సీఎం కలలుగన్న బంగారు తెలంగాణ నిర్మాణంలో ఎన్ ఎస్ఎస్ విద్యా ర్థుల పాత్ర కూడా ఉంటుంది. ఈ దిశగా విద్యార్థులను తయారు చేస్తున్నాం. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు జాతి నిర్మాణంలో కీలక పాత్ర వహి స్తాయి.

ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల

## తెలంగాణాకే గర్వకారణం



సామాజిక సేవా కార్యక్రమాల్లో ఓయూ ఎన్ ఎస్ఎస్ దేశ వ్యాప్తంగానే ముందంజలో ఉం డడం తెలంగాణ రాష్ర్టానికే గర్వకారణం. ఓయూ ఎన్ఎస్ఎస్ ద్వారా చేస్తున్న పలు కార్యక్రమాలకు అవార్డులు కూడా వస్తున్నాయి. జాతీయ స్థాయి క్యాంపులు, శిక్షణా శిబిరాలకు ఓయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎంపికవుతున్నారు.

ప్రొఫెసర్ చంద్రునాయక్, ఓయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్

## మరింత ముందుకు..



ఓయూలో మెగా క్యాంపు ద్వారా నగర విద్యార్థులు చే స్తున్న కార్యక్రమాలు నన్ను ఎంతో ఆకట్టుకుంటున్నాయి. విద్యార్థుల సేవా కార్య క్ర మంలో ఒక వైస్ చాన్స్‌లర్‌గా మరింత ఉత్సా హంతో యూని వర్సిటీని మరింత ముందుకు తీసుకుపోయేందుకు ఆత్మవిశ్వాసం నాకు కలుగుతోంది.

ప్రొఫెసర్ రామచంద్రం, వీసీ

# తాగి నడిపి..బుక్కయ్యారు

- ఫలించిన పోలీస్ డ్రంక్ అండ్ డ్రైవ్ వ్యూహాలు
- ఇన్సిడెంట్ ఫ్రీగా నూతన సంవత్సర వేడుకలు
- సిటీలో 22,530 వాహనాల తనిఖీలు.. 1, 683 మందిపై కేసులు
- సైబరాబాద్, రాచకొండ పరిధిలో 816 మందిపై కేసులు, వాహనాలు సీజ్



జూబ్లీహిల్స్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నూతన సంవత్సర వేడుకలను ఇన్సిడెంట్ ఫ్రీగా నిర్వహించాల ని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు ఏర్పాటు చేసుకున్న వ్యూహాలు మంచి ఫలితాలిచ్చాయి. ఇందులో ప్రధానమైన డ్రంక్ అండ్ డ్రైవ్ వ్యూహంతో సక్సెస్ సాధించారు. ఎక్కడెక్కడ డ్రంక్ అండ్ డ్రైవ్‌లు ఏర్పాటు చేయాలని ముందస్తుగా ప్లాన్ చేసుకొని ఆయా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ఏ ఒక్క వాహనం కూడా పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకునే వీలు లేకుండా ఈ డ్రైవ్‌లను ఏర్పాటు చేశారు. మరో పక్క ప్రతి చౌరస్తాలోను పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. కాగా.. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారంతా కుటుంబ సమేతంగా కౌన్సెలింగ్‌కు హాజరై, తరువాత కోర్టుకు హాజరుకావాలి. వారు తాగిన మోతాదులను బట్టి న్యాయస్థానం కోర్టులో శిక్షలు ఖరారు చేయనుంది. డిసెంబర్ 31 రాత్రి నగరంలో చేపట్టిన డ్రైంక్ అండ్ డ్రైవ్‌లో 1683 మంది, సైబరా బాద్‌లో 582 మంది, రాచకొండ పరిధిలో 234 మంది మందుబాబులు పట్టుబడ్డారు.

***నగర పరిధిలో...***

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 100 ప్రత్యేక బృందాలతో హైదరాబాద్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 1683 మంది మందుబాబులను పట్టుకున్నారు. ఆదివారం రాత్రి 9 గంటల నుంచి ప్రారంభమైన స్పెషల్ డ్రైవ్ సోమవారం ఉదయం 5 గంటల వరకు కొనసాగింది. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో 22,540 వాహనాలను తనిఖీ చేయగా 1,683 మంది పట్టుబడ్డారు. హైదరాబాద్ పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలతో 2018 నూతన సంవత్సరాన్ని ఇన్సిడెంట్ ఫ్రీగా ఆహ్వానించారు. గత ఏడాది హైదరాబాద్‌లో సుమారు 1100 కేసులు నమోదు కాగా ఈ సారి 1,683 కేసులు నమోదు అయ్యాయి. నగరంలోని 25 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో రెండు నుంచి నాలుగు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాలపై ప్రత్యేకంగా పోలీసులు ఫోకస్ పెట్టారు. ఇక్కడ టీవీ యాంకర్ ప్రదీప్ పోలీసులకు చిక్కగా, ఖరీదైన కార్లలో మందు తాగి ప్రయాణిస్తున్న పలువురు ఈ డ్రైవ్‌లో పట్టుబడ్డారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఎక్కువగా అవగాహన ఉన్న వారే పట్టుబడ్డారు. ఒకే సారి 276 కార్లు, 1,310 ద్విచక్రవాహనాలు పట్టుబడడం ఇదే మొదటి సారి. పట్టుబడ్డ వారిలో దాదాపు 95 శాతం చదువుకున్న వారే కావడం గమనార్హం.

***సిటీలో పట్టుబడిన వాహనాలు***

| డిస్ట్రిక్ట్స్ | కేసులు | బైక్‌లు | కార్లు | ఆటోలు | ఇతర వాహనాలు | మొత్తం తనిఖీ చేసిన వాహనాలు |
|---|---|---|---|---|---|---|
| నార్త్ | 516 | 410 | 103 | 2 | 1 | 9489 |
| సౌత్ | 1167 | 900 | 173 | 84 | 9 | 13051 |
| మొత్తం | 1683 | 1310 | 276 | 86 | 10 | 22530 |

***పోలీసులు బాగా పనిచేశారు...***



గత ఏడాది 102 రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించగలిగాం. ఈ ఏడాది అదే స్ఫూర్తితో పనిచేసి నూతన సంవత్సరం వేడుకల్లో ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకున్నాం. ఇందులో భాగంగా ప్రజలను భాగస్వామ్యులను చేసి మద్యం తాగి వాహనాలు నడుపొద్దంటూ అవగాహన కల్పించాం. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఒక్క ప్రమాదం కూడా జరుగకుండా ఉండడానికి లా అండ్ అర్డర్ పోలీసులతో కలిసి ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేశారు. 100 ప్రత్యేక బృందాలతో రాత్రంతా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడంతో ఒక్క ప్రమాదం కూడా జరుగలేదు. *– డాక్టర్ వి.రవీందర్, నగర ట్రాఫిక్ జాయింట్ సీపీ*

***సైబరాబాద్, రాచకొండ పరిధిలో...***

సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్‌ల పరిధిలో ట్రాఫిక్ పోలీసులు ఆదివారం రాత్రి 10 నుంచి సోమవారం ఉదయం 5 గంటల వరకు తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సైబరాబాద్ పరిధిలో దాదాపు 300కు పైగా ట్రాఫిక్ పో లీసులు 50 ప్రాంతాల్లో స్పీడ్ కంట్రోల్ స్టాపర్స్‌ను ఏర్పాటు చేసి దాదాపు 13 వేల వాహనాదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించారు. వీరిలో 582 మంది వాహనదారులపై డీడీ కేసులను నమోదు చేసి వారి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

అలాగే రాచకొండ పరిధిలో దాదాపు 28 ఎస్ కర్వ్(మలుపు)లను ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రించారు. మొత్తం 10 వేల వాహనాలను తనిఖీ చేసి 234 మంది వాహనదారులపై డీడీ కేసులను నమోదు చేసి వాహనాలను సీజ్ చేశారు. ఓఆర్‌ఆర్‌పై వాహనాల ఎంట్రీని నియంత్రించడంతో ఈసారీ ఒక్క ప్రమాదం కూడా చోటు చేసుకోలేదు.

ఇది ఇలా ఉండగా.. మల్కాజిగిరి, భువనగిరి ప్రాంతంలో వాహనదారులు ముగ్గురు సెల్ఫ్ స్కిడ్(వారంతటా వారుగా) అయ్యి మృత్యువాత పడ్డారు.

# మద్యం మత్తులో యువకుల వీరంగం

**అర్ధరాత్రి మహిళా వసతి గృహంపై దాడి**

**పోలీసుల అదుపులో నలుగురు.. పరారీలో మరో ఇద్దరు**

**దిల్‌సుఖ్‌నగర్ కమలా నగర్‌లో ఘటన**



మహిళా వసతి గృహంపై దాడి చేస్తున్న యువకులు

**చంపాపేట :** మద్యం మత్తులో ఆరుగురు యువకులు అర్ధరాత్రి ఓ మహిళా వసతి గృహంపై దాడి చేసి హంగామా సృష్టించారు. ఈ సంఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్ కమలానగర్ రోడ్ నెం. 3లో మైత్రి మహిళా వసతి గృహం ఉం ది. దాని ఎదురుగానే జోసఫ్ బాలుర వసతి గృహం ఉంది. కాగా.. డిసెంబర్ 31న రాత్రి బాలుర వసతిగృహంకు చెందిన ఆరుగురు యువకులు అర్ధరాత్రి వరకు మద్యం సేవించి మహి ళా వసతి గృహానికి వచ్చారు. బిగ్గరగా అరుస్తూ బీరు మద్యం బాటిళ్లు, రాళ్లు విసిరి దాడి చేశారు. వసతి గృహం అద్దాలు ధ్వంసం అయ్యాయి. దీంతో వసతిగృహ మహిళలు భయాందోళనకు గురయ్యారు. మహిళా వసతి గృహం నిర్వాహకుడు భాస్కర్ సరూర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వసతి గృహంపై దాడి చేసిన ఆరుగురు యువకుల్లో బాయ్స్ హాస్టల్ నిర్వాహకుడు జోసఫ్ కూడా ఉన్నారని పోలీసులు గుర్తించారు. దాడికి పాల్పడ్డ హాస్టల్ నిర్వాహకుడు జోసఫ్‌రెడ్డి, కరీంనగర్‌కు చెందిన గోవింద్(22), బ్రాహ్మ రెడ్డి(26), భాస్కర్ (24)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు మణిదీప్, బాబాలు పరారీలో ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## హుస్సేన్‌సాగర్‌లో గుర్తు తెలియని శిశువు మృతదేహం స్వాధీనం



**బేగంపేట :** హుస్సేన్ సాగర్ నీటిలో గుర్తు తెలియని శిశువు మృత దేహాన్ని సోమవారం లేక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి కథనం ప్రకారం.. ట్యాంక్ బండ్ కందుకూరి వీరేశలింగం పంతులు విగ్రహం వద్ద బాబు మృత దేహం ఉన్నట్టు గుర్తించిన సందర్శకులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు నీటిలో ఉన్న శిశువు మృత దేహాన్ని వెలికి తీశారు. అనంతరం రాంగోపాల్‌పేట పోలీసులకు కేసు అప్పగించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. బాబుకు సుమారు ఐదు రోజుల వయస్సు ఉంటుందని పోలీసులు తెలిపారు.

## చిట్టీ డబ్బులు కట్టలేక హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యాయత్నం

**మహిళను కాపాడిన లేక్ పోలీసులు**



లేక్ పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి

**బేగంపేట :** భర్తకు తెలియకుండా చిట్టీవేసి... ఆ డబ్బులు కట్టలేక ఓ మహిళ హుస్సేన్‌సాగర్‌లో దూకి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన లేక్ పోలీసులు అమెను కాపా డారు. లేక్ ఇన్‌స్పెక్టర్ ధనలక్ష్మి కథనం ప్రకారం... సికింద్రాబాద్ కవాడిగూడ ప్రాంతానికి చెందిన ఓ గృహిణి భర్తకు తెలియకుండా చిట్టీ వేసింది. ఆ చిట్టీపాడి డబ్బుల ను ఇంట్లోకి వినియోగించింది. అయితే ఆ డబ్బులు సరిగ్గా కట్టడంలేదు. దీంతో చిట్టీ ఓనర్ డబ్బుల కోసం ఆమెను నిలదీశాడు. దీంతో ఏం చేయాలో తెలియక ఆదివారం సా యంత్రం ట్యాంక్ బండ్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నిస్తుండగా లేక్ పోలీసులు గుర్తించి ఆమెను కాపాడారు. అనంతరం భర్త, కుటుంబ సభ్యులను పిలిపించి పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ చేశారు. అ నంతరం కేసును గాంధీ నగర్ పోలీసులకు అప్పగించారు.

# ప్రజల ఫిర్యాదులపై తాత్సారం చేయొద్దు

**కొత్త సంవత్సరం పనితీరు మెరుగునకు రాచకొండ సీపీ సూచనలు**



కేక్ కట్ చేస్తున్న రాచకొండ సీపీ మహేష్ భగవత్

**సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:** ఫిర్యాదులపై తాత్సారం చేస్తే చర్యలు తప్పవని రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ సిబ్బందికి దిశా నిర్ధేశం చేశారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఎల్బీనగర్ ప్రాంతంలో ఇన్‌స్పెక్టర్ ఆ స్థాయి అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పని తీరును మెరుగుపర్చుకునేందుకు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ఉండడంతోపాటు.. వారు ఇచ్చే ఫిర్యాదులపై కేసులను నమోదు చేసి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని వివరించారు. అదే విధంగా కొత్త ఏడాదిలో సిబ్బంది టెక్నాలజీపై అవగాహన పెంచుకుని నైపుణ్యతను పెంపొందించుకోవాలని కోరారు. సైబర్ క్రైం పెరుగుతున్న నేపథ్యంలో వాటి నియంత్రణకు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సీపీ మహేష్ భగవత్ సిబ్బందికి స్పష్టం చేసినట్లు సమాచారం. ఇటీవల ఎస్‌ఐల నుంచి ఇన్‌స్పెక్టర్‌లుగా పదోన్నతి పొందిన దాదాపు 36 మంది రాచకొండకు కేటాయించడంతో.. వారిని ప్రతి పోలీసు స్టేషన్‌కు డీఐగా కేటాయించి నేర నియంత్రణకు కృషి చేద్దామని సీపీ చెప్పారు. అనంతరం సిబ్బంది సమక్షంలో న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించి సీపీ కేక్ కట్ చేశారు. అంతకు ముందు సీపీ రాత్రంతా విధుల్లో ఉంటూ కమిషనరేట్ పరిధిలోని పరిస్థితులను సమీక్షించారు. దీంట్లో భాగంగా అల్కాపురి ప్రాంతంలో అర్ధరాత్రి 12 గంటలకు పోలీసు అధికారుల సమక్షంలో సీపీ కేక్ కట్ చేశారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి



సయ్యద్ రియాజ్ మృతదేహం

**ఖైరతాబాద్ :** పొట్టకూటి కోసం నగరానికి వచ్చిన ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. సైఫాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మెదక్ జిల్లాకు చెందిన సయ్యద్ అహ్మద్ దంపతుల కుమారుడు సయ్యద్ రియాజ్ (20) రెండు రోజుల క్రితం స్విగ్గీలో ఫుడ్ సప్లయర్‌గా చేరాడు. లక్డీకాపూల్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. సోమవారం సాయంత్రం ఆహార పదార్థాల డెలివరి కోసం వాహనంపై నిరాంకారి భవన్ ఎదురుగా లోటస్ దవాఖాన మీదుగా వెళ్తుండగా భద్రాచలం కుంటకు వెళ్తున్న పరిగి డిపోకు చెందిన (టీఎస్34జడ్0014) ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టింది. దీంతో సయ్యద్ రియాజ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతడిని స్థానిక ప్రైవేటు దవాఖాన కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా.. మృతుడి తల్లి మెహిదీపట్నంలో ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స కోసం మరో కుమారుడితో వచ్చింది. రియాజ్ మరణవార్త తెలుసుకున్న తల్లి సంఘటన స్థలంలో కన్నీమున్నీరుగా విలపించింది. ప్రమాదానికి కారకుడైన బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

| శ్వాసాంగం | శ్వాసక్రియ విధానం | జరుపుకునే జీవి |
|---|---|---|
| చర్మం | చర్మీయ శ్వాసక్రియ | అమీబా, కప్ప, వానపాము, జలగ |
| మొప్పలు | జల శ్వాసక్రియ | కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత |
| ఊపిరితిత్తులు | పుపుస శ్వాసక్రియ | కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు |
| వాయునాళం | వాయునాళ శ్వాసక్రియ | కీటకాలు |

**పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)**
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

# ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?



## పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

### 4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


| విటమిన్ | లోపంతో వచ్చే వ్యాధి | లభించే పదార్థాలు |
|---|---|---|
| విటమిన్-సి | స్కర్వీ | పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు |
| విటమిన్ - బి$_{12}$ | హానికర రక్తహీనం | జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా |
| విటమిన్ - డి | రికెట్స్ | కాలేయం, గుడ్లు, సూర్యకాంతి |
| విటమిన్ - బి$_2$ | గ్లాసైటిస్ | పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు |

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చుడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

### 2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవససరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**




6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్క్యూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


### 1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



**పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం**

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

## శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

### 4 మార్కుల ప్రశ్నలు


| 1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత | |
|---|---|
| నాసికాకుహరం | వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి. |
| స్వరపేటిక | స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి. |
| వాయునాళం | ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లేమార్గం |
| వాయుకోశ గోణులు | వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు. |

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వాక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణిల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

### 2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)





2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)




**మహమ్మద్ సలీం షరీఫ్**
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్వాక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



### 1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్ధపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

# Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback... vijetha.nt@gmail.com
విజేత
SENIOR INTER

## MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data ($\bar{x}$) = $\frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data

($\bar{x}$) = $\frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

**Mean of grouped (Continuous) data**

**($\bar{x}$) = $\frac{\Sigma f_i x_i}{N}$ where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M)

=($\frac{n+1}{2}$)th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

**Median for grouped data (M)**

**= $l + (\frac{n}{2} - m)\frac{c}{f}$** Median class = class of $\frac{n}{2}$th item, $l$ = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class,

di = $\frac{x_i - A}{C}$

**Mean Deviation (M.D) of ungrouped data about mean** = $\frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median = $\frac{\Sigma|x_i - M|}{n}$

**Mean Deviation (M.D) of ungrouped data about mean** = $\frac{\Sigma fi|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median

= $\frac{\Sigma fi|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = $N = \Sigma f_i$

**Mean Deviation (M.D) grouped data (continuous data) about mean** = $\frac{\Sigma fi|x_i - \bar{x}|}{N}$

where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median

= $\frac{\Sigma fi|x_i - M|}{n}$ where M = $l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

**variation of grouped (discrete)data**

**= $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$**

**Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$**

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

### SHORT ANSWER QUESTIONS

**1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.**

**Sol:** Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean ($\bar{x}$) = $\frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean ($x_i - \bar{x}$) are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) = $\frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

= $\frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8}$ = 3.25

**2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.**

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is

M = $(\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is

M. D = $\frac{\Sigma|x_i - M|}{n}$

= $\frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11}$ = 2.45

**3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.**

**Sol:** Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N}$ = $\frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8}$ = 8

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$ =

$\frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8}$ =

$\frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8}$ = 24.25

standard deviation $\sigma = \sqrt{24.25}$ = 4.95

**4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.**

**Sol:** Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

=> $\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100$ = 35

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

=> $\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100$ = 22.85

### LONG ANSWER QUESTIONS

**5. Find the mean deviation about the mean for the given data using step deviation method.**

| Marks obtained | 0-10 | 10-20 | 20 - 30 | 30 - 40 | 40-50 |
|---|---|---|---|---|---|
| Num— stu- | 5 | 8 | 15 | 16 | 6 |

**Sol:**

| Class | fi | xi | di = $\frac{x_i - A}{10}$ | fidi | $\lvert x_i - \bar{x}\rvert$ | fi $\lvert x_i - \bar{x}\rvert$ |
|---|---|---|---|---|---|---|
| 0-10 | 5 | 5 | -2 | -10 | 22 | 110 |
| 10-20 | 8 | 15 | -1 | -8 | 12 | 96 |
| 20-30 | 15 | 25 A | 0 | 0 | 2 | 30 |
| 30-40 | 16 | 35 | 1 | 16 | 8 | 128 |
| 40-50 | 6 | 45 | 2 | 12 | 18 | 108 |
| | 50 | | | 10 | | 472 |

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

M.D. = $\frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

= $\frac{1}{50}(472)$ = 9.44

## INTER SPECIAL MATHS - II A

**6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.**

| Marks | 30-40 | 40-50 | 50-60 | 60-70 | 70-80 | 80-90 | 90-100 |
|---|---|---|---|---|---|---|---|
| Num-of stu- | 3 | 7 | 12 | 15 | 8 | 3 | 2 |

**Sol:**

| Class | fi | xi | di = $\frac{x_i - 65}{10}$ | $d_i^2$ | fidi | $fid_i^2$ |
|---|---|---|---|---|---|---|
| 30-40 | 3 | 35 | -3 | 9 | -9 | 27 |
| 40-50 | 7 | 45 | -2 | 4 | -14 | 28 |
| 50-60 | 12 | 55 | -1 | 1 | -12 | 12 |
| 60-70 | 15 | 65 | 0 | 0 | 0 | 0 |
| 70-80 | 8 | 75 | 1 | 1 | 8 | 8 |
| 80-90 | 3 | 85 | 2 | 4 | 6 | 12 |
| 90-100 | 2 | 95 | 3 | 9 | 6 | 18 |
| | 50 | | | | -15 | 105 |

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance = $\sigma^2 = c^2\left[\frac{\Sigma fidi^2}{N} - \left(\frac{\Sigma fidi}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201}$ = 14.18

**7. Find the variance and standard deviation of the following distribution**

| xi | 4 | 8 | 11 | 17 | 20 | 24 | 32 |
|---|---|---|---|---|---|---|---|
| fi | 3 | 5 | 9 | 5 | 4 | 3 | 1 |

**Sol:** $N = \Sigma f_i$ = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30}$ = 14

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



| xi | fi | fixi | $x_i - \bar{x}$ | $(x_i - \bar{x})^2$ | fi x $(x_i - \bar{x})^2$ |
|---|---|---|---|---|---|
| 4 | 3 | 12 | -10 | 100 | 300 |
| 8 | 5 | 40 | -6 | 36 | 180 |
| 11 | 9 | 99 | -3 | 9 | 81 |
| 17 | 5 | 85 | 3 | 9 | 45 |
| 20 | 4 | 80 | 6 | 36 | 144 |
| 24 | 3 | 72 | 10 | 100 | 300 |
| 32 | 1 | 32 | 15 | 225 | 324 |

Variance $\sigma^2 = \frac{\Sigma fi(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30}$ = 45.8

Standard deviation $\sigma = \sqrt{45.8}$ = 6.77

## PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

| Marks | 0-10 | 10-20 | 20-30 | 30-40 | 40-50 | 50-60 | 60-70 |
|---|---|---|---|---|---|---|---|
| Num-suts. | 6 | 5 | 8 | 15 | 7 | 6 | 3 |

7. Find the mean deviation about the mean for the following continuous distribution.


| Sales | 40-50 | 50-60 | 60-70 | 70-80 | 80-90 | 90-100 |
|---|---|---|---|---|---|---|
| Num-companies | 5 | 15 | 25 | 30 | 20 | 5 |

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.

# నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

## PLOT FOR SALE



★భూమి పూజ ఆఫర్ : కొల్లూరు భాష్యం వారి న్యూవిల్లాస్ & ఓపెన్ ప్లాట్స్ ఔటర్ రింగ్ రోడ్‌కి 1.5 Km 100' రోడ్ ఫేసింగ్, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్స్ LP No. 34 డెవలప్‌మెంట్స్, 15 Mnts డ్రైవ్ ఫ్రమ్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9849588299.
NT-194281

★యాదాద్రి: మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎర్రచందనం చెట్లు ఉన్న 55 ఎకరాల DTCP అప్రూవ్డ్ లే అవుట్‌లో మీ ప్లాట్ బుక్ చేసుకొని వారికి ఆర్థిక భరోస ఇవ్వండి సంప్ర: 9849851044
NT-195106.

★కంపెనీ డైరెక్ట్ సేల్ బీబీనగర్ టౌన్‌కి HMDA అప్రూవల్‌తో 100 సిటీ బస్‌రోడ్ ఫేసింగ్ RRR ప్రక్కన AIMS, NIMS, CCMB, METRO రైల్వే స్టేషన్‌కి దగ్గర్లో Open ప్లాట్లు కలవు. EMI సౌ||. Ph: 8985546549
NT-195325

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ||. 4,80,000/- కే, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్స్ కలవు. లోన్స్ 8340806578
NT-195438

★షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,50,000/- మాత్రమే, (నెలకు 5 వేలు EMI) ఫ్రీ రిజి|| & సైట్ విజిట్ ఫ్రీ. Maathrubhoomi Housing Pvt.Ltd. ఫోన్: 8185936389
NT-7071

★రాజేంద్రనగర్ రింగురోడ్ (హిమాయత్‌సాగర్)కు 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్టాండ్‌కు) 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ Plots కలవు. 100 గజాలు 1,50,000/- (EMI కలదు). స్పాట్ రిజి||, సైట్ విజిట్ ఫ్రీ, డైరెక్ట్ కంపెనీ ఆఫర్, Maathrubhoomi Housing Pvt Ltd. Ph: 8374445619
NT-7072

★SSR డెవలపర్స్ వారి యాదగిరిగుట్ట పాత లక్ష్మినరసింహ గుడికి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ అన్ని డె|| తక్కువ ధరలో ప్లాట్స్ కలవు. స్పా||రి||. Ph: **9948033142, 8885731233.**
NT-194280

★మధ్య తరగతి వారికి శుభవార్త: 36 నెలల సులభ వాయిదాల్లో ప్లాటు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి. సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2గ్రా|| బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రా|| బంగారం పొందండి. ప్రతి రోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. ఫోన్: 9848948919.
NT-194066

## LRS/DTCP ప్లాట్లు

★వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే ఆలేరు (యాదాద్రి) & కొలన్‌పాకలో DTCP, LRS అప్రూవ్డ్ లే అవుట్‌లో చ||గ||కే|| 1150/- to 3000/-లకే ప్లాట్లు కలవు. డైరెక్ట్ కంపెనీ. Ph: 9866320230, 9182538594.
NT-194141

## రియల్ ఎస్టేట్

★JVS ప్యారడైజ్ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ కడ్తాల్ వద్ద, పోలీస్ స్టేషన్ దగ్గర, H/W ఫేసింగ్, అన్ని డెవలప్‌మెంట్స్‌తో అమ్మబడును. Ph: 7032314786.
NT-180178

## FARM PLOTS FOR SALE

★Farm Plots అప్పా జంక్షన్ @ చేవెళ్ళ, క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, మలబార్ చెట్లు, పండ్ల మొక్కలు, ఫుల్ డెవలప్డ్, స్పాట్ రిజిస్ట్రేషన్ Nr. 100ft Road. Ph : 9951685471.
NT-1718

## FARM LAND FOR SALE

★చిన్న పెట్టుబడితో ఫార్మ్‌ల్యాండ్ కొనండి. మలబార్ నీమ్‌చెట్లు + భూమి రేటు పెరుగుదల ద్వారా అధిక ఆదాయం పొందండి. ECIL -కీసర, యాదాద్రి రూట్, RRR చేరువలో గ|| 1499/- మాత్రమే. Ph: 9533599599
NT-4659

## HOUSE FOR SALE



★Indp 30L & Duplex Houses in HMDA on Hayathnagar H/W Gated Community. All Dev., Loans. B.Bheem-reddy. Ph: 9700974808/ 8885060741
NT-195105

★HMDA@నారపల్లి, వరంగల్ హైవేను ఆనుకొని ORRలోపల, Infosysకి అతి దగ్గరలో ఉన్న మా Gated, Comuలో 100% బ్యాంకు లోన్‌తో ప్లాటు & ఇళ్ళుకొనే అవకాశం. 100% Sec, గ్యారంటీ వాస్తు. స్పాట్ రి|| యాదగిరిగుట్టలో కూడా ప్లాట్స్ త్వరపడండి. Ph: 9703939007.
NT-194058

## HMDA PLOT FOR SALE

★కొంగర కలాన్ HMDA పర్మిషన్ గే|| క|| వెంచర్, స్పాట్ రిజి||, బ్యాంక్ లోన్స్, RR Dist కలెక్టరేట్ ఆఫీస్, Indo-uk హాస్పిటల్, ఏరోస్పేస్, వండర్‌లా, T.C.S, C.T.S. VJA హైవే 1st టోల్‌గేట్ పంతంగి దగ్గర ఎర్రచందనం మొ|| ప్లాట్లు. స్పాట్ రిజి||. 8801321026.
NT-176889

## INDUSTRIAL LAND/SHEDS BUY-SALE-RENT

★Industrial Lands/Sheds Buy-Sale-Rent at Patancheru & Pashamailaram Cont : likitha Consultancy. 9908621324, visit : www.industrialproperties1974.com
NT-194150

## WANTED

★ICICI, HDFC, Bank DSAలలో డైరెక్ట్ రిక్రూట్ S/W కా||సె|| & 10th- P.G, M/F తెలుగు, టె||కా||, రి||సీస్ట్, అకౌంట్స్, కౌన్సిలర్స్, డే||ఎంట్రీ, కలెక్షన్, వెరిఫి||, పికప్స్, టీమ్ లీడర్స్, సూ|| వైజర్స్ (అన్ని ఏరియాలకు) Fresh/Exp., B.Tech/ డిప్లొమా, ITI ఆల్ ట్రేడ్స్. జీ. 16 to 32 వేలు. Cell : 9676880208, 9866687141.
NT-195439

★డైరెక్ట్ జాబ్. ITI డిప్లొమా ఆల్ ట్రేడ్స్, 10th, ఇంటర్, డిగ్రీ, MBA (HR, Finance, Marketing) & డాటాఎంట్రీ, టె||కాలర్స్, రి||సిష్ట్స్, ఆ|| బాయ్స్, కం|| ఆప||. Ph: 9398618816.
NT-195034

★యువతీ, యువకులకు అద్భుత అవకాశం. ప్రముఖ కార్పొరేట్ కం||లో ఫిక్స్‌డ్ జీతం 10 వేలు (నో టార్గెట్) + Incv + రూం+ భోజనం 100 మంది కా||, Q: 10th -డిగ్రీ, P/F, వ: 18-25 సం||. Ph: 9618831719, 8885587619.
NT-195308

★Wanted District wise Commission Agents to promote Surgical Disposables and Diaper and hand rubs. Viva Medicals. Ph:8977561234.
NT-195119

★సెక్యూరిటిగార్డ్స్, ఫీల్డు ఆఫీసర్స్ and ASO'లు అర్జెంటుగా కావలెను. సింగిల్ పర్సన్స్‌కు రూము మరియు మంచి జీతం కలదు. Adress, కూకట్‌పల్లి (BJP ఆఫీస్స్). Cell: 040 -23160388/ 9100051847/ 9177212010
NT-180174

★Axis, Amazon బ్యాంకింగ్‌లకై ఫోన్ బ్యాంకింగ్, కం|| ఆపరేటర్ & ఎగ్జి|| ఫీల్డ్ ఆఫీసర్, డెలివరీ M/F కావలెను. Qly: 10th - P.G., B.Tech, MBA, All Areas, జీ|| 10,000/- to 20,000/-. Ph: 9703851389.
NT-195214

★Direct Job, HDFC, ICICI నందు M/F స్టాఫ్ కావలెను. Qly: 10th to PG, MCA, MBA, B.Tech., Age: 18-35 లోపు, జీ|| 10k to 20k P/F టైం, 100% జాబ్. All Areas. Ph: 9703573369.
NT-195213

★Airtel, IDEA తెలుగు కాల్ సెంటర్లకై Male/Female స్టాఫ్ కావలెను. Full/Part టైం, All Areas, Qly: 10th-PG, జీ: 8K to 18K. Ph: 9100189638.
NT-195224

## WANTED

★స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె||గార్డ్స్ M/F, హౌస్ కీపింగ్ (F). Off. బాయ్స్ కావలెను. Ph: 8639619035, 7659892230.
NT-176493

★Work from Home Part/Full Time Jobs, Earn Daily 500 to 1000, Work for 1hrs, Good Opportunity to all. Ph: 9542370468/ 9502956132
NT-195417

★స్పాట్ జాయినింగ్. సాలరీ -18,000 అర్జెంట్‌గా ICICI, HDFC, SBI. బ్యాంకు ఏజన్సీలలో తెలుగు మాట్లాడే M/F స్టాఫ్, P/F టైమ్ అన్ని ఏరియాలు. Qual: 10 to PG. age 18 to 35. Ph: 9121030626
NT-197101

★అర్జెంటుగా HDFC, Axis Backend Process కై Ph: Banking కం.ఆపరేటర్స్. PO's కలెక్షన్ ఎగ్జి|| M/F స్టాఫ్ కావలెను. Q: 10th - PG, B.Tech, MBA. All Areas జీ: 10-20K, 100Jobs. Ph: 7036578568
NT-195403

★ఉద్యోగ అవకాశం. ప్రముఖ కంపెనీలో Job చేయుటకు యువకులు కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 12,000/- + ఇన్సెంటివ్స్ (నో టార్గెట్), Qualification: 10th/ఇంటర్/డిగ్రీ పాస్/ఫెయిల్, కన్సల్టెన్సీ కాదు, ఫ్రెషర్స్‌కు 2 నెలలు ట్రైనింగ్ ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ ఇవ్వబడును. Ph:7893393129
NT-7049

★Wanted Sales and Service Manager for Electric Vehicles Company through telangana, Cont: Mobile No: 9676384848. knoxinfratech@gmail.com
NT-195335

★స్పాట్ జాయినింగ్. జీ|| 12,000 - 20,000 అర్జెంటుగా HDFC, ICICI, SBI బ్యాంక్ ఏజెన్సీలకు తెలుగు మాట్లాడే M/F స్టాఫ్, P/F టైం ఆల్ ఏరియాస్. Qly: 10th - P.G. Ph: 9121913974
NT-194241

★**Wanted Welders, Pannal** Fabricator & Helpers (1-5 years Exp) Prefered by L.B.Nagar Area People. Ph: 9248092235/ 9248092236.
NT-195326

★మా రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది, టెలీకాలర్స్ కావలెను. మంచి జీతం & కమీషన్ ఇవ్వబడును. సంప్ర|| 8790121760.
NT-194067

★రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు అనుభవం ఉన్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీం లీడర్స్ కావలెను. Cell: 9963028612
NT-195120

## ప్రకటనదారులకు గమనిక

GST

01-07-2017 నుండి ప్రతి ప్రకటన పై GST (Goods and Service Tax) అదనం.

★ICICI, HDFC బ్యాంక్, బ్యాక్ ఎండ్ Processకి System Admn, clerks, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్, MBA, MCA, B.Tech, Degree 10+2, Age 19-28, జీ : 10K - 20K. All Areas, Ph : 9515751219.
NT-197002

★స్పాట్ జాయినింగ్, చాక్లెట్, సోలార్, ఫ్యాన్, బిస్కెట్, బీరు, సెల్‌ఫోన్, పేస్ట్, ఫార్మా కం||లకై సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కా|| జీ|| 13-20 వేలు రూం+భోజనం ఫ్రీ. చదువులేకున్నా జాబ్. Ph: 9398515909
NT-197075

★Openings Jobs Fresh/Exp Telecallers for Outbound Process, with Computer Knowledge/Communication Skills & Good Salary + Inc. W.Marredpally. Ph: 8801020304/ 9369366363/ 9030303006
NT-189818

★Wanted female telecallars for Reliance general insurance part/full time Kothapet, DSNR, Hyderabad for contact: 9985845369/ 8019828657
NT-197005

## మార్కెటింగ్ సిబ్బంది కావలెను

★Hyd కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wifes, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం స్వయంగా సంప్రదించండి. Ph: 9182642250. www.dipalisuperstores.com.
NT-194055

## S/V WANTED

★వెంటనే కావలెను, హార్డ్‌వేర్ పార్కు మహేశ్వరం తుక్కుగూడ I.T.I డ్రాయింగ్ ఫిట్టర్స్, ఆర్క్ వెల్డర్స్ Exp: 1-3yrs/ ఫ్రెష్, & I.T.I ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్ ఇంటర్వ్యూ: జనవరి 02, 03. Ph: 8885596407/ 7993591407
NT-197080

## JOBS

★**Srujana Homes Required** GM/ DGM/ AGM'S/ Executives For HMDA Approved Ventures Plots Sale & Female HR, Receptionist Also Required. Ph : 9676450099
NT-854

## WANTED DRIVER & COOK/TO-LET

★అబిడ్స్ నాంపల్లి స్టేషన్ రోడ్, సూర్య హాస్పిటల్ లేన్‌లో ఇంట్లో వంట మనిషి మరియు 6సం||ల అనుభవం గల కారు డ్రైవర్ కావలెను. & గ్రౌండ్ ఫ్లోర్, 1st ఫ్లోర్ సింగిల్ రూమ్స్ విత్ కిచన్ & అటాచ్ బాత్ కిరాయికి ఇవ్వబడును. Ph: 7288961274
NT-195151

## స్పాట్ జాయినింగ్

★స్పాట్ జాయినింగ్. Sal: 20,000/-, ICICI, HDFC, SBI Bank ఏజెన్సీలలో 300 ఖాళీ పోస్టులకై తెలుగు మాట్లాడే M/F స్టాఫ్, ఆల్ ఏరియాస్ P/F టైం. Q: 10 to PG, Age: 18 to 35. Ph: 9515313987.
NT-194242

## రిసెప్షనిస్ట్ కావలెను

★ట్రైనీకేర్ ఆఫీస్‌కి లేడి రిసెప్షనిస్ట్ (1) టెలికాలర్ తెలుగు & ఇంగ్లీష్, పార్ట్/ఫుల్ టైం, టైమింగ్స్ 11am-5pm జీ: 8 to 12K వాక్–ఇన్. Ph: 7661968861
NT-189819

## WANTED TEACHERS

★Urgently Required well Qualified, Experienced Teachers to Teach All Subjects for a School situated at Tolichowki. Cont: 9912700483/ 9700519044.
NT-195154

## అర్జెంటుగా కావలెను


★సెక్యూరిటీ గార్డ్స్ (8గం. 11000/- & 12 గం|| 14000/-) హౌస్ కీపింగ్ బాయ్స్, ఆఫీస్ బాయ్స్, 26 Days 9000 Salary, కాల్ సెంటర్స్ M/F కావలెను. Ph: 9908373480,040-48529274.
NT-194963

★స్పాట్ జాయినింగ్. జీ|| 20,000/- ఫిక్స్‌డ్, HDFC, ICICI, SBI బ్యాంక్ ఏజెన్సీలకై 400 పోస్టులకై M/F స్టాఫ్ కావలెను. P/F టైం, Q: 10th to PG, ఆల్ ఏరియాస్. Age: 18 to 35. Ph: 9121035177
NT-195434

మిగతా క్లాసిఫైడ్స్ 8వ పేజీలలో

# నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

## SVR మ్యారేజ్ బ్యూరో



★అన్ని కులాల వారికి 1వ 2వ లేట్ మ్యారేజెస్ 15 రోజులలో సంబంధం కుదిర్చే ఏకైక సంస్థ. Ph: 9848062522. NT-194062

## మ్యారేజ్ బ్యూరో

★జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985 NT-195080


## ALCOHOL



★ఆల్కహాల్, సిగరెట్ & గుట్క మాన్పించుటకు, బరువు తగ్గుటకు, సెక్స్ సమస్యలు, చర్మ & జుట్టు సమస్యలకు. శ్రీ దుర్గ ఆయుర్వేదిక్ హాస్పిటల్. Ph: 9494440166/ 55. NT-194955

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రోజుల్లో మాన్పించవచ్చు, సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666 NT-195331

## ASTROLOGY



★ అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. వ్యాపారం, విద్య, ఉద్యోగం, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959148144. NT-194238

★అదృష్టం తలుపుతట్టేకాలం కలిసివచ్చేవారే నన్ను కలుసుకుంటారు. పరిష్కారంలేని సమస్యలు ఉండవు. సరియైన టైంలో సరియైన వ్యక్తుల్ని పూర్తి నమ్మకంతో కలిసి వారిచ్చే పరిహారం పొందాలి. మీ జీవితం మీ నిర్ణయంపైనే ఉంటుంది. ముఖ్యమైన 50 వివరాలతో మీ జాతకం కేవలం 500/- రూ॥లకే వ్రాసి ఇవ్వబడును. వారికి లైఫ్‌టైం ఫ్రీగా జాతకం చెప్పబడును. ఆర్థిక, ఆరోగ్య, వివాహ, దాంపత్య, విడాకులు, సంతాన, ఉద్యోగ, వ్యాపారం, చదువు, ఆస్తి, సినిమా, కోర్టు, విదేశీయానం వగైరా సమస్యలు పరిష్కరించబడును. 70 సం॥ల వయస్సు 50 సం॥ అనుభవం కలిగి జంటనగరాలలో 1999 నుండి సేవలందిస్తూ ''భవిష్యశాస్త్ర విశారద, జాతక గ్రహదోష నివారణ రత్న, ప్రజాదరణ జ్యోతిష్య సామ్రాట్'' బిరుదులు పొందిన కాకినాడ M.S.R. మూర్తి సిద్ధాంతి గారిని ఉ.9–సా 6వరకు సౌత్ ఎండ్‌పార్క్ కాలనీ, L.B. నగర్, ఫోన్ చేసి రండి. Ph: 9391060189/ 7799496998. NT-194959

## ASTROLOGY

★ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కోయ గురుజీ అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్యాభర్తల మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు శక్తిపూజలు చేయబడును. సెల్: 9704109196 NT-186385

★ శ్రీ హనుమాన్ జ్యోతిష్యాలయం శ్రీ పండిత్ T.R. శాస్త్రీ గారు ప్రఖ్యాత జ్యోతిష్యులు శ్రీ హనుమాన్ ఉపాసకులు గత 30 సం॥లుగా హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. జన్మపత్రిక, మీ రెండు హస్తరేఖలు, ఫోటో చూసి మీ జీవిత సంపూర్ణ భవిష్యత్తును శాస్త్రోక్తముగా తెలుపగలరు. విద్య, పరీక్ష, ఉద్యోగం, వ్యాపారంలో లాభనష్టాలు, వైవాహిక సమస్యలు, సంతానం, వాస్తుదోశం, గ్రహదోశం, ఆరోగ్యం, ప్రేమ వివాహం, స్త్రీ పురుషుల ఏ సమస్యలకైనా పరిష్కారము తెలుపగలరు, ఫ్లాట్ నెం.203, కింగ్స్ రెసిడెన్సీ, శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ ఎదురుగా, శ్రీనగర్ కాలనీ. Ph: 040-48541004/ 8296664051 NT-179

## బంగారు మైసమ్మ పూజారి

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్కీ నెంబర్ వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959896622. NT-194235

## ఓంశక్తి జ్యోతిష్యం

★ఓం శక్తి జ్యోతిష్యం-సమ్మక్క పూజారి: ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు, చెడు ప్రయోగాలు పరిష్కారం, ముఖం, చేయి చూసి జ్యోతిష్యం చెప్పును. టెంపుల్ బస్టాప్, KPHB. Ph: 9848163144. NT-195026

## సెక్స్ సమస్యలకు చికిత్స

★హస్త ప్రయోగంవల్ల వచ్చే బలహీనతకు, నిద్రలో వీర్యం పడిపోవడంవంటి సమస్యలకు సెక్స్‌లో బలహీనత ,వీర్యం త్వరగా పడిపోవడం, అంగం గట్టిపడకపోవడం, సెక్స్‌లో ఎక్కువసేపు పాల్గొనకపోడవం మరియు మగవారిలో శుక్రకణాలలేమి వలన సంతానం కలుగలేని వారికి శుక్రకణాల వృద్ధికి సంపూర్ణ వైద్యం మాదగ్గర తదితర సమస్యల కొరకు బేగంబజార్, చత్రి, సంప్ర॥ డా॥ ఎం.ఎం. అలీ, Time: 10.00AM to 2.00 PM, 4.00 PM to 8.00PM. సెల్: 8121104800. NT195029

## మగవారి సెక్స్ బలహీనతకు చికిత్స

★ పెళ్ళి తరువాత స్త్రీ పురుషులు శృంగారం (సెక్స్)లో పాల్గొన్నప్పుడు స్త్రీ పురుషులు ఏ ఒక్కరిలో బలహీనత ఉన్న సుఖప్రాప్తి జరగదు. సెక్స్ బలహీనత/హస్త ప్రయోగం వల్ల జరిగే సెక్స్ బలహీనత/రతిలో పాల్గొనక ముందే వీర్యము బయటపడకుండ/వేశ్యల దగ్గరకు వెళ్ళినప్పుడు వచ్చే గనేరియా, సిఫిలిస్ వ్యాధులకు చికిత్స/సెక్స్‌లో పాల్గొన్నప్పుడు అంగం గట్టిపడకపోవడం/నిద్రలో వీర్యం పోవుట. గట్టియా బయ్ కీళ్ళనొప్పులకు మందు ఇవ్వబడును. మూసాపేట్ X రోడ్, సంప్ర. డా.సయ్యద్ అజీమోద్దీన్ 9849082749. NT-195030

## ఆయుర్వేదం



★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988. NT-195428

## SEX POWER FULL

★ఆదివాసీ ఆయుర్వేద వన మూలిక నవయవ్వన అద్భుత దివ్య ఔషధం రతిసంభోగంలో అతి శక్తికల్గించును, లింగం ధృడంగా వుండును. వీర్యం గట్టిపడి స్థంభించును, వయస్సుపైబడిన వారు సైతం వాడవచ్చును. Ph: 9030102200, 9989274075. NT-195015

## BOREWELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్ 4 1/2 -800 Fts, 6 1/2 -2000 Fts, రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్ సంప్ర: శ్రీనివాస్ రెడ్డి. ఫోన్: 9000193999/ 9000293999. NT-194961

## PACKERS & MOVERS



★Sri Sai Packers & Movers Local and all Over India Resonable Price Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9247033927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 64539391. NT-194130

## GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లో గాని, మార్వాడీ షాప్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్ర॥ 9100329739. NT-194134

★ బంగారం విడిపించబడును. అన్ని బ్యాంకులు ముత్తూట్, మణప్పురం, మార్వాడి షాపు ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 8106775655. NT-194954

★మీ గోల్డ్ & సిల్వర్ పెరిగిన ధరకు కొనబడును. బ్యాంక్‌ల నుండి, తాకట్టు షాపుల నుండి మా డబ్బుతో విడిపించి కొనబడును. Ph: 8688972609. NT-194972

★మీ బంగారం తాకట్టు ఉన్నచో మా డబ్బుతో విడిపించి, తిరిగి లోన్ సదుపాయం కలదు & ఈ రోజు ఉన్న ఆన్‌లైన్ ధరకు కొనబడును వెంటనే డబ్బు చెల్లించబడును. Cell: 9133914499/ 9133914455 NT-197059

## బంగారం విడిపించబడును

★బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం, వెండి విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Missed Call: 9618741767. NT-176492

## LIC AGENCY

★ మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు + కారు మంచి ఆదాయం సంపాదించవచ్చు ఉత్సాహవంతులైన గృహిణి, రిటైర్డ్ VRS, టీచర్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిబ్యూటర్స్, చిట్స్, పోస్టల్ మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్, అదనపు ఆదాయం కొరకు ఆసక్తిగల వారు సంప్ర॥ ఎ.వి. సుబ్బారావు. ఫోన్: 9703606699. NT-062

## CHITS & DEPOSITS

★కపిల్, మార్గదర్శి, విజయలక్ష్మి చిట్ ఫండ్‌లలో 1L to 50L చిట్స్ న్యూ & వేకెంట్ చిట్స్ కలవు. పెండింగ్ చిట్స్ ఇప్పించబడును. సం॥ కె.లక్ష్మీపతిగౌడ్, Ph: 9848088746 NT-195021

★సాయి మారుతి చిట్ ఫండ్స్‌లో 1 లక్ష నుండి 25 లక్షల వరకు న్యూ & వేకెంట్ చిట్స్ ఇప్పించబడును. L.B. నగర్. ఫోన్. 9133152255. NT-195239

★శుభ నందిని చిట్స్ మా వద్ద 1 లక్ష నుండి 25 లక్షల వరకు న్యూ & వెకేంట్ చిట్స్ కలవు. కావలసిన వారు సం॥ప్ర. Ph: 9133345065 NT-192197

## PEST CONTROL

★ARG Pest Control White Ants, wood borer, Cockroach & Lizard. All Treatment 5-10 yrs, Guarantee 2BHK 2000/-, 3BHK 2500/-. Ph: 9912808736. NT-195331

## AMIT'S PIPE CLEANER

★1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట, 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972. NT-195318

## T.V. REPAIRS



★Sony, L.G., Videocon, Sansui, Onida, Sumsung, All Brands, LCD/LED, Colour T.V.Repairs at ur Home 20 yrs Exp. Sri Sai Electronics. Ph: 9701681303, 9505490602. NT-195416

## OLD AGE HOME



★మీన్స్ ఛారిటబుల్ ఓల్డేజ్ హోమ్స్, మౌలాలీ, ఉప్పల్ 'X' రోడ్స్, చీర్యాల, కీసరరోడ్, మానసిక, శారీరక వికలాంగులకు, దీర్ఘకాలిక వ్యాధులకు, ఆపరేషన్‌కు ముందు, తర్వాత '24' గం॥ వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్ పర్యవేక్షణలో భోజనం, వసతి సౌకర్యం, Ph: 9346029991/ 9346129993/ 95/97/ 9700006699. NT-189814

## PASSPORT SERVICE

★Passport- PCC-Birth Certificate GST-Firm-Labour-Trade Licence's within 10days, IT Returns- PAN CARD. Call us:9290518264. NT-195087

## WATER PROOFING

★బాలాజీ వాటర్ ప్రూఫింగ్ బిల్డింగ్ స్లాబ్ లీకేజ్, వాల్ కోటింగ్ బాత్ రూమ్ టైల్ జెట్స్, వాటర్ ట్యాంక్ సంప్స్ ఎనీ లీకేజ్ 10సం॥ల గ్యారంటీ కెమికల్స్‌తో చేయబడును. Ph : 9032593331,8639995260. NT-195235

## WATER LEAKAGE

★జై శ్రీరామ్ వాటర్ ప్రూఫింగ్. సైడ్ వాల్ లీకేజ్, బాత్ రూమ్, వాటర్ ట్యాంక్, సంప్ ఎటువంటి బిల్డింగ్ లీకేజి అయిన 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9966414970. NT-195223

## TOURS & TRAVELS

★శ్రీ మాత టూర్స్/కాశీ, నేపాల్, రామేశ్వరం సంపూర్ణ యాత్రలు తేది: 02-02-2018 రామేశ్వరం + 18 క్షేత్రాలు తేది: 05-03-2018 కాశీ 9నిద్రలు 5400/- రూం+భో+వసతి అడ్వాన్స్ రిజర్వేషన్ 2000/- Ph: 9603935937. స్వామి. NT-194236

## TOURS & TRAVELS

★18/1 గంగాసాగర్ యాత్ర 22 యా॥ 15 రో॥ రూ. 21,500/-, 23/2 వైష్ణవ దివ్యదేశాలు 18 రో॥ 26/3 అష్టజ్యోతిర్లింగాలు, పంచద్వారలు 18రో॥ 16/5 చార్‌ధామ్ యాత్ర 16రో॥ 18 యా॥. సంప్ర॥ భాస్కర్రావు. 9848486847/9989649141. NT-189823

## LIFE COUNSELING

★కాన్ఫిడెన్స్ లేకపోవడం, భయం, భవిష్యత్తు గురించి ఆందోళన, చేదు జ్ఞాపకాలు, ఒత్తిడి, మతిమరుపు, పిల్లల పెంపకం, కెరీర్ కన్ఫ్యూజన్, రిలేషన్‌షిప్, బిజినెస్ సంబంధించిన ఏ సమస్యకైనా వెంటనే సంప్రదించండి. Ph: 8977744855 NT-4356

## BUILDING CONSTRUCTION

★అత్యంత నాణ్యమైన, దృఢమైన భవన నిర్మాణం చ॥అ.రూ.1,111/- కు చేయబడును. జయసింహ Builders & Developers Ph: 7799442110/ 9000803380. NT-195069

## యాత్రలు

★మార్చి 8 కర్ణాటక యాత్ర -7500/-, ఏప్రిల్ 6 నేపాల్‌టూర్ -12,500/-, మే 24 కేరళయాత్ర –7900/-, జూన్ 11- రామేశ్వరం యాత్ర -6800. వసతి+భోజనం+ప్రయాణం. సంప్ర॥. Cell: 7702108471/ 9440734701. NT-176898

## CHANGE OF NAME

★I, Chand Pasha S/o. Mohammed Ismail R/o. Flat No.102, Phase-III, Vasavi Engineering College, Golconda, Hyderabad. Do here by Changed my name as "Mohammed Chand Pasha" NT-51473

★I, Muni Rathna Kotgal W/o. Aswathanarayana Reddy Kotgal Ram Reddy. R/o. H.No.F.No.B-303, Vasavi Square Apartment, Vennalagadda, Jeedimetla, Hyd-55, have changed my name as "Munirathna Krishnappa Kumari" NT-189826

## PLOT FOR SALE



★న్యూ HMDA LP.No.01 /LO/ PLG/HMDA/2017 లేఅవుట్‌లో ప్లాట్స్@6999/- ఆదిబట్ల, Nr.ORR, మరియు Vij హైవేనందు DTCP అప్రూవ్డ్ గల ప్లాట్స్ కే॥ 3999/-. Ph: 9100245785/ 7702313557 NT-195431

★Kompally - Gowdavally MMTS Railway స్టేషన్ ఆనుకొని HMDA Layoutలో Gated Communityలో Premium Plots & Villas కలవు. All Majors Bank Loans Available. Ph: 8340999918 NT-195414

★శ్రీశైలం హైవేలో కడ్తాల్‌కి దగ్గరలో 100 గజాలు ప్లాట్ కేవలం 1,11,600/- మాత్రమే. ఫ్రీ సైట్ విజిట్, స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9676987619. NT-195307

★ఆదిబట్ల, శ్రీశైలం హైవే, హైవే ఫేసింగ్ లేఅవుట్ ఆమనగల్ నందు HMDA DTCP Approved Plots LP.No.315 Pharma City RRR దగ్గరలో EMI సౌ॥. Ph: 9440515793. NT-195225

★Bibi Nagar New HMDA LP.No. 12లో Nims, రైల్వే CCMB దగ్గర్లో రింగ్‌రోడ్ లోపల 200 ఇళ్ళకు ఆనుకొని అన్ని సదు॥లతో ఇళ్ళు కట్టుకోవడానికి 180 గ॥ ప్లాట్లు కలవు. క్లి॥టై. స్పాట్ రిజి॥. Ph: 9573015109. NT-1685

★Shadnagar Townలో HMDA Approved LP: 095/ LO /Plg/ HMDA/ 2017, 4-Track Highway facingకి ఆనుకొని అన్ని డెవలప్‌మెంట్స్ Premium Plots & Villas కలవు. Bank Loans. 8340999918. NT-195415

★భువనగిరి కొత్త కలెక్టరేట్‌కు ఆనుకొని 4 Way laneకు ఆనుకొని 350 ఎ॥ల YTDA Layoutలో Plot కొనండి. EMI సౌకర్యం కలదు, గ॥ కే॥ 3825/-. Ph: 8885770055. NT-194057

## PLOT FOR SALE



★సాగర్‌హైవే, ఆదిభట్ల, బొంగులూర్, ఇబ్రహీంపట్నం పరిధిలో HMDA Open Plots@6000/- to 9000/- per Sq.yd. గురుదత్త డెవలపర్స్. Ph: 9490112406, 9100984375. NT-195037

★ఆదిభట్ల @ బొంగ్లూరు విశ్వేశ్వరయ్య Engg.కాలేజ్ ఎదురుగా HMDA LP.No.తో గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు 80% లోన్‌తో స్పాట్ రిజి॥ అన్ని Devp.తో Ph: 8885937555/8885837555. NT-195238

★యాదగిరిగుట్ట-త్వరలో మున్సిపాలిటీ కాబోతున్న యాదగిరిగుట్ట దేవస్థానానికి మరియు యాదగిరిగుట్ట ఔటర్‌రింగ్ రోడ్‌కి అత్యంత చేరువలో YTDA మరియు DTCP లే అవుట్‌లలో అభివృద్ధి పరచిన ఓపెన్ ప్లాట్లు కలవు. రేట్లు పెరగక ముందే మీ చిన్నారుల భవిష్యత్‌కై సంప్ర: Ph: 9502170318-9948047653. NT-195237

★గృహ నిర్మాణానికి అనుకూలం 99 వేలకే. 100 చ॥గ॥ ప్లాటు Nr.ఎయిర్ పోర్ట్@షాద్‌నగర్ 50% కే.రిజి॥ & 50% వాయిదాలు ఆఫర్ 7 కస్టమర్లకు Ph: 9542967615 NT-195401

★యాదాద్రికి అతి చేరువలో DTCP మరియు YTDA అప్రూవల్స్‌తో గజం: 3200/- నుండి 7500/- ప్లాట్లు అమ్మబడును. EMI సదుపాయం కలదు. Ph: 9000078104/ 9848438104. NT-194968

★యాదాద్రి@వంగపల్లి నేషన్ హైవే ఫేసింగ్ DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు ప్లాట్లు కలవు. వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర॥. Ph: 9515438614. NT-195071

★ఇల్లు కట్టుకోవడానికి 60 గ॥ 69 వేలకే. Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ Nr.సువర్ణభూమి, 70% కే రిజి & మిగితా లోన్. Ph: 9542877779 NT-197004

★గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద: ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ప్లాట్స్ LP No.46/HMDA/2017. చ॥గ॥ రూ॥ 13,700/- లకే. బ్యాంక్ లోన్ & స్పాట్ రిజి॥. Ph: 9951381533 NT-1746

★HMDA, YTDA @యాదాద్రికి వరంగల్ హైవేకి & Govt. Projectsకి దగ్గరలో Approved L.P.No.లో ఉన్న మా Gated Communityలో 100% బ్యాంక్ లోన్‌తో ప్లాట్లు & కాటెజెస్, కట్టుకునే అవకాశం ప్రతిరోజు ఫ్రీ Site విజిట్ Closing ఆఫర్ 500/- గ॥ డిస్కౌంట్. Ph: 9703939007. NT-195418

★చౌటుప్పల్ హైవే NH9కి 1/2 కి.మీ. దూరంలో ఎర్రచందనం వెంచర్‌లో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ విత్ లీగల్ అగ్రిమెంట్. Ph: 8801576948 NT-195320

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ఘనంగా కొత్త సంవత్సర సంబురాలు

- పాల్గొన్న ఎమ్మెల్యే గోపీనాథ్, డిప్యూటీమేయర్ బాబా ఫసియుద్దీన్

**ఎర్రగడ్డ, నమస్తేతెలంగాణ/ షేక్‌పేట :** ఎమ్మెల్యే గోపీనాథ్, డిప్యూటీమేయర్ బాబా ఫసియుద్దీన్ ఆదివారం పలుచోట్ల జరిగిన కొత్త సంవత్సరం సంబురాల్లో పాలుపంచుకున్నారు. సైట్-3లో జరిగిన సంబురాల్లో కేక్‌ను కట్ చేయగా పలువురు ఆయనకు కేక్‌ను తినిపించారు. టీఆర్ఎస్ నేత రవినాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే గోపీనాథ్ కార్యాలయంలో..** నూతన సంవత్సర సంబురాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కార్యాలయంలో సందడి నెలకొన్నది. డివిజన్లవారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకుని ఎమ్మెల్యేతో కేక్‌ను కట్ చేయించారు. పలువురు నాయకులు గోపీనాథ్‌కు మిఠాయిలు తినిపిచి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. యూసుఫ్‌గూడ డివిజన్ నుంచి కార్పొరేటర్ సంజయ్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు బస్వరాజ్, వార్డుకమిటీ, ఏరియా సభ ప్రతినిధులు సీనియర్ నేతలు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ : టీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గోపీనాథ్

**బెటాలియన్‌లో..**కమాండెంట్ వై.శ్రీనివాసరావు కేక్‌ను కట్ చేశారు. బెటాలియన్ అధికారులు, సబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఆర్ హిల్స్‌లోని ఓంనగర్‌లో టీఆర్ఎస్ మహిళా నేతల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేక్‌ను కట్ చేశారు. వార్డుకమిటీ, ఏరియా సభ ప్రతినిధులైన మేఘనపద్మ, ధనుజ, రాజలక్ష్మి పాల్గొన్నారు.

**రహ్మత్‌నగర్‌లో..** రహ్మత్‌నగర్ డివిజన్ శ్రీరాంనగర్‌లోని టీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ ఎంఏ షఫీ పాల్గొని కేక్‌ను కట్ చేశారు. పార్టీ నేతలు ఇక్బాల్, మేఘనపద్మ, ధనుజ, హబీబ్ ఆలం, నాగరాజు, తిరుపతిరెడ్డి, సమద్, ముకీం, అడివయ్య, రామోజీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు. యూసుఫ్‌గూడ టీఎస్ఎస్పీ ఫస్ట్ బెటాలియన్‌లో కూడా కొత్త ఏడాది సంబురాలను ఘనంగా జరిపారు.



ఎర్రగడ్డ : ఎమ్మెల్యే గోపీనాథ్‌కు కేక్ తినిపిస్తున్న కార్పొరేటర్ సంజయ్‌గౌడ్



షేక్‌పేట : యూసుఫ్‌గూడ కృష్ణ కాంత్ పార్కులో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్లు కిలారి మనోహర్, మమ్మద్ షఫీ తదితరులు



ఎర్రగడ్డ : ఓంనగర్‌లో కేక్‌ను కట్ చేస్తున్న టీఆర్ఎస్ మహిళా నేతలు



బెటాలియన్‌లో జరిగిన సంబురాల్లో కమాండెంట్ శ్రీనివాసరావు తదితరులు



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే గోపీనాథ్ సీఎం క్యాంప్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. -ఎర్రగడ్డ

## ఆర్ఎస్ఎంఏ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఎర్రగడ్డ : ఆర్ఎస్ఎంఏ(గుర్తింపు పొందిన పాఠశాలల అసోసియేషన్) వారు ముద్రింపజేసిన 2018 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అసోసియేషన్ ప్రతినిధులు ఉమామహేశ్వర్‌రావు, ఎమ్మెస్ ప్రసాద్, వీవీ రావు, శివప్రసాద్, ఎండీ సలీంజావిద్, దస్తగిర్‌ఖాన్, లక్ష్మణరావు, సుధాకర్, రమేష్‌కుమార్, శ్రీకాంతరాజు తదితరులు పాల్గొన్నారు.



బోరబండ డివిజన్ వీకర్‌సెక్షన్ సమీపంలోని నవభారత్‌నగర్ బస్తీ సంక్షేమ సంఘానికి నూతన కార్యవర్గం ఏర్పడింది. కమిటీ ఛైర్మన్‌గా సత్యనారాయణ, అధ్యక్షుడుగా కతల్‌భాయ్, ఉపాధ్యక్షుడుగా సయ్యద్ నూరుద్దీన్, కార్యదర్శులుగా ఆరిపుద్దీన్, షేక్‌అలీ, కోశాధికారిగా ఎంఏ బషీర్ నియమితులయ్యారు. వీరు సోమవారం డిప్యూటీమేయర్ బాబా ఫసియుద్దీన్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ ప్రతినిధులను అభినందించారు. - ఎర్రగడ్డ, నమస్తే తెలంగాణ

## బల్దియా అధికారులతో కలిసి డిప్యూటీమేయర్ పర్యటన



అధికారులకు సూచనలిస్తున్న డిప్యూటీమేయర్

**ఎర్రగడ్డ, జనవరి 1(నమస్తే తెలంగాణ):** డిప్యూటీమేయర్ బాబా ఫసియుద్దీన్ బల్దియా ఈఈ కృష్ణచైతన్య, డీఈఈ రవూఫ్‌లతో కలిసి బోరబండలో పర్యటించారు. నెల రోజుల వ్యవధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిన నేపథ్యంలో ఆయా పనుల్లో పురోగతి ఎంత వరకు వచ్చిందన్న అంశాన్ని పర్యటనలో పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీమేయర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో టీఆర్ఎస్ నాయకులు, బస్తీల నేతలు పాల్గొన్నారు.

## ఫస్ట్ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావుకు 'ముఖ్యమంత్రి సర్వోన్నత పతకం'



శ్రీనివాసరావు

**ఎర్రగడ్డ, జనవరి 1(నమస్తే తెలంగాణ):** యూసుఫ్‌గూడలోని టీఎస్ఎస్పీ ఫస్ట్ బెటాలియన్ కమాండెంట్ వై.శ్రీనివాసరావుకు 'ముఖ్యమంత్రి సర్వోన్నత పతకం'ను తెలంగాణ సర్కారు ప్రకటించింది. ఈ అవార్డును ఆయన త్వరలో స్వీకరించనున్నారు. కరీంనగర్ జిల్లా పెగడపల్లి సమీపంలోని కాల్వ శ్రీరాంపురం గ్రామంలోని మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన శ్రీనివాసరావు 1982లో పోలీస్ శాఖలో నేరుగా ఆర్ఎస్ఐగా ఎంపికై నియమితులయ్యారు. ఈ 38 ఏండ్ల వ్యవధిలో ఆయన అంచెలంచెలుగా పదోన్నతులు పొందారు. గతేడాది ఫస్ట్ బెటాలియన్ కమాండెంట్‌గా బాధ్యతలను స్వీకరించారు. శ్రీనివాసరావు విశిష్ట సేవలకు గతంలో ఇండియన్ పోలీస్ మెడల్, పలు సేవాపతకాలు, ఉత్తమ సేవాపతకాలు వరించాయి.

# లక్ష్యంతో చదివి పర్యావరణాన్ని కాపాడాలి

**-హై కోర్టు మాజీ న్యాయమూర్తి ఈశ్వరయ్య**

**షేక్‌పేట,జనవరి 1 :** పిల్లలు మెరిసే వజ్రాలని, లక్ష్యంతో చదివి, సామాజిక హక్కుల కోసం డిమాండ్ చేయాలని హై కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఈశ్వరయ్య అన్నారు. సోమవారం యూసుఫ్‌గూడ కృష్ణ కాంత్ పార్కులో ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షుడు భద్ర ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... మొక్కలు పెంచడం వల్ల మనకు కావల్సినంత ప్రాణవాయువుతో పాటు వర్షాలు కురుస్తాయి. దీని ఫలితంగా స్వచ్ఛమైన వ్యవసాయ పంటలు పండించుకోవచ్చన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత అని అన్నారు. మీరంతా మనస్సు పెట్టుకొని మొక్కలు నాటి కాలుష్యాన్ని వివారించేందుకు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు కిలారి, షఫీ మాట్లాడుతూ...బంగారు తెలంగాణలో భాగంగా కాలుష్య నివారణతో పాటు వర్షాలు సకాలంలో కురిసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సుమారు 230 కోట్ల మొక్కలు నాటిన ఘనత తెలంగాణ ముఖ్యమంత్రికే దక్కిందని కొనియాడారు.

**గుట్కాలు తినొద్దు : జర్నలిస్టు పాష్యం యాదగిరి**

ప్రస్తుతం మనం పీల్చుకునే గాలి, నీరు, సూర్యరశ్మి, భూమి, తిండి కలుషితంతో నిండిఉన్నాయన్నారు. అందుకు వీలైనంత మట్టుకు ప్లాస్టిక్ కవర్లతో పాటు గుట్కాలు, సిగరేట్ల వంటి వ్యసనాలకు దూరంగా ఉంటే మంచిదన్నారు. కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజల్లో చైతన్యం తెస్తూ, విద్యార్థులకు మొదటి తరగతి నుండి పర్యావరణ విద్యను ప్రవేశ పెడితే బాగుంటుందన్నారు. అనంతరం సమావేశానికి హాజరైన ప్రముఖులను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించి, గ్రీన్ థ్రెడ్ కడుతూ ఓ మొక్కను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో పురుషోత్తంరెడ్డి, సంస్థ ఉపాధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ శిల్పిక, ఆర్గనైజర్ రామకృష్ణ, బి. కళ్యాణ్, వార్డు మెంబర్ శంకర్‌ముదిరాజ్, పార్కు వాకర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపిస్తున్న హై మాజీ న్యాయమూర్తి, తదితరులున్నారు

## క్రీడలతోనే గుర్తింపు : కిలారి మనోహర్

**షేక్‌పేట, జనవరి 1:** క్రీడలతోనే విద్యార్థులకు మంచి గుర్తింపు వస్తుందని వెంగళ్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ కిలారి మనోహర్ అన్నారు. సోమవారం యూసుఫ్‌గూడ కృష్ణ కాంత్ పార్కులోని విన్నర్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 100, 1600 మీటర్ల పరుగు పందెం, లాంగు జంపు క్రీడలను మాస్టర్ అథ్లెట్ ఆఫ్ ఇండియా అనిల్, కిలారి మనోహర్‌లు జెండా ఊపి పరుగు ప్రాంభించారు. ఈ పోటీల్లో అండర్ 10,14, 18 పోటీల్లో సుమారు 70 మంది విద్యార్థులకు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. అకాడమీ ప్రతినిధులు రమణగౌడ్, సాంబరాజు పాల్గొన్నారు.





ట్యాంక్‌బండ్‌పై యువతీయువకుల కేరింత

# విరబూసిన నవ వసంతం!

## ఆలయాల్లో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ.. కిక్కిరిసిన పర్యాటక ప్రాంతాలు

**సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ :** పాత ఏడాదికి వీడ్కోలు పలికిన నగరం నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికింది. ఆదివారం అర్ధరాత్రి ఆట పాటలు, తీపిమాటలతో మొదలైన సందడి సోమవారమంతా కొనసాగింది.పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవుదినం కావడంతో నగరంలో పర్యాటక ప్రాంతాలన్నీ కిక్కిరిసిపోయాయి. సినిమాహాళ్లు, మాల్స్ సైతం సందడిగా మారాయి. లుంబినీ పార్కు, ఎన్‌టీఆర్ గార్డెన్, నెక్లెస్ రోడ్, హుస్సేన్‌సాగర్, జలవిహార్, సంజీవయ్య పార్కు, చార్మినార్, గోల్కొండ, సాలార్జంగ్ మ్యూజియం తదితర పర్యాటక ప్రాంతాలు జన సందోహంతో నిండిపోయాయి. కుటుంబ సమేతంగా ఉద్యానవనాలకు చేరి వనభోజనాలతో నూతన సంవత్సరాన్ని ఘనంగా జరుపుకున్నారు.



లుంబినీపార్కులో జలకాలాటలు



సాగర్‌లో పర్యాటకుల బోటు షికారు



మదాపూర్ హెచ్ఐసీసీ మైదానంలో..



నెక్లెస్‌రోడ్‌లో..



రెడ్డిహాస్టల్‌లో యువతి సందడి



చిల్కూర్ బాలాజీ దేవాలయానికి పోటెత్తిన భక్తులు






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

# సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



బల్దియా కమిషనర్ జనార్దన్‌రెడ్డి



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

**మంత్రి తలసాని చొరవ...**

# సామాన్యులకు అందుబాటులోకి...

## బల్కంపేట ఎల్లమ్మ వసతి కాంప్లెక్స్ గదుల అద్దెలు

**అమీర్‌పేట్, జనవరి 1 (నమస్తే తెలంగాణ):** బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి దేవాలయ వసతి కాంప్లెక్స్‌లోని గదుల అద్దెలు సామాన్యులకు ఎంత మాత్రం అందుబాటులో లేకుండా పోయాయనే విమర్శలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కొద్ది నెలల క్రితం కొలువుదీరిన పాలక మండలి ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించి మంత్రి తలసాని దృష్టికి తీసుకువెళ్లాయి. ఈ విషయాన్నిపై అధికారులు నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం అవుతున్న పరిస్థితుల్లో దేవాలయ పాలక మండలి సభ్యులు అనేక పర్యాయాలు మంత్రి తలసాని ద్వారా దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో ఎట్టకేలకు ధరలు తగ్గించేందుకు అనుమతిస్తూ దేవాలయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన ధరలు జనవరి 1నుండి అమలులోకి వచ్చాయి. ఈ విషయాన్ని దేవాలయ పాలక మండలి సభ్యులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసన సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. దేవాలయ పాలక మండలి అనేక పర్యాయాలు ఈ విషయంలో మంత్రి తలసానిని కలిసి గదుల ధరలు తగ్గించే విషయాలను ప్రస్తావించినందు వల్లే ఉన్నతాధికారులు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా గదుల ధరలను తగ్గించేందుకు ఉత్తర్వులు ఇచ్చారని పాలక మండలి సభ్యులు అశోక్‌యాదవ్ చెబుతున్నారు. అధిక రేట్లు చెల్లించలేక సాధశారణ రోజుల్లో కూడా భక్తులు ఈ గదులను తీసుకోలేని పరిస్థితులు తలెత్తాయని, అందుకే ధరలు తగ్గించేలా పాలక మండలి సభ్యులంతా కలిసి మంత్రి దృష్టికి అభ్యర్థనలు తీసుకువెళ్లడం జరిగిందని చెప్పారు.

**తగ్గిన ధరలు ...**

వసతి కాంప్లెక్స్‌లో ఉన్న గదులను అంతస్తుల ఆధారంగా మూడు క్యాటగిరీలుగా విభజించారు. వీటిలో రూ.500, రూ.800, రూ.1500లుగా గత అయిదు సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. అయితే ఆలయ పాలక మండలి సాధారణ భక్తులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కనీసం 30శాతం కంటే కొంత ఎక్కువగా తగ్గించేలా నిర్ణయం తీసుకుని.. అనుమతుల కోసం దేవాదాయ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపగా.. ఇటీవలే ధరల తగ్గుదలను అనుమతిస్తూ ఉత్తర్వులు దేవాలయానికి అందాయి. వీటిలో రూ. 500లను 300లకు, రూ. 800లను 500లకు, రూ. 1500లను 1200లకు తగ్గిస్తూ అందిన ఉత్తర్వుల మేరకు గదుల ధరలను తగ్గించారు. తగ్గిన ధరలు జనవరి 1 నుండి అందుబాటులోకి వచ్చాయని దేవాలయ అధికారులు చెబుతున్నారు.

**మంత్రి తలసాని చొరవతోనే సాధ్యమైంది...**

మంత్రి తలసాని కృషితో ఎట్టకేలకు వసతి గదుల ధరలు అందుబాటులోకి వచ్చాయి. భక్తులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. తగ్గిన గదుల ధరల నేపథ్యంలో ఫుట్‌పాత్‌లపై వంటలు చేసుకునే వారు వసతి గదులను తీసుకునే విషయంలో ఆలోచించాలని దేవాలయ ఈవో ఎం.విశర్మ, పాలక మండలి ఛైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్, సభ్యులు బొడ్డు శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌యాదవ్, హనుమంతరావు, నారాయణరాజు, మోత్కుపల్లి రమేష్, ఉమానాథ్‌గౌడ్, శంఖుచారిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ఈవో శర్మ మాట్లాడుతూ దేవాలయ వసతి గృహాల్లో భక్తులకు దేవాలయం నిర్ధేశించిన రేట్ల మేరకే గదుల్లోని ఇతర సదుపాయాలను కల్పించేలా కాంట్రాక్టర్‌కు నిర్ధిష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా దేవాలయ భక్తుల కోసం చేపడుతున్న పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు కూడా త్వరితగతిన చేపట్టేలా మంత్రి తలసాని ఇప్పటికే సమీక్షలు చేశారన్నారు. 2018లో ఎల్లమ్మ దేవాలయం మరింత పురోగమించే దిశగా పాలక మండలి, ఆలయ సిబ్బంది అధికారులు అంతా కలిసి పని చేయాలన్నారు.



బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి వసతి గృహాల సముదాయం



రాష్ట్ర పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం నాయకులు కె. గోవింద్‌రావు ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలుసుకుని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం. ఈ సందర్భంగా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రసాదాన్ని సీఎంకు అందజేశారు. -అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ



ఇటీవల తన గుండె ఆపరేషన్‌కు పెద్దమొత్తంలో వ్యక్తిగత సహాయం చేయడమే కాకుండా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరు కావడంలో చేయూతనందించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు బీకేగూడ ఎస్ఆర్‌నగర్‌కు చెందిన కూతురు నర్సింహ. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయనను శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. కార్పొరేటర్ శేషుకుమాతో కలిసి వెళ్లి మంత్రి తలసానిని కలిశారు. -అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ



సరోజినీదేవి కంటి దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రి తలసానిని శాలువతో సత్కరించి.. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



సనత్‌నగర్ కార్పొరేటర్ కోలన్ లక్ష్మీరెడ్డి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టీఆర్ఎస్ నాయకులు కోలన్ బాల్‌రెడ్డి, ఝాన్సీరాణి, ఖలీల్‌బేగ్ తదితరులున్నారు. -అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ

## లహరీ గ్రీన్ పార్క్ వెంచర్ క్రమబద్ధీకరణలో జాప్యం

### సర్కారు స్పందించాలని ప్లాట్ యజమానుల వినతి



సమావేశంలో మాట్లాడుతున్న లహరీ గ్రీన్ పార్క్ వెంచర్ ప్లాట్ యజమానులు

**బన్సీలాల్‌పేట్, జనవరి 1 :** లహరీ గ్రీన్ పార్క్ వెంచర్ ప్లాట్ యజమానులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఆన్‌లైన్‌లో అనుమతుల కోసం హెచ్‌ఎండీఏ ద్వారా జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని బాధితులు కోరారు. సోమవారం పద్మారావునగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు పృధ్వీరాజ్, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఎన్నారై రమ్య, దీపా వల్లభనేని, రామన్ గౌడ్, సుబ్రత పాండే, విఠల్ రెడ్డి తదితర పలువురు రిటైర్డ్ ప్రభుత్వ అధికారులు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో అద్భుతంగా పనిచేస్తున్నదని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాల్సిన హెచ్‌ఎండీఏలోని కొందరు అధికారుల నిర్లక్ష్యంగా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి 500 మంది ప్లాట్ల కొనుగోలుదారుల సమస్యలను పరిష్కరించి, వెంటనే తమ వెంచర్‌ను రెగ్యురైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## 'సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి'

**కాచిగూడ,జనవరి 1:** పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త తమవంతు బాధ్యతగా పాటుపడాలని మాజీ కేంద్ర మంత్రి,ఎంపీ బండారు దత్తాత్రేయ అన్నారు. కాచిగూడ డివిజన్‌లోని గుజరాతి భవన్‌లో పార్టీ సంస్థగత విషయలపై సోమవారం నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారు దత్తాత్రేయ హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు జి.కిషన్‌రెడ్డి,చింతల రాంచందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలోపేతం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు రాంచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు ఇంద్రసేనరెడ్డి, బద్దం బాల్‌రెడ్డి, కేంద్ర బాల కార్మిక సలహా మండలి వైస్ చైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, గ్రేటర్ ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, దిలిప్‌కుమార్, ఎక్కాల నందు, ఉమాదేవి, గౌతమ్‌జీ, రాజశేఖర్, రామన్‌గౌడ్, జితేంద్రా, టి.నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌ముదిరాజ్, సల్లా నరేందర్, అజయ్‌కుమార్, బండారు సంతోష్‌కుమార్, అరవింద్, కృష్ణకుమార్, క్షీర్‌సాగర్, సుభాష్‌పటేల్, భీంరాజ్ పాల్గొన్నారు.




మంత్రి తలసానిని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బన్సీలాల్‌పేట్ డివిజన్ టిఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మాద్ అబ్బాస్ -బన్సీలాల్‌పేట్

## రాంనగర్ రామాలయం ఈఓగా నర్సింహులు

**ముషీరాబాద్, జనవరి1(నమస్తే తెలంగాణ):** అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ రామాలయం కార్యనిర్వాహణాధికారిగా(ఈఓ) నర్సింహులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సికింద్రాబాద్ నామాలగుండు వీరాంజనేయ స్వామి దేవాలయ ఈఓగా పనిచేసిన ఆయన రామాలయం ఈఓగా బలీపై వచ్చారు. కాగా రామాలయానికి దేవాదాయ శాఖ ఇప్పటి వరకు ఈఓను నియమించకపోగా తొలిసారి నర్సింహులు ఈఓగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

### దోమలగూడలో ఆకాష్ బాయ్స్ హాస్టల్ ప్రారంభం

**కవాడిగూడ, డిసెంబర్ 1:** కవాడిగూడ డివిజన్ పరిధిలోని దోమలగూడ జేకే అపార్ట్‌మెంట్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆకాష్ బాయ్స్ హాస్టల్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్టల్ నిర్వాహకులు నాయినిని ఘనంగా సన్మానించారు.




**24 గంటల కరెంటుతో రైతులకు మేలు**
**సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోలేనిది**
**ఆటో స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగిస్తామని**
**నాగిశెట్టిపల్లె రైతుల ప్రతిజ్ఞ**
**ఇదే బాటలో మేడ్చల్ జిల్లా రైతులు**

వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వడాన్ని రైతాంగం స్వాగతిస్తున్నది. కలలో కూడా తాము నాణ్యమైన కరెంట్‌ను నిరంతరాయంగా వస్తుందని ఊహించలేదని పేర్కొంటూ గతంలో అనుభవించిన కష్టాలు గుర్తుకు తెచ్చుకుంటున్నారు. ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని కరెంట్ కోసం చేన్ల వద్ద రాత్రనక, పగలనక నిద్ర మాని పడిగాపులు పడాల్సి వచ్చేదని, పురుగు బూషితో భయంతో పొలం ఒరాల పొంటి తిరగాల్సి వచ్చేదని పేర్కొంటున్నారు. ఎంతో మంది రాత్రిపూట కరెంట్‌కు బలైన ఘటనలు ప్రతి ఊళ్లో ఉన్నాయని, మా కష్టాలను తీర్చిన సీఎం కేసీఆర్ నిజంగా దేవుడు, ఏమి ఇచ్చినా ఆయన రుణం తీర్చుకోలేని భావోద్వేగంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. - మేడ్చల్ రూరల్ / శామీర్‌పేట/ఘట్‌కేసర్


నాగిశెట్టిపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న రైతులు(ఫైల్)

**ఆటో స్టార్టర్లను తొలగించుకుంటాం**

ఆటో స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకొని, ప్రభుత్వం ఇచ్చిన 24 గంటల కరెంట్ సార్థకత తీసుకువస్తామని రైతులు చెబుతున్నారు. శామీర్‌పేట మండలం నాగిశెట్టిపల్లెలో గ్రామ రైతులంతా ఏకతాటిపైకి వచ్చి అటో స్టార్టర్ల తొలగింపుపై ప్రతిజ్ఞ చేశారు. మిగితా ప్రాంతాల్లోని రైతులు కూడా అదే బాటలు పయనించేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. సీఎం మీడియా ద్వారా ఇచ్చిన సూచన మేరకు ఇప్పటికే పలువురు రైతులు ఆటో స్టార్టర్లను తొలగించుకున్నారు.

**తొలగింపుపై అవగాహన**

వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తున్న నేపథ్యంలో ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపుపై అవగాహన కల్పించేందుకు సిద్ధమవుతున్నారు. ఆటో మెటిక్ స్టార్టర్ల వినియోగంతో ఇందుకు సంబంధించి కరపత్రాన్ని రూపొందించారు. గ్రామాల వారీగా రైతు సమావేశాలు జరిపి, 100 శాతం స్టార్టర్లను తొలగించుకునేలా ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. బోరును నిరంతరాయంగా నడిపిస్తే పంట పొట్టకొచ్చే సమయానికి భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్ల పంట ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఏడీఈ తుల్జారాం సింగ్ తెలిపారు. ఎక్కువ లోతున్న బోర్ల వల్ల తక్కువ లోతున్న బోర్లకు నష్టం జరుగుతుందన్నారు. కరెంట్ వృథాతో పాటు బోర్లు పాడవుతాయన్నారు. అంతిమంగా 24 గంటల కరెంట్ ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుందన్నారు.


అంకుశాపూర్‌లో పంట పొలానికి నీరు పారిస్తున్న దృశ్యం

### సీఎం కేసీఆర్ దేవుడు



ఎంతో మంది సీఎంలు వచ్చారు.. పోయారు. కానీ కేసీఆర్ లాంటి సీఎంను ఎప్పుడు చూడలేదు. నా చిన్నతనం నుంచే వ్యవసాయం చేస్తున్నా. కరెంట్‌తో ఎన్నో ఇబ్బందులు పడ్డాం. 24 గంటల కరెంట్‌తో రైతులకు మేలు జరుగుతుంది. అయితే రైతులంతా స్వచ్ఛందంగా ఆటో మెటిక్ స్టార్టర్లు తొలగించుకోవాలి. బాధ్యతగా ఉండాలి. తాను నవంబర్‌లో ట్రయల్ చేసినప్పుడే తొలగించుకున్నా. భూగర్భ జలాలకు అనుగుణంగా కరెంట్ వాడుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. కాళేశ్వరం నీరు వచ్చినంక సాగు పెరుగుతుంది.

ఇంద్రసేనారెడ్డి, రైతు కేశవరం

### ఆటోమేటిక్ స్టార్టర్‌లను తొలగిస్తాం



సీఎం కేసీఆర్‌కు ఏమిచ్చినా రుణం తీరదు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్, గోదావరి నీళ్లు కలలో కూడా వస్తాయని అనుకోలేదు. అవసరం మేరకు బోరును వాడుతున్నాం. రేపన్నా, ఎల్లుండన్నా ఆటో స్టార్టర్‌ను తొలగించుకుంటా. ఇక తెలంగాణ ప్రభుత్వ హయాంలో రైతులకు మంచిరోజులు వచ్చినట్లే.

లక్ష్మీనారాయణగౌడ్, రైతు కేశవరం


### నిద్రలేని రాత్రులు గడిపాం



కరెంటు ఎప్పుడు వస్తాదో రాదో తెలియని పరిస్థితుల్లో రాత్రిళ్లు మేల్కొని పొలం దగ్గరకు వెళ్లి మోటార్లు ఆఫ్‌ఆన్ చేసేది. ప్రధానంగా రైతుకు కావాల్సిన కరెంటు సమస్య తీరడంతో సంతోషంగా ఉంది. నితయం కరెంటు సరఫరా ఉండటంతో పగటిపూటనే పొలాలకు నీళ్లు పారించొచ్చు. నాణ్యమైన కరెంటు సరఫరాతో మోటార్లు కాలిపోవడం, పొలాలు ఎండిపోవడం వంటి సమస్యలు తీరుతాయి. సీఎం కేసీఆర్ సార్‌కు రుణపడి ఉంటాం.

వీరారెడ్డి, రైతు ఎన్‌ఎఫ్‌సీ నగర్ నివాసి

### 24 గంటల కరెంటు గొప్ప విషయం



సాగుకు 24 గంటల కరెంట్ ఇవ్వడం గొప్ప విషయం. దీన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి. మా గ్రామంలో రైతులకు ఆటో స్టార్టర్ల తొలగింపుపై అవగాహన కల్పించాం. దాదాపు అందరూ స్టార్టర్లను తొలగించుకున్నారు. మిగితా గ్రామాల రైతులు తొలగింపునకు కట్టుబడి, అవసరం మేరకు బోర్లను నడిపించుకుంటూ భూగర్భ జలాలను కాపాడాలి.

మధుకర్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు

### నాడు అరగంట ఎక్కువిస్తే మెమోలే..



నేను ఉద్యోగంలో ఉండగా 24 గంటలు కరెంట్ చూస్తానని కలలో కూడా అనుకోలేదు. సమైక్య రాష్ట్రంలో ఉండగా రీడింగ్‌లో అర్థగంట కరెంట్ ఎక్కువ ఇచ్చినట్టు తేలితే విజిలెన్స్ అధికారుల నుంచి ఆపరేటర్లు, అధికారులు మెమోలు అందుకోవాల్సి వచ్చేది. ఈ ప్రభుత్వంలో హయాంలో 24 గంటల కరెంట్‌ను పూర్తి స్థాయిలో విజయవంతంగా రైతాంగానికి అందజేసి, ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరుస్తాం.

తుల్జారాంసింగ్, ఏడీఈ, మేడ్చల్





**మేడ్చల్ కలెక్టరేట్ :** నూతన సంత్సరాన్ని పురస్కరించుకొని కలెక్టర్ ఎంవీరెడ్డి మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంవీ రెడ్డి మాట్లాడుతూ 2018 కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు.

## సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి



**మేడ్చల్ కలెక్టరేట్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కమ్యూనిటీ స్థలాల కోసం అన్వేషణ

**గ్రామ పంచాయతీ ఆస్తులను గుర్తించే పనిలో అధికారులు**

**మేడ్చల్ జిల్లా, నమస్తే తెలంగాణ ప్రతినిధి :** పట్టణం, గ్రామీణ ప్రాంతాలు మిలితమైన మేడ్చల్ జిల్లా అభివృద్ధిలో హైదరాబాద్ మహానగరంతో పోటీ పడుతుంది. ఈ క్రమంలోనే జిల్లా పరిధిలో నివాస ప్రాంతాలు క్రమంగా పెరుగుతున్నాయి. జిల్లాలోని గ్రామాల్లో పూటకో కాలనీ, గంటకో వెంచర్ పుట్టుకొస్తున్నాయి. ఇందులో కొన్ని సక్రమంగా ఉంటే మరికొన్ని అక్రమంగా వెలుస్తుండగా కొందరు ప్రబుద్ధులు లేఅవుట్‌లో చూపించిన కమ్యూనిటీ స్థలాలను కూడా స్వాహా చేస్తున్నారు. దీంతో జిల్లాలో ఇప్పటికే ఏర్పడిన, నూతనంగా ఏర్పాటవుతున్న చాలా కాలనీల్లో ప్రజా అవసరాలకు స్థలాలే ఉండటం లేదు. ఈ క్రమంలోనే కమ్యూనిటీ స్థలాలపై జిల్లా పంచాయతీరాజ్ శాఖ దృష్టి సారించింది. జిల్లా వ్యాప్తంగా పుట్టుకొస్తున్న కాలనీల్లో, వెంచర్లలో ప్రజల అవసరాలకు కేటాయించబడిన స్థలాలను గుర్తించే పనిలో ఆ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే పంచాయతీ ఆస్తులపై అన్వేషణ షురూ చేసిన పంచాయతీరాజ్ శాఖ తాజాగా కమ్యూనిటీ స్థలాల రక్షణకు శ్రీకారం చుట్టింది.

**మొత్తం లేఅవుట్‌లో 10శాతం**

హెచ్ఎండీఏ అనుమతితో నిర్మించే లేఅవుట్‌లలో కమ్యూనిటీ నీడ్స్ (ప్రజల అవసరాల) కొరకు మొత్తం లేఅవుట్‌లో సుమారు 10 శాతం స్థలంను ఖాళీగా ఉంచాలనే నిబంధన ఉంది. గ్రీనరీ ఏర్పాట్లు, పార్కు నిర్మాణంతో పాటు ఇతర అవసరాలకు ఈ స్థలంను వినియోగించాల్సి ఉంటుంది. అలాగే ఈ కమ్యూనిటీ స్థలాలను పంచాయతీ అధికారులు స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆ స్థలాల చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పార్కులను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. కానీ జిల్లాలో చాలా వరకు వెంచర్లలో కమ్యూనిటీ నీడ్స్ కొరకు కేటాయించిన స్థలాల్లోను బిల్డర్లు, లేదా కాలనీ అసోసియేషన్ సభ్యులు నిర్మాణాలు చేపట్టి క్రయవిక్రయాలు చేస్తున్నారు. దీంతో చాలా వరకు కాలనీల్లో చెట్లు పెట్టేందుకు కూడా స్థలాలుండటం లేదు. ఇలా చేయడం ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధం. అంతేకాదు భవిష్యత్ తరాలకు తీవ్ర ఇబ్బందులు వచ్చే అవకాశం ఉండటంతో జిల్లాలో ఇప్పటికే నిర్మితమైన, నిర్మాణంలో ఉన్న వెంచర్లలో లే అవుట్ ప్లాన్‌లను పరిశీలించి లేఅవుట్ మ్యాపుల ఆధారంగా కాలనీల్లో కమ్యూనిటీ స్థలాలను గుర్తించాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ గ్రామ పంచాయతీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ఈ క్రమంలోనే జిల్లా పరిధిలోని గ్రామాల్లో ప్రజల అవసరాలకు కేటాయించిన స్థలాలను గుర్తిచే పనిలో స్థానిక పంచాయతీ అధికారులు నిమగ్నమయ్యారు. కమ్యూనిటీ స్థలాలను అన్యాక్రాంతం చేస్తే వాటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు అన్ని కాలనీల్లో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## ఎస్టీయూ టీఎస్ డైరీ-2018 ఆవిష్కరణ



**మేడ్చల్ జిల్లా, నమస్తే తెలంగాణ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతనంగా రూపొందించిన 2018 డైరీని సోమవారం గవర్నర్ నరసింహన్ రాజ్ భవన్‌లో ఆవిష్కరించి సంఘం కార్యవర్గ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.భుజంగరావు, సదానందం గౌడ్, ఆర్థిక కార్యదర్శి రవి, హెడ్ క్వార్టర్ సెక్రటరీ కరుణాకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# లఘు చిత్రాలే ఆశ...శ్వాస

## తెలుగు మహాసభల్లో 'అనాదిగా'కు ఉత్తమ అవార్డు

### ప్రతిభ కనబరుస్తున్న దర్శకుడు పృథ్వీరాజ్

**తెలుగుయూనివర్సిటీ :** చదువుకున్నది తక్కువే....సినిమాలకు పనిచేసిన అనుభవం లేదు...కానీ బాల్యం నుంచి నాటకాల్లో నటించిన కొద్దిపాటి పరిజ్ఞానంతో సమాజానికి సందేశాన్ని ఇచ్చే లఘు చిత్రం నిర్మించి సినీ ప్రముఖుల ప్రశంసలం దుకున్నారు యువ దర్శకుడు పృధ్వీరాజ్. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భం గా భాషా సాంస్కృతిక శాఖ యువచిత్రోత్సవం పేరిట లఘుచిత్రాల పోటీలు నిర్వహించగా ఇందులో పృధ్వీరాజ్ దర్శకత్వం వహించిన 'అనాదిగా' చిత్రం ఉత్తమ లఘుచిత్రంగా ఎంపికైంది.

పశ్చిమ బెంగాల్‌లోని ఓ పల్లెటూరులో రెండేండ్ల క్రితం ఓ యువతితో కొందరి ప్రవర్తనను టీవీలలో చూసిన పృద్వీరాజ్ ఆ సంఘటన ఆధారంగా ఓ లఘు చిత్రాన్ని రూపొందించారు. స్త్రీ గొప్పదనాన్ని, త్యాగాన్ని చాటిచెపుతూ మహిళలను గౌరవించాలనే సందేశాన్ని సమాజానికి అందించారు. తోటి మిత్రుల సహకారంతో కథను రచించి, సాధారణ కెమెరాతో జనగామకు సమీపంలో ఉన్న స్టేషన్‌ఘన్‌పూర్ పరిసర ప్రాంతాలలో వారం రోజుల వ్యవధిలో 20 నిమిషాల నిడివితో రూ.35వేల ఖర్చుతో లఘు చిత్రం రూపొందించి అవార్డు అందుకున్నాడు.

### బాల్యంనుంచే నాటకాల్లో నటన

నాగర్‌కర్నూల్ జిల్లా సల్కరిపేటకు చెందిన పృధ్వీరాజ్ బాల్యం నుంచే పౌరాణిక, పద్యనాటకాల్లో చిన్న చిన్న పాత్రలను పోషిస్తూ తండ్రితో కలిసి నాటకరంగంపై అభిరుచి పెంచుకున్నాడు. తమ ఊరితో పాటు సమీపంలో ఉన్న గ్రామాల్లో పండుగ ల సందర్భంగా సత్యహరిశ్చంద్ర, బాలనాగమ్మ, బాల వద్దిరాజు తదితర పద్యనా టకాలు. పౌరాణిక నాటకాల్లో పలు పాత్రలను పోషించారు. ఓ సారి పాఠశాలలో ప్రదర్శించిన 'అందరూ అందరే' వంటి నాటకానికి ఉత్తమ బాల నటుడిగా అవార్డు అందుకున్నాడు. ఉన్నత విద్యను అభ్యసించే ఆర్థిక స్థోమత లేక డిగ్రీని మధ్యలోనే ఆపేసి నగరంలో చిన్నపాటి ఉద్యోగం చేస్తూ లఘుచిత్ర నిర్మాణాలకు పూనుకున్నా డు. ఈ దశలోనే తన చిత్రానికి అవార్డు రావడంతో మరిన్ని మంచి లఘు చిత్రాలను నిర్మించేందుకు ఉద్యుక్తుడవుతున్నాడు.



'అనాదిగా' లఘు చిత్రం పోస్టర్


### మంచి చిత్రాలు తీస్తే ఆదరిస్తారు..



'నేడు ఎక్కువ సమయం సినిమాలను వీక్షించే సమయం ఎవరికీ లేదు. తక్కువ సమయంలోనే లఘు చిత్రాలు గొప్ప సందేశాన్ని సమాజానికి అందిస్తాయి. విలువలను పెంపొందిస్తూ, సమాజాన్ని చైతన్యపరిచే లఘు చిత్రాలను తక్కువ ఖర్చు, సమయంలో నిర్మిస్తే ప్రజలు ఆదరిస్తారు. ఉత్తమ లఘు చిత్ర దర్శకుడిగా గుర్తింపు రావడంతో పెద్ద సినిమాలకు దర్శకత్వం వహించే అవకాశాలు వస్తున్నాయి.

– పృధ్వీరాజ్

# నల్లగండ్లలో దోబీ దారుణ హత్య


మృతుడు జగదీష్ ప్రసాద్(ఫైల్)

**చందానగర్, (నమస్తే తెలంగాణ):** ఓ దోబీ దారుణ హత్యకు గురైయ్యాడు. ఈ సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ తిరుపతి రావు కథనం ప్రకారం... వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అజకుల గ్రామానికి చెందిన దివ్యాంగుడు జగదీష్ ప్రసాద్(43) నగరానికి వలస వచ్చి నల్లగండ్ల అపర్ణ గ్రాండ్‌లో దోబీగా పనిచేస్తున్నాడు. కాగా.. శనివారం ఉదయం 7 గంటలకు ఇస్త్రీ చేసేందుకు అపర్ణా గ్రాండ్‌కు వెళ్లిన జగదీష్ ప్రసాద్ తిరిగి ఇంటికి రాలేడు. ఆదివారం అర్ధరాత్రి నల్లగండ్ల హుడా లేఅవుట్‌లో ఓ గుర్తు తెలియని మృతదేహం పడి ఉ న్నట్టు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెళ్లి పరి శీలించగా మృతుడు జగదీష్ ప్రసాద్‌గా గుర్తించారు. మృతుడి తల బాగాన్ని కుక్కలు పీక్కుతినడంతో గుర్తు పట్టరాకుండా మారింది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# సెల్‌కాన్ డైరెక్టర్లపై కేసు నమోదు

**మాదాపూర్ :** సెల్‌కాన్ కంపెనీకి చెందిన డైరెక్టర్లు తప్పుడు ఆర్థిక నివేదికలను సృష్టించి రూ. 15కోట్ల మోసానికి పాల్పడినట్లు మరో డైరెక్టర్ వై. స్వప్నకుమార్ కోర్టును ఆశ్రయించారు. ఇందులో రెతినేని మురళీకృష్ణ, కె. రాధాక్రిష్ణ, కుజేటి కృష్ణ పవన్, వై. గురుస్వామి నాయుడులపై పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో గురుస్వామి నాయుడు మిగతా డైరెక్టర్‌లు కలిసి కంపెనీకి సంబంధించిన ఆర్థిక పరమైటువంటి తప్పుడు నివేదికలు తయారు చేసి రూ.15కోట్ల మోసానికి పాల్పడ్డారంటూ కంపెనీలో 10 శాతం వాటా ఉన్న డైరెక్టర్ స్వప్నకుమార్ తెలిపారు.


టీజీవో కార్యాలయంలో టెస్కో తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ 2018 వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీజీవో గౌరవాధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సి. జనార్ధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సుధాకర్‌రెడ్డి, కోశాధికారి కె. శంకరయ్య తదితరులు


ఖైరతాబాద్ నియోజకవర్గం టీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పార్టీనేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మన్నే కవిత, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకై బల్దియా ...

## అధికారులతో ప్రతిజ్ఞ చేయించిన జీహెచ్‌ఎంసీ కమిషనర్

**సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ :** నూతన సంవత్సరం సందర్భంగా స్వచ్ఛతకై 'నేను మారుతాను' అనే నినాదంతో జీహెచ్‌ఎంసీ నగర పౌరులకోసం 10 అంశాలతో వినూత్నంగా ఓ ప్రతిజ్ఞను రూపొందించింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్ సోమవారం కేంద్రకార్యాలయంలో అధికారులతో ఈ ప్రతిజ్ఞను చేయించారు. ప్రతి పౌరుడూ ఈ అంశాలను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం కమిషనర్ ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రతిజ్ఞలోని పది అంశాలు

- తడి పొడి చెత్తను వేరు చేస్తాను, తడిచెత్తతో ఎరువు తయారు చేస్తాను.
- బహిరంగ ప్రదేశంలో ఉమ్మివేయను.
- బహిరంగ ప్రదేశంలో మూత్ర విసర్జన చేయను, ఇతరులు కూడా చేయకుండా చైతన్యం కలిగిస్తాను.
- మాంసాన్ని తీసుకుపోవడానికి టిఫిన్ బాక్స్‌నే వాడుతాను, ప్లాస్టిక్ సంచిని వాడను.



- కూరగాయలు, సరుకులు తెచ్చుకోవడానికి ప్లాస్టిక్ బ్యాగులను వాడను, జ్యూట్ లేదా గుడ్డ సంచినే వాడుతాను.
- పాన్‌తిని ఎక్కడపడితే అక్కడ ఉమ్మివేయను.
- సిగరెట్ బహిరంగ ప్రదేశంలో తాగను, పడవేయను.
- చెత్తను బహిరంగ ప్రదేశంలో, మోరీలో, నాలాలో వేయను, ఇతరులను వేయనివ్వను.
- ఇంటి నిర్మాణ వ్యర్థాలను ప్రభుత్వం సూచించిన ప్రదేశంలోనే వేస్తాను.
- హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కంకణబద్ధుడనై ఉంటాను.

# అప్పుల బాధతో పూజారి ఇంటికే కన్నం

## రూ.5లక్షలతో ఉడాయింపు.. నిందితుడు అరెస్టు

**దోమలగూడ :** అప్పుల బాధ తట్టుకోలేక ఓ వ్యక్తి దొంగగా మారాడు. ఏకంగా పూజారి ఇంట్లో చోరీకి పాల్పడి పోలీసులకు దొరికిపోయాడు. ఈ ఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథ నం ప్రకారం.. అశోక్‌నగర్ వీధి నెం.8లో శరత్ కుమార్ శర్మ అనే పూజారి కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. ఇదిలా ఉండగా.. సొంత ఇళ్లు కొనుగోలు చేసేందుకు ఆదివారం ఉదయం రూ.5లక్షలను బీరువాలో పెట్టాడు. మధ్యాహ్నం నాగోల్‌లో ఉండే సోదరుడి ఇంట్లో శుభకార్యానికి ఇంటికి తాళంవేసి కటుంబంతో కలిసి వెళ్లాడు. రాత్రి ఇంటికి రాగా తెలుపులు తెరిచి ఉన్నాయి. లోనికి వెళ్లి చూడగా బీరువాలోని రూ.5లక్షలు కనిపించలేదు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల దర్యాప్తులో బాధితుడికి సన్నిహితంగా ఉండే నాగాసాయిను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో డబ్బును దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. అతని నుంచి రూ.4.5లక్షలను సోమవారం స్వాధీనం చేసుకున్నారు. అప్పుల బాధతోనే దొంగతనానికి పాల్పడ్డానని చెప్పాడు.

# ప్రైవేట్ మాల్స్‌లో అక్రమంగా పార్కింగ్ ఫీజు వసూళ్లు

## - నిత్యం వాహనదారులు, సిబ్బందికి ఘర్షణలు - మాకేం సంబంధం లేదంటున్న జీహెచ్ఎంసీ అధికారులు



**బేగంపేట :** సికింద్రాబాద్, బేగంపేట జీహెచ్ఎంసీ సర్కిల్ పరిధిలోని పలు షాపింగ్ మాల్స్, వ్యాపార, వాణిజ్య కేంద్రాలలో ఇప్పటికీ అక్రమంగా వాహనదారుల నుండి పార్కింగ్ ఫీజు వసూల్ చేస్తున్నారు. అధికారులు పలుమార్లు మాల్స్ యాజమాన్యాలను హెచ్చరించినా వారిలో మార్పు రావడం లేదు. వ్యాపార కేంద్రాలలో ఆయా దుకాణదారులు షాపింగ్‌కు వచ్చే వినియోగదారుల వాహనాలకు పార్కింగ్ వసతి ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అయితే ఆయా మాల్స్, వ్యాపార కేంద్రాలలో యజమానులు తమ భవన సెల్లార్‌లను, భవనాల చుట్టూ ఉన్న పార్కింగ్ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు సంవత్సరంకు ఇంతా అంటూ మాట్లాడుకోని లీజ్‌లకు ఇస్తున్నారు. లీజ్ తీసుకున్న వారు ఈ స్థలాలలో వాహనాలను పార్కింగ్ చేసిన వారి వద్ద నుండి గంటకో రేట్ ఫిక్స్ చేసి అక్రమంగా పార్కింగ్ ఫీజ్ వసూల్ చేస్తున్నారు. ఈ విషయాలపై అధికారులను, యజమానులను ప్రశ్నిస్తే తమకు ఎలాంటి సంబంధం లేదని తప్పించుకుంటున్నారు. దీంతో వాహనదారులు తమ బాధలను ఎవరికి చెప్పాలో తెలియక వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగర వ్యాప్తంగా వినియోగదారులు తమకు కావలసిన చోట అవసరమైన దుకాణాలను సందర్శిస్తుంటారు. ఆయా దుకాణదారులు తమ వ్యాపార కేంద్రానికి వచ్చే వారి వినియెగదారుల వాహనాలకు పార్కింగ్ వసతి ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ నగరంలో వ్యాపార కేంద్రాలలో పార్కింగ్ వసతి ఏర్పాటు చేయకుండానే వ్యాపారస్థులు వ్యాపారాలు సాగిస్తున్నారు. ఆయా వ్యాపార సముదాయాల్లో ఉన్న స్థలాల్లో సెల్లార్‌లను కూడా వ్యాపారాలకు వినియోగిస్తున్నారు. చుట్టు ఉన్న ప్రదేశాలను ప్రైవేట్ వ్యక్తులకు లీజ్‌కు ఇచ్చి వారి వద్ద బల్క్‌గా నగదు తీసుకుంటున్నారు. లీజ్‌కు తీసుకున్న వారు సంవత్సరం పాటు ఆ స్థలంలోపార్కింగ్‌లు ఏర్పాటు చేసి వాహనదారుల నుండి అక్రమంగా పార్కింగ్ ఫీజు వసూల్ చేస్తున్నారు. బేగంపేట సర్కిల్ పరిధిలోని సికింద్రాబాద్ షెనాయ్ ట్రేడ్ సెంటర్(సీటీసీ), నవకేతన్, సూర్య కాంప్లెక్స్, మినర్వా, మినర్వా గ్రాండ్, స్వప్నలోక్, సూర్యటవర్స్, కిమ్స్ దవాఖాన, బేగంపేటలోని పాస్‌పోర్ట్ సేవా కేంద్ర భవనం లాంటి ప్రధాన వ్యాపార, వాణిజ్య కేంద్రాల్లో వాహనాదారుల నుండి గంటకు రూ.10,20 చోప్పున పార్కింగ్ ఫీజు వసూల్ చేస్తున్నారు. ఇక్కడ కూడా ప్రతిరోజు వాహనదారులకు , పార్కింగ్ నిర్వహించే వారికి ఘర్షణలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు వ్యాపార వాణిజ్య కేంద్రాలలో సాగుతున్న అక్రమ పార్కింగ్ ఫీజులపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.




# శబరిమలై రైళ్లలో రిజర్వేషన్‌లు ఫుల్

## ▪ ఇబ్బందులు పడుతున్న భక్తులు ▪ తత్కాల్ టికెట్‌లపై దృష్టి

**అబిడ్స్ నమస్తే తెలంగాణ:** డిసెంబర్ మాసం నుంచి జనవరి నెల వరకు అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తులు శబరిమలైలో అయ్యప్ప స్వామి దర్శనానికి తరలి వెళ్తారు. శబరిమలైకి వెళ్లడానికి నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి శబరి ఎక్స్‌ప్రెస్ బయలు దేరుతుంది. శబరి ఎక్స్‌ప్రెస్ ద్వారా బయలు దేరేందుకు రిజ ర్వేషన్‌లు లభించక పోతుండడంతో అయ్యప్ప భక్తులు ఇతర రవాణా మార్గా లను ఎంచుకోవాల్సి వస్తోంది. ప్రతి సంవత్సరం రైల్వే శాఖ శబరిమలైకి అద నపు రైళ్లను నడపుతుంది. అయితే ప్రతి సంవత్సరం ఆ రైళ్లలో కూడా రిజర్వేషన్‌లు లభించని పరిస్థితి నెలకొని ఉంటుంది. రెగ్యులర్ టికెట్‌లతో పాటు తత్కాల్ టికెట్‌ల వైపు దృష్టి కేంద్రీకరిస్తున్నా ఫలితం లేకుండా పోతోంది. కొందరు వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నా టికెట్‌లు కొనుగోలు చేస్తున్నారు. ప్రయాణం తేదీ నాటికి బెర్త్ లభించదా అని వారు టికెట్‌లు కొనుగోలు చేస్తున్నారు. నాంపల్లి రిజర్వేషన్ కార్యాలయంలో రిజర్వేషన్‌కు తరలి వస్తుండడంతో పాటు ఆన్‌లైన్ ద్వారా టికెట్‌లను కొనుగోలు చేస్తున్నారు. అంతే కాకుండా ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను ప్రయాణికులు ఎంచుకుంటున్నారు. శబరిమలైకి వెళ్లేందుకు రైళ్లలో రిజర్వేషన్‌లు లభ్యం కాక పోతుండడంతో అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే వారు తత్కాల్ టికెట్లపైన దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ప్రయాణ తేదీకి ఒక రోజు ముందు తత్కాల్ టికెట్‌లను జారీ చేస్తారు. దీంతో ప్రయాణికులు ఉదయం ఎనిమిది గంటలకు కౌంటర్‌లు తెరుస్తుండగా ముం దుగా టికెట్‌లు పొందాలనే తాపత్రయంతో ఉదయం ఆరు గంటల నుంచే రిజర్వేషన్ కేంద్రాల వద్ద వేచి ఉంటున్నారు. తత్కాల్ టికెట్‌లు కొంత సమయంలోనే అయిపోతుండడంతో ముందుగా వెళ్లి టికెట్‌లు కొను గోలు చేసేందుకుగాను ప్రయాణీకులు గంటల తరబడి వేచి ఉంటున్నారు. రైళ్లలో రిజర్వేషన్ లభించని వారు వెయిటింగ్ లిస్ట్‌లో టికెట్‌లను పొంది అత్య వసర కోటా కింద బెర్తులు పొందేందు కు పాటు పడుతున్నారు. అత్యవసర కోటా మంత్రులు, ఎంపీలు, రైల్వే బోర్డు సభ్యులకు కేటాయిస్తారు. కాగా వెయిటింగ్‌లిస్ట్‌లో టికెట్ పొందిన వారు ప్రయాణించే తేదీన అత్యవసర కోటా కింద మంత్రులు, ఎంపీలు, రైల్వే బోర్డు సభ్యుల సిఫారసు లెటర్‌లను సికిం ద్రాబాద్ రైల్ నిలయంలో వేస్తే వారికి బెర్తులు కేటాయిస్తారు. కాగా అత్యవసర కోటా కింద సీట్లను కేటాయించుకునేందుకు ప్రయాణికులు మంత్రులు, ఎంపీ కార్యాలయాల వద్ద సిఫారసు లెటర్‌ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

# బీకేగూడలో శతాధిక వృద్ధురాలి జన్మదిన వేడుకలు



25 మంది మనవళ్లు, మనవరాళ్లే కాకుండా 5 మంది ముని మనవళ్ల సమక్షంలో తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న ఈశ్వరమ్మ

**అమీర్‌పేట్,(నమస్తే తెలంగాణ):** నాలుగు తరాల ప్రతినిధులు తన పుట్టిన రోజు వేడుకలు జరుపుతుండడంతో ఆ శతాధిక వయోధికురాలి కళ్ళల్లో ఆనందం వెలుగు చూసింది. బీకేగూడ బతుకమ్మ చౌరస్తాలో నివాసముంటున్న ఈ. ఈశ్వరమ్మకు తన పిల్లలు జరిపిన పుట్టిన రోజు వేడుకలు ఆ ఇంట్లో ఆనందాన్ని నింపాయి. రంగారెడ్డి జిల్లా రెవెన్యూ విభాగం స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ రెండు సంవత్సరాల క్రితమే మృతి చెందిన ఈ. లక్ష్మారెడ్డి సతీమణి ఈ .ఈశ్వరమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కాగా.. వారికి 25 మంది పిల్లలు.. వారి పిల్లలకు 5 మంది పిల్లలున్నారు. ఆ విధంగా తన 25 మంది మనవళ్ళు, మనవరాళ్ళే కాకుండా 5 మంది ముని మనవళ్ళ సమక్షంలో తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న ఈశ్వరమ్మ ఇప్పటి ఎంతో చురుగ్గా ఉంటారు. తన పూజలు, భక్తి పాటలు పాడుకుంటూ... తనపనులు తానే చేసుకునే తమ తల్లి ఇప్పటికీ చక్కటి ఆరోగ్యం, కంటి చూపు, కలిగి ఉందని చెప్పారు. పెన్షన్ డబ్బులు తీసుకుంటున్న ఈశ్వరమ్మ ఇప్పటికీ ఎంతో హుషారుగా అందరిని పేరుపేరునా పలకరిస్తుంది.

# గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

**మేషం :** స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

**వృషభం :** వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

**మిథునం :** రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

**సింహం :** ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

**కన్య :** వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

**తుల :** మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

**వృశ్చికం :** ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

**ధనుస్సు :** చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

**మకరం :** ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

**కుంభం :** రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

**మీనం :** కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

# 'గేటెడ్' గృహమే కదా.. స్వర్గసీమ

- మారుతున్న నగరవాసుల ట్రెండ్
- భద్రత, ప్రకృతి ఒడిలో గడిపేందుకే మొగ్గు
- నివాసం ఎంపికలో కొత్తదనం వైపు అడుగులు
- ఆదరణ బట్టి నిర్మాణాల్లో ఊపు పెంచిన రియల్టర్లు
- 31 చోట్ల నిర్మాణాలకు ముందుకొచ్చిన సంస్థలు
- కళ్లు చెదిరే నిర్మాణాలతో ప్రత్యేక కళను సంతరించుకుంటున్న ఔటర్
- హెచ్ఎండీఏ అభివృద్ధి ప్రాంతాల్లో రియల్ కళ



**సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ :** హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పరిధిలో నిర్మాణ రంగం అంతర్జాతీయ ప్రమాణాలతో దూసుకుపోతున్నది. ముఖ్యంగా రాజధాని మణిహారమైన ఔటర్ రింగ్‌రోడ్డు వెంట వెలుస్తున్న గేటెడ్ కమ్యూనిటీలతో నూతన కళను సంతరించుకుంటున్నది. భద్రత, ప్రకృతి వాతావరణం, మెరుగైన ప్రజా రవాణాల దృష్ట్యా గేటెడ్ కమ్యూనిటీల వైపు నగరవాసులు మొగ్గు చూపుతున్నారు. ఈ విషయంలో హంగులు, అర్భాటాలకే కాకుండా భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేస్తున్నారు. మొన్నటి వరకు అపార్టుమెంట్లు, ఇండిపెండెంట్ హౌస్‌ల చుట్టూ తిరిగిన వాళ్లు గేటెడ్ కమ్యూనిటీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. అపార్టుమెంట్లలో చుట్టూ మనుషులు ఉన్న పండుగలకు, సెలవులకి తప్ప ఎవరూ కలిసే అవకాశం ఉండదు. కానీ గేటెడ్ కమ్యూనిటీలో అలా ఉండదు. దీంతో వీటిలో ఉండేందుకే ఆసక్తి కనబర్చుతున్నారు. ఈ నేపథ్యంలోనే గడిచిన మూడేళ్లలో ఔటర్ వెంట 31 చోట్ల గేటెడ్ కమ్యూనిటీల ఏర్పాటు చేస్తూ రియల్టర్లు హెచ్ఎండీఏను ఆశ్రయించడం వీటికి ఎంత డిమాండ్ ఉందో ఇట్టే అర్థమవుతున్నది.

### ప్రకృతి ఒడిలో గడిపేందుకే మొగ్గు...!

నగరంలో ఇరుకు స్థలాలు కావడంతో నగర వాసులు కొత్తదనం కోరుకుంటున్నారు..కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరంలో ఉండలేక ప్రకృతి ఒడిలో గడిపేందుకే ఆరాటపడుతున్నారు. ఇందుకోసం రూ.కోట్లు ఖర్చు పెట్టడానికైనా వెనుకాడడం లేదు..నార్త్ ఇండియన్స్, ఉన్నత వర్గాలు, ఐటీ ఉద్యోగులు, ప్రవాస భారతీయులు గేటెడ్ కమ్యూనిటీల వైపు దృష్టి సారిస్తున్న తరుణంలో రియల్టర్లు ఔటర్ వెంట నిర్మాణాల జోరును పెంచారు. పిల్లలు ఆడుకోవడం దగ్గర నుంచి పెద్ద వాళ్లు కాలక్షేపం చేసే వరకు అన్ని సౌకర్యాలు ఇందులో కల్పిస్తుండడంతో కొనుగోలు చేసే వారీ సంఖ్య ఇటీవల గణనీయంగా పెరిగింది. సేఫ్టీ, ఎన్విరాల్‌మెంట్, ఎమ్యూనిటీస్ ఉంటుండడంతో ధర కొంచెం ఎక్కువే అయినా ఇదే బెటర్ అంటున్నవారే ఎక్కువగా ఉంటున్నారు. స్విమ్మింగ్ పూల్, టెన్నిస్, ఆట స్థలాలు, ఇరుగుపొరుగు కలిసి మెలిసి ఉండే వాతావరణం, వాలీబాల్ నుంచి బాస్కెల్‌బాల్, క్లబ్ హౌస్, లైబ్రరీ, జిమ్, మినీ థియేటర్లు ఇలా అన్ని సౌకర్యాలను ఈ గేటెడ్ కమ్యూనిటీలో దొరుకుతుండడంతో ఆరోగ్యకరమైన వాతావరణానికి సై అంటుండడం గమనార్హం.

### ఈ ప్రాంతాల్లో యమ క్రేజీ...

ఆమీన్‌పూర్, దూలపల్లి, బాచుపల్లి, మోఖిల, గుండ్లపోచంపల్లి, ఉస్మాన్ నగర్, కోకాపేట, బాచుపల్లి, శ్రీనగర్, కిష్టారెడ్డి పేట, నెక్నాంపూర్, ఆదిబట్ల, గండిపేట, కొల్లూరు, కిస్మత్‌పూర్, బండ్లగూడ, బౌరంపేట, మల్లంపేట, శంకర్‌పల్లి ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీల లుక్ సంతరించుకుంది. గడిచిన మూడేళ్లలో 31 ప్రాంతాల్లో రియల్టర్లు హెచ్ఎండీఏకు దరఖాస్తులు చేసుకున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఒక్కో వెంచర్‌లో 100 లోపు ప్లాట్లు ఉండేలా ..అన్ని మౌలిక వసతులను కల్పిస్తూ నగర వాసుల నుంచి ఆదరణ పొందుతున్నారు. ముఖ్యంగా రూ. 50 లక్షల నుంచి మూడు కోట్ల వరకు అందుబాటులో తీసుకువస్తున్నారు. ఐతే గేటెడ్ కమ్యూనిటీలో సౌకర్యాలు పెరిగే కొద్ది వీటి ధర రూ.8 కోట్లకు పైగా చేరుతుండడం గమనార్హం. హాస్పిటలైజేషన్, షాపింగ్ సౌకర్యాలను సైతం కల్పిస్తున్నారు.

### గ్రోత్ కారిడార్‌కు మహర్దశ



అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. అన్ని చోట్లకు వీలుగా ఔటర్‌కు ప్రజా రవాణాను మెరుగుపర్చుతున్నాం. నగర వాసుల డిమాండ్‌కు అనుగుణంగా సంస్థ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్ల ఏర్పాటుతో పాటు నిర్మాణ రంగ అనుమతులను పక్కా పారదర్శకంగా చేపడుతున్నాం. ఔటర్ వెంట నిర్మాణ రంగం జోరు మీదున్నది. అన్ని జిల్లాల నుంచి వచ్చే వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్టివిటీ (రోడ్డు మార్గాలు), ఇంటర్మీడియట్ రోడ్లు, నగరం నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి ఔటర్‌కు అనుసంధానం చేసేందుకు అన్నీ చర్యలు చేపడుతున్నాం. భవిష్యత్తులో ఔటర్ వెంట 13 టౌన్‌షిప్‌ల ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం వీటి ప్రతిపాదన దశలో ఉన్నా యి. ఔటర్‌లో గ్రోత్ కారిడార్‌ను అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

– తొగర్ల చిరంజీవులు, హెచ్ఎండీఏ కమిషనర్

### 15 రోజుల్లోనే అనుమతులు



గేటెడ్ కమ్యూనిటీలకు ఆదరణ పెరిగింది. నగర వాసుల డిమాండ్ దృష్ట్యా గతంలో కంటే ఈ నిర్మాణాల వైపు రియల్టర్లు మొగ్గు చూపుతున్నారు. ఐతే ఈ నిర్మాణ అనుమతులను పారదర్శకంగా మంజూరు చేస్తున్నాం. డీపీఎంఎస్ విధానం ద్వారా 30 రోజుల్లోగా అనుమతులు ఇస్తున్నాం. ఐతే అన్ని పత్రాలు సరిగ్గా ఉన్న దరఖాస్తులకు 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తున్నాం. దరఖాస్తు సమయంలో భూ యాజమాని పత్రాలు (ఈసీ, సేల్ డీడ్, పట్టాదారు పాస్‌బుక్/పహాణీ), ఆటో డీసీఆర్‌లో ప్లాన్లు, రెవెన్యూ స్కెచ్, 200 మీటర్ల వరకు వాటర్ బాడీ ఉంటే ఎన్‌వోసీ (ఇరిగేషన్/రెవెన్యూ), మార్కెట్ వాల్వ్ సర్టిఫికెట్, నాలా కన్జర్వేషన్, సాయిల్ టెస్టింగ్ రిపోర్టు (20వేల స్కేర్ యార్ట్స్ పైబడి ఉంటే) ఇలా తగిన పత్రాలు తప్పనిసరి. దరఖాస్తు సమయంలో రియల్టర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటే నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో అనుమతులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు.

– పురుషోత్తం రెడ్డి, హెచ్ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్

# అపరభగీరథుడు సీఎం కేసీఆర్

## టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి

**తార్నాక :** నిర్విరామంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయడంలో ప్రప్రథమంగా సీఎం కేసీఆర్ నిలిచారని తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి అన్నారు. సోమవారం తార్నాకలోని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతాంగాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. పాడి పరిశ్రమ, రైతుల సాగుకు కావాల్సిన పెట్టుబడి, నిరంతరాయంగా కరెంట్ సదుపాయం కల్పిస్తూ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని, దాని ఫలితంగా రైతులు దిక్కు లేని స్థితికి చేరుకున్నారన్నారు. పోరాట ఫలితంగా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రైతాంగాభివృద్ధికి మొదటి స్థానాన్ని కల్పిస్తున్నారన్నారు. ఒకప్పుడు పట్నంలో వలస కూలీలుగా మారిన రైతులు ఇప్పుడు రాజులుగా దర్జా గా కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ కన్న కలలు నిజం చేసేందుకు పాలనలో అపరభగీరథుడుగా ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు జూపల్లి శ్రీనివా స్, శాంతికుమార్, జయరాజ్, అనితానాయక్, నాగేశ్వర్‌రావు, బాలరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.




సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టీటీయూసీ నాయకులు శోభన్‌రెడ్డి తదితరులు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు







హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీవీ శ్రీనివాసరావు నేతృత్వంలో సిటీ పోలీసు ఉన్నతాధికారులు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, గవర్నర్ ఇఎస్ఎల్ నర్సింహన్, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీపీతో పాటు అదనపు కమిషనర్లు శివప్రసాద్, మురళీకృష్ణ, జాయింట్ సీపీ డాక్టర్ రవీందర్, డీసీపీలు జోయెల్ డేవీస్, వెంకటేశ్వరరావు, సుమతి, రంగనాథ్, చౌవాన్, రాధాకిషన్‌రావు, శశిధర్‌రాజు తదితరులు ఉన్నారు.

– సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ



**హైదరాబాద్, నమస్తేతెలంగాణ :** హోంమంత్రి నాయిని నరసింహారెడ్డికి సోమవారం పోలీసు, జైళ్ల శాఖల అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజీవ్ త్రివేది, డీజీపీ ఎం. మహేందర్‌రెడ్డి, అదనపు డీజీపీ అంజనీకుమార్, సీనియర్ ఐపీఎస్ అధికారులు ప్రభాకర్‌రావు, నవీన్‌చందర్, మల్లారెడ్డి, రమేశ్‌రెడ్డి ఉన్నారు. అలాగే ఏసీబీ డీజీ పూర్ణచంద్రారావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాస్‌రావు, సిటీ పోలీసు అధికారులు మురళీకృష్ణ, శివప్రసాద్, రవీందర్, రంగనాథ్, చౌహాన్, సుమతి, వెంకటేశ్వర్‌రావు, సత్యనారాయణ, శశిధర్‌రాజు, రాచకొండ పోలీసు కమిషనర్ మహేశ్ భగవత్, పోలీసు అధికారులు రాంచంద్రారెడ్డి, సలీమా, వెంకటేశ్వరావు, రమేశ్‌నాయుడు, ప్రకాశ్‌రెడ్డి, మహేశ్, తరుణ్ జోషి, నాగరాజు, ఉమామహేశ్వర్‌రావు, రఫీఖ్ ఉన్నారు. రాష్ట్ర జైళ్ల శాఖ నుంచి ఐజీ ఆకుల నరసింహా, డీఐజీ సైదయ్య, జైళ్లశాఖ ఇతర అధికారులు కూడా హోంమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### పోలీసు అధికారుల మెస్‌లో ...




పోలీసు అధికారుల మెస్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజీవ్ త్రివేది, డీజీపీ ఎం.మహేందర్‌రెడ్డి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ పోలీసు అధికారులు మహేశ్ భగవత్, గోపీకృష్ణ, అంజనీకుమార్, నవీన్‌చంద్, మల్లారెడ్డి, సందీప్ శాండిల్యా, జితేందర్, వీవీ శ్రీనివాస్ రావు, సీవీ ఆనంద్, అభిలాష్ బిస్త్, రవీందర్, స్టీఫెన్ రవీంద్ర, సందీప్ శాండిల్యా, తదితరులు పాల్గొన్నారు.

– హైదారాబాద్, నమస్తేతెలంగాణ

# స్ఫూర్తినిస్తూ..చైతన్యపరుస్తూ..

క్యాన్సర్ కారణంగా ఓ కుటుంబం ఎదుర్కొన్న ఇబ్బందులు మరే కుటుంబానికి ఎదురు కాకూడదన్న ఓ సత్సంకల్పం ఆన్‌లైన్ ద్వారా వైద్య సలహాలు.. సూచనలు చేసే స్వచ్ఛంద సంస్థ రూపకల్పనకు దారి తీసింది. క్యాన్సర్‌పై కనీస అవగాహన కూడా లేని కారణంగానే తమ కుటుంబం అనేక అవస్థలు పడిందని అమీర్‌పేట్‌కు చెందిన 'స్వప్నిక రిహా' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు టి.మహాలక్ష్మి చెబుతున్నారు. అందుకే ప్రజలను చైతన్యపరుస్తూ..అందరికీ స్ఫూర్తినిస్తున్నారు. -అమీర్‌పేట్

- **క్యాన్సర్ మహమ్మారి విముక్తే ధ్యేయం**
- **వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న 'స్వప్నిక రిహా' సంస్థ**
- **ఆదర్శంగా నిలుస్తున్న మహాలక్ష్మి**



అమీర్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో క్యాన్సర్స్‌పై అవగాహన శిబిరం(ఫైల్)

**అమీర్‌పేట్:** క్యాన్సర్ కారణంగా తన కుటుంబం ఎదుర్కొన్న ఇబ్బందులు మరే కుటుంబానికి ఎదురు కాకూడదన్న ఓ సంకల్పం స్వచ్ఛంద సంస్థ రూపకల్పనకు దారి తీసింది. క్యాన్సర్‌పై కనీస అవగాహన కూడా లేని కారణంగానే తమ కుటుంబం అనేక అవస్థలు పడిందని అమీర్‌పేట్‌కు చెందిన 'స్వప్నిక రిహా' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు టి.మహాలక్ష్మి చెబుతున్నారు. అందుకే వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలంటున్నారు. 8 నుంచి 10, ఇంటర్, డిగ్రీ స్థాయి విద్యార్థినులకు బ్రెస్ట్ క్యాన్సర్, లంగ్, సర్వైకల్ క్యాన్సర్‌లపై క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే కొన్ని వ్యాక్సిన్ల ద్వారా వీటిని తగ్గించుకునే వీలున్న అంశాలకు ప్రధానంగా వివరిస్తున్నారు.

**ప్రాథమిక దశలోనే గుర్తిస్తే మంచిది...**

క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధి శరీరాన్ని చుట్టుముట్టిన తరువాత చికిత్సలు చేయించే కంటే వ్యాధికి ముందు బయటపడే లక్షణాల ద్వారా క్యాన్సర్‌ను గుర్తించేందుకు వీలున్న అంశాలను గురించి విద్యార్థినులకు క్షుణ్ణంగా వివరిస్తున్నారు. ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందించగలిగితే తగ్గించుకునే అవకాశం ఉందంటున్నారు. అంతేకాకుండా వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ఈ సంస్థ అవసరమైన వారికి వైద్య సలహాలు.. సూచనలు అందిస్తున్నది.

**వైద్యులు..కౌన్సిలర్ల తోడ్పాటుతో...**

స్వప్నిక సంస్థ అందిస్తున్న సేవలకు పలువురు వైద్యులు తమ తోడ్పాటునందిస్తున్నారు. అంతేకాకుండా ఆరోగ్య కౌన్సిలర్లు కూడా తమ వంతు చేయూతనందిస్తున్నారు. ఇటీవల శ్రీచైతన్య స్కూల్‌లో జరిగిన శిబిరంలో విద్యార్థినులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొనేలా స్కూల్ యాజమాన్యం తీసుకున్న చొరవ విజయవంతమైంది. ఈ శిబిరంలో చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు కిమ్స్ వైద్యశాలలోని ఆన్‌కాలజీ విభాగం వైద్యురాలు డాక్టర్ సుష్మ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పలు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. నెల్లూరుకు చెందిన వైద్య కౌన్సిలర్ కన్యాకుమారి కూడా పాల్గొన్నారు. ఈ రెండు పాఠశాలల్లో ప్రొజెక్టర్ ద్వారా చిత్రాలతో అవగాహన కల్పించారు.

**క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాల్సిందే..**



మా కుటుంబ పెద్దను క్యాన్సర్ కబళించింది.. దానిని సకాలంలో గుర్తించి ఉంటే చికిత్స జరిపేవాళ్లం. అయితే చివరి దశలో గుర్తించడం వల్ల ఎంతో వ్యయం.. అంతకు మించి ముందస్తుగా గుర్తించలేకపోయామనే బాధ.. ఇటువంటి ఇబ్బందులు మరొకరు పడవద్దనే ఉద్దేశంతోనే క్యాన్సర్.. ఏ లక్షణాల ద్వారా వాటిని గుర్తించవచ్చనే విషయాన్ని విద్యార్థినులకు తెలియజేస్తున్నాం.. 2015లో ప్రారంభమైన తమ సంస్థ ద్వారా ఎనిమిది నుంచి డిగ్రీ వరకు విద్యార్థినుల్లో అవగాహన కల్పిస్తున్నాం. ఇవే కాక సామాజిక మాధ్యమాల్లో గ్రూపుల ద్వారా అవసరమైన సలహాలు సూచనలు చేస్తున్నాం. పదుల సంఖ్యలో వైద్యులు తమ సంస్థ సేవలను గురించి తమ వంతు తోడ్పాటునందిస్తున్నారు. దాదాపు 25కి పైగా శిబిరాలను ఇప్పటివరకు ఏర్పాటు చేశాం. వైద్యుల సలహాలు సూచనలను ఆన్‌లైన్ ద్వారా అందుకుంటున్న ఎంతో మంది లబ్ధిపొందుతున్నారు.

**-టి.మహాలక్ష్మి, వ్యవస్థాపకురాలు, 'స్వప్నిక రిహా' సంస్థ.**

**విద్యార్థినులు ఆసక్తి వింటున్నారు..**



స్వప్నిక సంస్థ ద్వారా కొనసాగుతున్న శిబిరాలకు హాజరై క్యాన్సర్ వంటి రుగ్మతలపై అవగాహన కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలిస్తున్నట్లు కన్పిస్తున్నది. ప్రత్యేకించి ఎనిమిది నుంచి డిగ్రీ స్థాయి వరకు విద్యార్థినులకు శిబిరంలో అనేక విషయాలపై వివరిస్తుంటే వారు ఆసక్తిగా వింటుండడమే కాక.. తమ అనుమానాలను నివృత్తి చేసుకోవడంలో కూడా ముందుంటున్నారు. స్వప్నిక సంస్థ చేస్తున్న ఈ కృషికి వ్యక్తిగతంగా నేను ప్రభావితమై.. నా వంతు తోడ్పాటునందిస్తున్నాను. ఆన్‌లైన్‌లో కూడా నా సేవలను కొనసాగిస్తున్నాను. స్వప్నిక సంస్థ నిర్వాహకులు కొన్ని ప్రత్యేక శిబిరాల్లో కేవలం విద్యార్థినులనే కాకుండా వారి తల్లిందద్రులనే కూడా శిబిరానికి వచ్చేలా చేసి.. వారికి కూడా తమ పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. స్వప్నిక సంస్థ తన సేవలను మరింత విస్తరించాలని కోరుకుంటున్నా...

**-డాక్టర్ సుష్మ, కిమ్స్ ఆన్‌కాలజీ విభాగం వైద్యురాలు**

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత పెంపొందించుకోవాలి

**సీఎం కేసీఆర్ గురువు మృత్యుంజయ శర్మ**



కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయంలో పూజలు చేస్తున్న మృత్యుంజయ శర్మ

**చంపాపేట:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని, అప్పుడే అనుకున్నది సాధించగలుగుతారని ప్రముఖ అర్చకులు, సీఎం కేసీఆర్ గురువు మృత్యుంజయశర్మ అన్నారు. సోమవారం ఆయన కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయంలో స్వామివారికి సువర్ణపుష్పార్చన, వెండి ఆకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అధ్యాత్మికతను పెంపొందించుకొని ప్రశాంతతో ఒత్తిడి లేని జీవనం కొనసాగించుకోవాలని ఆకాంక్షించారు.అంతకు ముందు ఆలయ అర్చకులు, సిబ్బంది మృత్యుంజయ శర్మకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కుర్మేటి అంబాప్రసాద్, సంతోష్‌కుమార్, ఆలయ అధికారులు రాంబాబు, శ్రీనివాస్‌రావు, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు. కాగా, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయానికి భక్తులు ఉదయం నుంచే పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు చేశారు.



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సీ లక్ష్మారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానిస్తున్న తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పుట్లా శ్రీనివాస్, సెక్రెటరీ జనరల్ డాక్టర్ రవిశంకర్, డాక్టర్ వీరేశం, డాక్టర్ యాకేందర్‌రెడ్డి, డాక్టర్ మోహన్‌గుప్తా, డాక్టర్ సత్యనారాయణ తదితరులు -సుల్తాన్‌బజార్



ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీలో క్యాలెండర్, డైరీలను వీసీ ప్రొఫెసర్ సురేశ్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో ఇఫ్లూ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్లూ ప్రొఫెసర్ వీసీ ప్రొఫెసర్ అలీరాజముస్వీ, రిజిస్ట్రార్ చంద్రశేఖర్ పొద్దార్, ప్రొఫెసర్ సుజాత ముఖిరి తదితరులు పాల్గొన్నారు. -ఉస్మానియా యూనివర్సిటీ




సిరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెయింటింగ్ సిల్వర్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకొని సోమవారం సిరి ఫెస్ట్-2017 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి జేఎన్ఏఎఫ్ఏయూ అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రముఖ శిల్పి కామ కాంతారెడ్డిపి గురుబ్రహ్మ అవార్డు అందజేసి సత్కరించారు. కళాకారుల చేతుల నుంచి జాలువారే ప్రతి చిత్రం సమాజానికి ఓ సందేశాన్నిస్తుందన్నారు.
-బేగంబజార్



తిరుపతిలో సోమవారం టీటీడీ అన్నదానం ట్రస్టుకు పది లక్షల విరాళాన్ని సూపరింటెండెంట్ రాజశేఖర్‌కు అందజేస్తున్న పీపీ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ పన్నాల పర్వతాల్‌రెడ్డి, రేణుక

# నుమాయిష్..షూరూ

- సందర్శకులకు ఫ్రీ వైఫై
- ఉచితంగా తాగునీరు
- సే నో టూ ప్లాస్టిక్ బ్యాగ్స్
- అందుబాటులోకి బయో డిగ్రేడబుల్ కవర్లు

**సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ :** జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు నాంపల్లి ఎగ్జి బిషన్ గ్రౌండ్స్ వేదికగా జరిగే 78వ నుమాయిష్ నూతన ఏడాది తొలి రోజైన సోమవారం ఘనంగా ప్రారంభమయ్యింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు మహమూద్ అలీ, కడి యం శ్రీహరి, ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యి ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. తొలిరోజు కావడంతో.. ఎగ్జిబిషన్ మైదానంలో అంతా సందడి వాతావరణం నెలకొంది. స్టాళ్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు కాకపోయినా.. విక్రయాలు అప్పుడే ప్రారంభమయ్యాయి. సందర్శకుల రాక ప్రా రంభం కావడంతో ఎగ్జిబిషన్ మైదానంలో జన సందోహం కనిపించింది. మొత్తంగా 2600 స్టాళ్లను ఏర్పాటు చేయగా, దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు 46 రోజుల పాటు విక్రయాలు సాగించనున్నారు. ఎగ్జిబిషన్ సందర్భంగా సందర్శకుల సౌకర్యార్థం ఫ్రీ వైఫై సౌకర్యాన్ని కల్పించారు. పరిమిత సమయం పాటు ఉచితంగా ఇంటర్నెట్‌ను వాడుకునే అవకాశముండగా, తర్వాత మొబైల్ కంపెనీల టారిఫ్‌ను బట్టి ధరలను చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) సహకారంతో సందర్శ కులకు ఉచితంగా మంచినీటిని అందించబోతున్నారు. దీని కోసం ఐఐసీటీ ఎగ్జిబిషన్ మైదానంలో 5 వాటర్ కియోస్క్‌లను ఏర్పాటు చేయనుంది. ఇక్కడ ప్యూరిఫై చేసిన తాగునీటిని సందర్శకుల కోసం ఉచితంగా అందించనున్నారు. దీంతో పాటు స్టాళ్లల్లో విక్రయాలు సాగించే వాటర్ బాటిళ్ల ధరలను నియంత్రించారు. లీటర్ వాటర్ బాటిల్‌ను రూ. 20లకే ఇవ్వబోతున్నారు. ఇది వరకు ఇష్టారీతిన ధరలను పెట్టి వసూళ్లు చేయడంతో వీటిని కట్టడిచేయాలని భావించిన నిర్వాహకులు స్టాళ్ల నిర్వహకులను ఒప్పించి.. నిర్ణిత ధరకే నీళ్లసీసాను అమ్మకాలు సాగించేలా చర్యలు తీసుకున్నారు. ఇక ఎగ్జిబిషన్ జరిగే 46 రోజుల పాటు స్వచ్ఛ నుమాయిష్ అభియాన్‌ను నిర్వహించ బోతున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు, పారిశుధ్య కార్మికుల సహకారంతో మైదా నాన్ని స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచబోతున్నారు. దీంతో పాటు ఎగ్జిబిషన్‌లో ప్లాస్టిక్ క్యారీ బాగులను నిషేధించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్ సంచులను వినియో గించరాదని షరతు విధించారు. కేవలం బయో డిగ్రేడబుల్ సంచులను మాత్రమే వినియోగించాలని స్టాళ్ల నిర్వహకులకు సూచించారు.



రైలులో ప్రయాణిస్తున్న మంత్రి ఈటల, తదితరులు



ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులతో ఉప ముఖ్యమంత్రులు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్







ప్రఖ్యాత ఫ్యాషన్ ప్రదర్శనలు నిర్వహించే 'ఖ్వాయిష్' స్పెషల్ పొంగల్ ఫెస్టివ్ కలెక్షన్లను నగర ఫ్యాషన్ ప్రియుల కోసం అందుబాటులోకి తేనుంది. ఈ నెల 4వ తేదీ నుండి 6 వరకు హోటల్ తాజ్ కృష్ణాలో జరిగే ఈ ప్రదర్శనలో అత్యుత్తమ డిజైనర్ల చేతుల్లో రూపుదిద్దుకున్న వస్త్రాలను అందుబాటులో ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచంలో ట్రెండ్‌సెట్‌గా నిలిచే విధంగా దేశ నలుమూలలకు చెందిన ప్రఖ్యాత డిజైనర్ల చేతుల్లో రూపుదిద్దుకున్న వస్త్రాలు ఈ ప్రదర్శనలో కొలువుదీరనున్నాయి, ఈ ప్రద్శనలో ఉంచబోతున్న వస్త్రాలను ధరించిన పలువురు మోడళ్ళు అమీర్‌ట్ హోటల్ మారీగోల్డ్‌లో ర్యాంప్‌వాక్ చేశారు. ఆకట్టుకునే రంగులు, డిజైన్లలో ఉన్న ఈ వస్త్రాలు అన్ని వయసుల వారిని ఆకట్టుకుంటాయని నిర్వాహకులు అర్చన దాల్మియా తెలిపారు.

(అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ)





**రవీంద్రభారతి:** రవీంద్రభారతిలో రసమయి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన డా. తిరు మల శ్రీనివాసాచార్యుల 80 వసంతాల మహోత్సవం ఘనంగా జరిగింది. తమిళనాడు పూర్వ గవర్నర్ డా.కొణిజేటి రోశయ్య, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కె. వి.రమణాచారి, రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షులు డా.నందిని సిధారెడ్డి తదితరులు పాల్గొని డా.తిరుమల శ్రీనివాసాచార్యను ఘనంగా సత్కరించి కనకా భిషేకం చేశారు. దర్శక నిర్మాత నాగబాల సురేష్ కుమార్ డా.తిరుమల శ్రీనివాసాచార్య పై నిర్మించిన లఘు చిత్రం ప్రదర్శించారు.

# ఆహ్వానం పలుకుతున్న రాష్ట్రపతి భవన్

- నేట నుంచి 15 వరకు సందర్శకులకు అనుమతి
- పచ్చదనంతో అలరిస్తున్న వనాలు
- ఆకర్షణగా నక్షత్రవాటిక, హేర్బల్ గార్డెన్స్



రాష్ట్రపతి నిలయం

**కంటోన్మెంట్ (నమస్తే తెలంగాణ) :** సువిశాల స్థలం.. ఆహ్లాదకరమైన వాతావారణం.. పచ్చిక బయళ్లు..అందమైన గోపురాలు.. ఔషధ మొక్కలతో కొలువుదీరిన రాష్ట్రపతిభవన్ సందర్శకులకు ఆహ్వానం పలకనుంది. నేటి నుంచి 15 వరకు గుర్తింపు కార్డు ఉన్న ప్రతి పౌరుడు బొల్లారంలో రాష్ట్రపతి భవన్‌ను సందర్శించి, అందాలను అస్వాదించవచ్చు. పౌరులకు ప్రవేశం ఉచితం. వాటర్ బాటిళ్లు మినహా ఇతర వస్తువులను అనుమతించరు. ఉ..10 గంటల నుంచి సా.. 4 గంటల వరకు సందర్శకులకు అవకాశం కల్పిస్తున్నారు.

**అనావాయితీగా :** రాష్ట్రపతి శీతాకాలం విడిది అనంతరం అనవాయితీగా ఏటా సందర్శకులకు అనుమతిస్తారు. ఇటీవల శీతాకాల విడిది కోసం ఇక్కడికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వచ్చి వెళ్లారు. దీంతో ప్రతి యేడు మాదిరిగానే ఈ సారి కూడా ప్రజల సందర్శనకు అనమతినిచ్చారు.

**భవనం ప్రత్యేకత :** రాష్ట్రపతి నిలయాన్ని 76 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 16 గదులతో నిర్మించారు. దర్బార్ హాలు, డైనింగ్ హాలు, సినిమా హాలు, మార్నింగ్ రూమ్ ఇలా విశాలమైన గదులు ఉన్నాయి. ప్రధాన భవంతికి కొంతదూరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వంటగది నుంచి భవనంలోకి వెళ్లేందుకు సొరంగ మార్గం ఉంది. ఇదే ప్రాంగణంలో సుమారు 150 మంది సిబ్బంది నివాసానికి అనువైన క్వార్టర్స్ అందుబాటులో ఉన్నాయి.

**ఔషధ వనం :** రాష్ట్రపతి భవన్‌లో 2010లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏర్పాటు చేశారు. ఔషధ వనంలో 116 మొక్కలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. ఐదెకరాల విస్తీర్ణంలో ఔషధ గుణాలు ఉన్న 116 రకాల మొక్కలతో ప్రత్యేక హేర్బల్ గార్డెన్‌ను అందంగా తీర్చిదిద్దారు. ఆయుర్వేదం,యూనానితోపాటు ఇతర ఔషధాలకు వినియోగించే మొక్కలను పార్కులో ఏర్పాటు చేశారు. ఇక్కడ నాటిన ప్రతి ఔషధ మొక్కలో ఒక్కో గుణం దాగి ఉంది. శరీర రుగ్మతలను తొలగించేందుకు ఈ మొక్కలు దోహదపడుతాయని చెబుతుంటారు.

**నక్షత్రవాటిక :** రాష్ట్రపతి నిలయంలో నక్షత్ర వాటిక ప్రత్యేక ఆకర్షణగా సందర్శకులను కనువిందు చేయనుంది. 2013 డిసెంబర్‌లో ఈ వాటిక ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మునుపటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రారంభించారు. ఎకరన్నర స్థలంలో వలయాకారంలో చూడముచ్చటగా తీర్చిదిద్దారు. 27 రకాల నక్షత్రాలు, 9 గ్రహాల పేరుతో మొక్కలను ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి నిలయంలో 76 ఎకరాల స్థలంలో పార్కు విస్తరించి ఉంది. సొరంగమార్గంలో ఏర్పాటు చేసిన వంటశాల, ఉద్యాన వనాలు, పండ్ల తోటలు, పురాతన దేవాలయం, తాజాగా ఏర్పాటు చేసిన నక్షత్ర వాటిక చూడ ముచ్చటగా ఉన్నాయి.

**సొరంగ మార్గం :** రాష్ట్రపతి డైనింగ్ రూమ్‌కు భోజనాన్ని తీసుకువెళ్లేందుకు ఉపయోగించే సొరంగ మార్గం మరో ప్రత్యేక ఆకర్షణ. దీని పొడవు 50 మీటర్లు. ఇప్పటికీ ఈ మార్గంలోనే వంటశాల నుంచి రాష్ట్రపతికి భోజనం తీసుకువెళుతుంటారు.

**పూల తోటలు :** రాష్ట్రపతి నిలయంలో పూల తోటలకు ప్రత్యేక స్థానం ఉంది. మొత్తం 17 ఎకరాల్లో 35 రకాల పూల మొక్కలను పెంచుతున్నారు. వీటిలో అరుదైన పూల మొక్కల అందాలు సందర్శకులను అలరిస్తాయి.

**ఊడల ఊయల :** ఈ భవనం వెనకాల కుడివైపు చెట్లకు వేలాడే ఊడలు పిల్లలకు ఉయ్యాలలూగేందుకు అనువుగా ఉంటాయి. గతేడాది మన రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఈ ప్రాంగణంలోనే నక్షత్ర వనాన్ని ప్రారంభించారు.



రాష్ట్రపతి నిలయంలో ఇటీవల ప్రారంభించిన నక్షత్ర వాటిక

# ప్రజలరుణం తీర్చుకోలేనిది : మంత్రి పద్మారావు


మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ,పద్మారావులను సన్మానిస్తున్న దృశ్యం

**మంత్రి పద్మారావు**

**సికింద్రాబాద్/బేగంపేట, జనవరి1 (నమస్తేతెలంగాణ):** సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలు రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిదని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి టి. పద్మారావు అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పలు ప్రాంతాలలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన నివాసంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజలు తనను ఎంతో ఆదరిస్తున్నారని, వారి అనుమతితోనే నేను అసెంబ్లీలో అడుగుపెట్టి మంత్రిగా అయ్యానని అన్నారు. బతికి ఉన్నంత కాలం వారికి సేవలు చేసినా వారిరుణం తీర్చుకోలేనిదన్నారు. సికింద్రాబాద్ ప్రజలు ఎదుర్కొంటున్నసమస్యలు పరిష్కరించేందుకు తాను నిత్యం కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుతం కార్పొరేటర్లు ప్రజలకు చేరువగా ఉంటున్నానని అన్నారు. కార్పొరేటర్‌లు ప్రజల సమస్యలు పరిష్కరించని పక్షంలో ప్రజలు తనను నేరుగా సంప్రదించాలని కోరారు. అధికారులు, నాయకుల వల్ల ఇబ్బందులు ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే చర్యలు తీసుకుంటానని అన్నారు. సికింద్రాబాద్ ప్రజల క్షేమానికి కృషి చేయడమే తన ఏకైక లక్ష్యమని మంత్రి పద్మారావు పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో సికింద్రాబాద్ ప్రజలు సుఖః సంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ పాల్గొన్నారు.

**సీతాఫల్‌మండి కార్యాలయంలో...**

సీతాఫల్‌మండిలోని మంత్రి పద్మారావు కార్యాలయంలో సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ నూతన సంవత్సరం సందర్భంగా కెక్‌కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరాటేరాజు, మల్లూరి అనిల్‌కుమార్, కుమార్, మణి మంజరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పద్మారావు

**క్యాలెండర్లు ఆవిష్కరించిన మంత్రులు...**

మధురానగర్ కాలనిలోని బంగారు మైసమ్మ ఆలయం చైర్మన్ గుర్రం పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటైన క్యాలెండర్‌ను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి టి. పద్మారావు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు విడివిడిగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శైలేందర్, బాబురావు, మహేష్‌నాయుడు, బాల్‌రాజ్ యాదవ్, కృష్ణముదిరాజ్, సునీల్, శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌సాగర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పాలస్వప్నగౌడ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్సిగుట్టలో జరిగిన ఈ వేడుకల్లో బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ ధనంజన గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేవలం మహిళా నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమం హట్టహాసంగా జరిగింది. కొత్త సంవత్సరం సందర్భంగా కేక్‌కట్‌చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమలత, సుజాత, మంజులత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


రెయిన్‌బో హోంలో చిన్నారులతో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న నాయకులు


రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు. -సీతాఫల్‌మండి

ఘనంగా దూదిమెట్ల

## బాలరాజు జన్మదినం


కేక్ కట్ చేస్తున్న విద్యార్థి నాయకులు

**ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 1:** టీఎస్ జేఏసీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ జన్మదినం సందర్భంగా విద్యార్థి నేతల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తున్న బాలరాజు ఇలాంటి పుట్టినరోజులను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేఏసీ, బీసీ జేఏసీ, టీఆర్ఎస్వీ నాయకులు నెల్లిబండ శివ, వీరస్వామి, నరేందర్‌రెడ్డి, మధు, రాజేశ్, గిరి, శంకర్, నాగరాజు, శ్రీధర్‌గౌడ్, నవీన్‌నాయక్, సతీశ్, నవీన్‌రెడ్డి, విష్ణు పాల్గొన్నారు.

# వైభవంగా న్యూ ఇయర్ వేడుకలు

**కేరింతలతో 2018 సంవత్సరానికి స్వాగతం-భక్తులతో సందడిగా దేవాలయాలు**

**డ్రంకన్ డ్రైవ్‌లో పోలీసులకు చిక్కిన 36 మంది మద్యం బాబులు**


సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో భక్తుల రద్దీ

**బేగంపేట జనవరి 1:** లష్కర్‌లో న్యూ ఇయర్ వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి...కేరింతలు తుళ్ళింతలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. అర్ధరాత్రి 12 గంటలకు యువత జోరుగా...హుషారుగా కొత్త సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. యువతియువకులు, చిన్నా పెద్దా అనే తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరూ కేరింతలు కొడుతూ విష్‌యూ ఏ హ్యాపి న్యూయర్ అంటూ నినాదాలు చేశారు. రాంగోపాల్‌పేట, బేగంపేట డివిజన్‌లలోని కాలనీలు, బస్తీలు రాత్రి కేక్‌లు కట్‌చేసి నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే బేగంపేటలోని వివిధ పబ్‌లు రెస్టారెంట్‌లలో యువత కేరింతలు కోడుతూ న్యూ ఇయర్ సెలబ్రెషన్స్ జరుపుకున్నారు. కాలనీలలో,బస్తీలలో భవనాలపై టెంట్‌లు వేసుకోని సౌండ్ సిస్టంలు ఏర్పాటు చేసుకోని డ్యాన్స్‌లు చేస్తూ ఉత్సాహంగా గడిపారు. అలాగే వివిధ అపార్ట్‌మెంట్‌లు, బస్తీలలో అసోసియేషన్‌లు ఆధ్వర్యంలో ఇంటిల్లి పాది కుటుంబ సభ్యులు సైతం పాత సంవత్సరంకు వీడ్కోలు తెలిపి న్యూఇయర్‌కు స్వాగతం పలికారు. ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసి మద్యం సేవించి ప్రమాదకర స్థాయిలో ఉన్న వారి వాహనాలను స్వాధీనం చేసుకోని కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో బేగంపేట పోలీసులు 36 మందిని డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుకున్నారు. సోమవారం కౌన్సిలింగ్ చేసి కోర్టుకు తరలించారు.

**మొదటి రోజు దేవాలయాల్లో భక్తుల రద్దీ**

నూతన సంవత్సరం మొదటి రోజు కావడంతో సోమవారం దేవాలయాలన్ని భక్తులతో రద్దీగా మారాయి. ఉదయం నుండే భక్తులు ఆలయాలకు చేరుకోని స్వామివారిని,అమ్మవారిని దర్శించుకున్నారు. నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకోని కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతో ఉండాలని కోరుకున్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల సంబురాలు


దివ్యాంగులకు కర్రలను అందజేస్తున్న కార్పొరేటర్ సరస్వతి

**తార్నాక,జనవరి1:** ప్రపంచ వికలాంగుల దినోత్సవ సంబురాలు లాలాపేట ఇందిరానగర్‌లో జరిగాయి.సికింద్రాబాద్ నియోజకవర్గ దివ్యాంగుల సోషల్ వెల్ఫేర్ సమితి అసోసియేషన్ అధ్యక్షురాలు బిట్ల సుభద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ సరస్వతి హాజరయ్యారు.తార్నాక డివిజన్‌లో కట్టే డబుల్ బెడ్ రూం ఇండ్లు మొదటగా నిరుపేదలైన దివ్యాంగులకు ఇవ్వాలని ఈసందర్భంగా కార్పొరేటర్‌ను సుభద్ర కోరారు.కార్పొరేటర్ మాట్లాడుతూ దివ్యాంగులకు అన్ని విధాల సహాయం అందించడానికి ముందు ఉంటామన్నారు.కార్యక్రమంలో నాయకులు గణేశ్‌ముదిరాజ్,శైలజ,శోభన్‌బాబులతో పాటు కమిటీ సభ్యులు రాజేందర్,వినోద,రఘు,సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.


విశ్వ క్రాంతి సంక్షేమ సంఘం 2018 క్యాలెండర్‌ను నాయకులు సోమవారం ఆవిష్కరించారు.అడ్డగుట్ట డివిజన్‌లోని ముత్యాలమ్మ గుడి వద్ద ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.కార్యక్రమంలో అధ్యక్షుడు రుద్రోజు.శివలింగంచారి,కార్యవర్గ సభ్యులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.-అడ్డగుట్ట

## బీజేపీది మోసపూరిత వైఖరి...ఎంఎస్ఎఫ్


ఎంఎస్ఎఫ్ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఆ సంఘం నాయకులు

**అడ్డగుట్ట,జనవరి1:** ఎస్ వర్గీకరణ విషయంలో బీజేపీ మోసపూరిత వైఖరిని అవలంభిస్తూ మాదిగ,ఉపకులాలను మోసం చేస్తుందని ఎంఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జి కొంగరి శంకర్ మాదిగ అన్నారు.సోమవారం ఎంఎస్ఎఫ్ గోడ పత్రికను విడుదల చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకపోవటం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారని అన్నారు.మెడిసిన్,ఇంజినీరింగ్ సీట్లల్లో మాదిగలకు అన్యాయమే జరుగుతుందన్నారు.ఈపార్లమెంట్ సమావేశాల్లోనైనా బీజేపీ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.6,7,తేదీలలో నాగార్జునసాగర్‌లో జరిగే శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలోయాదగిరి,దశరథ్,మల్లేశ్,ఎంఎస్ఎఫ్ నాయకులు పవన్,శ్రీధర్,అభిషేక్,శ్రీకాంత్ పాల్గొన్నారు.


వారాసిగూడ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ క్యాలెండర్,డైరీలను ఆవిష్కరిస్తున్న దృశ్యం-సీతాఫల్‌మండి

# కంటోన్మెంట్

ntnews.com nthyd.com

## గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు



గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న కౌన్సిల్ అధ్యక్షుడు ఎన్ కిరణ్‌కుమార్ ముదిరాజ్ తదితరులు


**బొల్లారం, జనవరి 1:** ప్రపంచంలోని నగరాలకు ఆదర్శంగా నిలుస్తున్న హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల సాంస్కృతిక సాంప్రదాయాలు శాంతియుత వాతావరణం మనందరికి గర్వకారణమని గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ అన్నారు. సోమవారం సికింద్రాబాద్ మరియు కంటోన్మెంట్ తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎన్ కిరణ్‌కుమార్ ముదిరాజ్ సోమవారం రాజ్‌భవన్‌లోని గవర్నర్ నివాసంలో గవర్నర్ దంపతులకు నూతన సంవత్సర సందర్భంగా పుష్పగుచ్ఛములతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్, ప్రముఖ కవి గాయక్వాడ్,అశోక్, డిల్లీ శివకుమార్, మారెల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు చామకూర మల్లారెడ్డి కలిసి పూలబోకేను అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు.
- కంటోన్మెంటట్, నమస్తే తెలంగాణ



నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ప్రజ్ఞ ప్రయాస ప్రశంస పౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రెజిమెంటల్‌బజార్‌లోని మధర్‌థెరిస్సా విగ్రహం వద్ద అనాథలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపాలపురం ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ ముఖ్యఅతిథిగా హజరై అనాథలకు దుప్పెట్లను పంపిణీ చేశారు. -మారేడ్‌పల్లి



రెజిమెంటల్‌బజార్‌లోని శ్రీ పాండు రంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మహదేసిక జీయర్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలక మండలి సభ్యులు చైర్మన్ దాసరి కర్ణకుమార్, ఈఓ సురేందర్, పాలక మండలి సభ్యులు రఘు, పద్మజ, చిత్రలేఖ తదితరులు పాల్గొన్నారు. – **మారేడ్‌పల్లి, జనవరి 1**

# మిన్నంటిన న్యూఇయర్ సంబురాలు

- మంత్రి పద్మారావుకు శుభాకాంక్షలు టీతెలిపిన ఆర్ఎస్ నాయకులు



కంటోన్మెంట్ : మంత్రి పద్మారావును కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న బోర్డుసభ్యులు

కంటోన్మెంట్, నమస్తే తెలంగాణ/ మారేడ్‌పల్లి/ **బొల్లారం :** కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కంటోన్మెంట్‌లో వేడుకలు ఘనంగానే జరిగాయి. గడిచిన కాలాకి గుడ్‌బై చెబుతూ.. నయాసాల్‌ను ఆహ్వానించి ఆనందాన్ని పంచుకున్నారు. అనేక చోట్ల బాణా సంచాలు పేల్చుతూ, పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా ఆదివారం రాత్రంతా న్యూ ఇయర్ పార్టీలతో ఎంజాయ్ చేసిన యువత సోమవారం ప్రార్థనాలయాల ముందు క్యూ కట్టింది.

**మంత్రి పద్మారావుకు శుభాకాంక్షలు..**

రాష్ట్ర అబ్కారి, యువజన క్రీడలశాఖ మంత్రి తీగుళ్ల పద్మారావును సోమవారం సికింద్రాబాద్ టక్కరిబస్తీలోని తన కార్యాలయంలో కంటోన్మెంట్ బోర్డు పాలక మండలి సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, బోర్డు సభ్యులు కె.పాండుయాదవ్, లోక్‌నాథం, మాజీ సభ్యుడు పి.వెంకట్రావ్‌లు మంత్రికి పూలబోకే,మిఠాయిలను అందజేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, శ్రీనివాస్, అజయ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**కార్ఖానాలో..** కార్ఖానాలోని ఎమ్మెల్యే సాయన్న క్యాంప్ కార్యాలయంలో నయాసాల్ వేడుకలు జోరుగా సాగాయి. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే సాయన్నకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో కార్యాలయం వద్ద సందడి నెలకొంది.కార్యక్రమంలో సికింద్రాబాద్ గణపతి ఆలయ చైర్మన్ పిట్ల నాగేష్‌ముదిరాజ్,నాయకులు సంతోష్,నరేష్,సాయిప్రసాద్, అజయ్, దేశ్‌పాల్, వెంకటేష్,వినోద్, రాంమోహన్ పాల్గొన్నారు.

**మారేడ్‌పల్లి :** మారేడ్‌పల్లిలోని మంచి కళలు ఫౌండేషన్‌లో గాంధీ వైద్యులు చిన్నారుల మధ్యన నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. గాంధీ ఆసుపత్రి గైనిక్ విభాగం ప్రొఫెషర్ డాక్టర్ శ్రావంతి, పలువురు వైద్యులు చిన్నారుల మధ్యన న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు కావాల్సిన అన్ని వస్తువులు సమకూర్చి కొత్త సంవత్సరం వేడకలు ఘనంగా జరుపుకున్నామని గాంధీ ఆసుపత్రి గైనిక్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ శ్రావంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచి కళలు పౌండేషన్ ప్రతినిధి రమేష్, డాక్టర్లు రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కార్ఖానాలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సాయన్న



న్యూ ఇయర్ వేడుకల్లో విద్యార్థులతో గాంధీ దవాఖాన వైద్యులు



మారేడ్‌పల్లి : మహెంద్రాహిల్స్‌లో న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేస్తున్న కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యాక్షుడు రామకృష్ణ, బోర్డు సభ్యుడు పాండుయాదవ్, లోకనాథం, మాజీ సభ్యులు వెంకట్‌రావు, ప్రభాకర్



బొల్లారం : నూతన సంవత్సరం సందర్భంగా స్వయం కృషి మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్న టీఆర్ఎస్ నాయకుడు రవీందర్ గుప్తా

## ఎస్ఐ ఆర్. కృష్ణారావుకు సేవ పతకం



ఆర్.కృష్ణారావు

**మారేడ్‌పల్లి, జనవరి 1:** సికింద్రాబాద్ రైల్వే జీఆర్పీ పోలీసు స్టేషన్‌లో స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐగా పని చేస్తున్న ఆర్. కృష్ణారావుకు సేవ పతకం ప్రకటించింది. నేరాల నియంత్రణలో, పలు కేసుల్లో నింధితులను పట్టుకోవడంతో పాటు.. 26 సంవత్సరాల పాటు ఏలాంటి రిమార్కు లేకుండా పని చేసినందుకు ప్రభుత్వం గుర్తించి సేవ పతకం అందజేసింది. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణారావు మాట్లాడుతూ..పోలీసు శాఖలో తన సేవలను గుర్తించిన ప్రభుత్వం సేవ పతకం అందజేయడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు.

## అంబర్‌పేట పీటీసీ ఇన్‌స్పెక్టర్‌గా నాగేశ్వర్‌రెడ్డికి పదోన్నతి



పదోన్నతి పోందిన సి. నాగేశ్వర్‌రెడ్డి

**మారేడ్‌పల్లి, జనవరి 1:** సికింద్రాబాద్ రైల్వే జీఆర్పీలో ఎస్‌గా పని చేసిన సి. నాగేశ్వర్‌రెడ్డికి ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది. 2007 బాచ్‌కు చెందిన ఎస్ఐలకు ఇటివల ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతులు కల్పించిన నేపథ్యంలో నాగేశ్వర్‌రెడ్డికి అంబర్‌పేట పీటీసీ ఇన్‌స్పెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సోమవారం నాగేశ్వర్‌రెడ్డిని సికింద్రాబాద్ రైల్వే పోలీసు సిబ్బంది, అధికారులు ఘనంగా సత్కరించారు. 2007 బ్యాచ్‌కు చెందిన నాగేశ్వర్‌రెడ్డి సైబరాబాద్ పరిధిలోని మల్కాజ్‌గిరి, బాలానగర్, శంషాబాద్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్లలో ఎస్ఐగా పని చేశారు.

## లష్కర్‌లో డ్రంకెన్ డ్రైవ్‌లో 184 మందిపై కేసులు

**కంటోన్మెంట్, జనవరి 1 (నమస్తే తెలంగాణ):** నూతన సంవత్సరం వేడుకల్లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు చేపట్టిన చర్యలు ఫలించాయి. ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా లష్కర్‌వాసులు నయాసాల్ జోష్‌ను అస్వాదించారు. సికింద్రాబాద్‌లో ట్రాఫిక్, శాంతి భద్రతల పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. సున్నితమైన ప్రదేశాల్లో ప్రత్యేక పోలీస్ బలగాలను మఫ్టీలో పహరా కాశాయి. మద్యం తాగి వాహనం నడిపితే శిక్షలు తప్పవంటూ ట్రాఫిక్ పోలీసులు చేసిన హెచ్చరికలతో మందుబాబులు ప్రత్యామ్నాయాల వైపు మొగ్గచూపారు.ఈవెంట్ మేనేజ్‌మెంట్స్, పబ్‌లు, క్లబ్‌ల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్త తీసుకున్నారు. పార్టీలకు వెళ్లిన మందుబాబులు డ్రైవర్‌లను నియమించుకున్నారు. మరికొందరు క్యాబ్‌ల ద్వారా సురక్షితంగా గమ్యం చేరారు. ఉత్తర మండలంలోని ట్రాఫిక్, లా అండ్ అర్డర్ ఠాణాల ఇన్‌స్పెక్టర్లతో డీసీపీ సుమతి ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఆదివారం రాత్రి 10 గంటల నుంచి సోమవారం తెల్లవారు జాము వరకు తనిఖీలు నిర్వహించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షల సమయంలో వీడియో రికార్డింగ్ చేశారు. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల ద్వారా వాహన సోదాలు జరిపారు. బ్రీత్ ఎనలైజర్ల ద్వారా మోతాదు మించి మద్యం తాగిన 184 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిలో 30 వరక పోర్ వీలర్లు 154 టూ,త్రీ వీలర్లు ఉన్నట్లు నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరమణ వెల్లడించారు. వాహనాలను సీజ్ చేసి ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు.గురువారం రోజున మందుబాబులను సికింద్రాబాద్ న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు ఓ పోలీస్ అధికారి తెలిపారు. ఉత్సవాల్లో ఆకతాయిల చేష్టలకు చెక్‌పెట్టేందుకు షీ టీమ్స్ రంగంలోకి దిగాయి. మఫ్టీలో ఉంటూ.. పోకిరీలపై నిఘా ఉంచాయి. పలువురిని ఆదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు.

మంత్రి తలసాని చొరవ...

# సామాన్యులకు అందుబాటులోకి...

## బల్కంపేట ఎల్లమ్మ వసతి కాంప్లెక్స్ గదుల అద్దెలు



బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి వసతి గృహాల సముదాయం

**అమీర్‌పేట్, జనవరి 1 (నమస్తే తెలంగాణ):** బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి దేవాలయ వసతి కాంప్లెక్స్‌లోని గదుల అద్దెలు సామాన్యులకు ఎంత మాత్రం అందుబాటులో లేకుండా పోయాయనే విమర్శలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కొద్ది నెలల క్రితం కొలువుదీరిన పాలక మండలి ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించి మంత్రి తలసాని దృష్టికి తీసుకువెళ్లాయి. ఈ విషయాన్ని పై అధికారులు నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం అవుతున్న పరిస్థితుల్లో దేవాలయ పాలక మండలి సభ్యులు అనేక పర్యాయాలు మంత్రి తలసాని ద్వారా దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో ఎట్టకేలకు ధరలు తగ్గించేందుకు అనుమతిస్తూ దేవాలయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన ధరలు జనవరి 1నుండి అమలులోకి వచ్చాయి. ఈ విషయాన్ని దేవాలయ పాలక మండలి సభ్యులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. దేవాలయ పాలక మండలి అనేక పర్యాయాలు ఈ విషయంలో మంత్రి తలసానిని కలిసి గదుల ధరలు తగ్గించే విషయాలను ప్రస్తావించినందు వల్లే ఉన్నతాధికారులు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా గదుల ధరలను తగ్గించేందుకు ఉత్తర్వులు ఇచ్చారని పాలక మండలి సభ్యులు అశోక్‌యాదవ్ చెబుతున్నారు. అధిక రేట్లు చెల్లించలేక సాధశారణ రోజుల్లో కూడా భక్తులు ఈ గదులను తీసుకోలేని పరిస్థితులు తలెత్తాయని, అందుకే ధరలు తగ్గించేలా పాలక మండలి సభ్యులంతా కలిసి మంత్రి దృష్టికి అభ్యర్థనలు తీసుకువెళ్లడం జరిగిందని చెప్పారు.

**తగ్గిన ధరలు ...**

వసతి కాంప్లెక్స్‌లో ఉన్న గదులను అంతస్తుల ఆధారంగా మూడు క్యాటగిరీలుగా విభజించారు. వీటిలో రూ.500, రూ.800, రూ.1500లుగా గత అయిదు సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. అయితే ఆలయ పాలక మండలి సాధారణ భక్తులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కనీసం 30శాతం కంటే కొంత ఎక్కువగా తగ్గించేలా నిర్ణయం తీసుకుని.. అనుమతుల కోసం దేవాదాయ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపగా.. ఇటీవలే ధరల తగ్గుదలను అనుమతిస్తూ ఉత్తర్వులు దేవాలయానికి అందాయి. వీటిలో రూ. 500లను 300లకు, రూ. 800లను 500లకు, రూ. 1500లను 1200లకు తగ్గిస్తూ అందిన ఉత్తర్వుల మేరకు గదుల ధరలను తగ్గించారు. తగ్గిన ధరలు జనవరి 1 నుండి అందుబాటులోకి వచ్చాయని దేవాలయ అధికారులు చెబుతున్నారు.

**మంత్రి తలసాని చొరవతోనే సాధ్యమైంది...**

మంత్రి తలసాని కృషితో ఎట్టకేలకు వసతి గదుల ధరలు అందుబాటులోకి వచ్చాయి. భక్తులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. తగ్గిన గదుల ధరల నేపథ్యంలో ఫుట్‌పాత్‌లపై వంటలు చేసుకునే వారు వసతి గదులను తీసుకునే విషయంలో ఆలోచించాలని దేవాలయ ఈవో ఎం.విశర్మ, పాలక మండలి చైర్మన్ కొత్తపల్లి సాయిగౌడ్, సభ్యులు బొడ్డు శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌యాదవ్, హనుమంతరావు, నారాయణరాజు, మోత్కుపల్లి రమేష్, ఉమానాథ్‌గౌడ్, శంఖుచారిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ఈవో శర్మ మాట్లాడుతూ దేవాలయ వసతి గృహాల్లో భక్తులకు దేవాలయం నిర్ధేశించిన రేట్ల మేరకే గదుల్లోని ఇతర సదుపాయాలను కల్పించేలా కాంట్రాక్టర్‌కు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా దేవాలయ భక్తుల కోసం చేపడుతున్న పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు కూడా త్వరితగతిన చేపట్టేలా మంత్రి తలసాని ఇప్పటికే సమీక్షలు చేశారన్నారు. 2018లో ఎల్లమ్మ దేవాలయం మరింత పురోగమించే దిశగా పాలక మండలి, ఆలయ సిబ్బంది అధికారులు అంతా కలిసి పని చేయాలన్నారు.



రాష్ట్ర పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం నాయకులు కె. గోవింద్‌రావు ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలుసుకుని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం. ఈ సందర్భంగా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రసాదాన్ని సీఎంకు అందజేశారు. -అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ



ఇటీవల తన గుండె ఆపరేషన్‌కు పెద్దమొత్తంలో వ్యక్తిగత సహాయం చేయడమే కాకుండా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరు కావడంలో చేయూతనందించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు బీకేగూడ ఎస్ఆర్‌నగర్‌కు చెందిన కూతురు నర్సింహ. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆయనను శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. కార్పొరేటర్ శేషుకుమారితో కలిసి వెళ్లి మంత్రి తలసానిని కలిశారు. -అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ



సరోజినీదేవి కంటి దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రి తలసానిని శాలువతో సత్కరించి.. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



సనత్‌నగర్ కార్పొరేటర్ కోలన్ లక్ష్మీరెడ్డి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టీఆర్ఎస్ నాయకులు కోలన్ బాల్‌రెడ్డి, ఝాన్సీరాణి, ఖలీల్‌బేగ్ తదితరులున్నారు. -అమీర్‌పేట్, నమస్తే తెలంగాణ

## లహరీ గ్రీన్ పార్క్ వెంచర్ క్రమబద్ధీకరణలో జాప్యం

### సర్కారు స్పందించాలని ప్లాట్ యజమానుల వినతి



సమావేశంలో మాట్లాడుతున్న లహరీ గ్రీన్ పార్క్ వెంచర్ ప్లాట్ యజమానులు

**బన్సీలాల్‌పేట్, జనవరి 1 :** లహరీ గ్రీన్ పార్క్ వెంచర్ ప్లాట్ యజమానులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఆన్‌లైన్‌లో అనుమతుల కోసం హెచ్‌ఎండీఏ ద్వారా జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని బాధితులు కోరారు. సోమవారం పద్మారావునగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఎన్నారై రమ్య, దీపా వల్లభనేని, రామన్ గౌడ్, సుబ్రత పాండే, విఠల్ రెడ్డి తదితర పలువురు రిటైర్డ్ ప్రభుత్వ అధికారులు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో అద్భుతంగా పనిచేస్తున్నదని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాల్సిన హెచ్‌ఎండీఏలోని కొందరు అధికారుల నిర్లక్ష్యంగా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి 500 మంది ప్లాట్ల కొనుగోలు దారుల సమస్యలను పరిష్కరించి, వెంటనే తమ వెంచర్‌ను రెగ్యురైజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



మంత్రి తలసానిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బన్సీలాల్‌పేట్ డివిజన్ టిఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ -బన్సీలాల్‌పేట్

## 'సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి'

**కాచిగూడ,జనవరి 1:** పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త తమవంతు బాధ్యతగా పాటుపడాలని మాజీ కేంద్ర మంత్రి,ఎంపీ బండారు దత్తాత్రేయ అన్నారు. కాచిగూడ డివిజన్‌లోని గుజరాతి భవన్‌లో పార్టీ సంస్థగత విషయలపై సోమవారం నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారు దత్తాత్రేయ హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు జి.కిషన్‌రెడ్డి,చింతల రాంచందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలోపేతం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు రాంచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు ఇంద్రసేనరెడ్డి, బద్దం బాల్‌రెడ్డి, కేంద్ర బాల కార్మిక సలహా మండలి వైస్ చైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, గ్రేటర్ ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, దిలిప్‌కుమార్, ఎక్కాల నందు, ఉమాదేవి, గౌతమ్‌జీ, రాజశేఖర్, రామన్‌గౌడ్, జితేంద్రా, టి.నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌ముదిరాజ్, సల్లా నరేందర్, అజయ్‌కుమార్, బండారు సంతోష్‌కుమార్, అరవింద్, కృష్ణకుమార్, క్షీర్‌సాగర్, సుభాష్‌పటేల్, భీంరాజ్ పాల్గొన్నారు.

## రాంనగర్ రామాలయం ఈఓగా నర్సింహులు

**ముషీరాబాద్, జనవరి1(నమస్తే తెలంగాణ):** అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ రామాలయం కార్యనిర్వాహణాధికారిగా(ఈఓ) నర్సింహులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సికింద్రాబాద్ నామాలగుండు వీరాంజనేయ స్వామి దేవాలయ ఈఓగా పనిచేసిన ఆయన రామాలయం ఈఓగా బదిలీపై వచ్చారు. కాగా రామాలయానికి దేవాదాయ శాఖ ఇప్పటి వరకు ఈఓను నియమించకపోగా తొలిసారి నర్సింహులు ఈఓగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## దోమలగూడలో ఆకాష్ బాయ్స్ హాస్టల్ ప్రారంభం

**కవాడిగూడ, డిసెంబర్ 1:** కవాడిగూడ డివిజన్ పరిధిలోని దోమలగూడ జేకే అపార్ట్‌మెంట్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆకాష్ బాయ్స్ హాస్టల్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్టల్ నిర్వాహకులు నాయినిని ఘనంగా సన్మానించారు.

# ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు



కాలనీవాసులకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతున్న బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ తదితరులు



టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఫైబర్‌టెల్ బీఎన్ రాజుతో కలిసి న్యూ ఇయర్ కేక్‌ను కట్‌చేస్తున్న ఇన్‌స్పెక్టర్లు గంగిరెడ్డి, కాట్న సత్తయ్య

**సైదాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ) :** మలక్‌పేట నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు మిన్నంటాయి. సైదాబాద్, అక్బర్‌బాగ్, ఐఎస్ సదన్ డివిజన్లలో ఆదివారం రాత్రి యువత రోడ్లపైకి వచ్చి కేరింతలు కొడుతూ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువత పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఎంజాయ్ చేశారు. సోమవారం నూతన సంవత్సరం మొదటి రోజున దైవ దర్శనం చేసుకుంటే సకల శుభాలు కలుగుతాయనే విశ్వాసంతో ప్రజలు ఉదయం వేకువజామునుంచే ఆలయాలకు బారులు తీరారు. మలక్‌పేటలోని ఆలయాలు, చర్చిల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు, ప్రార్థనలు చేశారు. అదే విధంగా పలు ప్రాంతాల్లో ఉన్న శివాలయాలు భక్తుల రద్దీతో సందడితో కిటకిటలాడాయి. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేసిన ఇన్‌స్పెక్టర్లు..**

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఫైబర్‌టెల్ బీఎన్ రాజు మలక్‌పేట పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మలక్‌పేట, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్లు గంగిరెడ్డి, కాట్న సత్తయ్యలు న్యూ ఇయర్ వేడుకలను సిబ్బందితో కలిసి కేక్‌లను కట్ చేసి సంబురాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరస్పరం న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అబ్దుల్ సమద్, కార్తీక్, సైఫ్, సికిందర్, మలక్‌పేట పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..**

లక్ష్మీనగర్ కాలనీ పార్క్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూఇయర్ 2018 కేక్‌ను తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ కట్‌చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే వివిధ కాలనీలోని ప్రముఖులకు, కాలనీవాసుకు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనకు రచనలు నిత్యసత్యాలు : రైల్వే జీఎం



'ఆధ్యాత్మిక జీవితానికి సహాయపడే సత్యాలు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దక్షిణ మండల రైల్వే జనరల్ మేనేజర్ వెంకయ్య, రచయిత డాక్టర్ కేఆర్.పద్మారావు తదితరులు

**సైదాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ) :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ కేఆర్. పద్మారావు రచించిన 'ఆధ్యాత్మిక జీవితానికి సహాయపడే సత్యాలు' అనే పుస్తకాన్ని దక్షిణ మండల రైల్వే జనరల్ మేనేజర్ వెంకయ్య ఆవిష్కరించారు. సైదాబాద్‌కాలనీలోని బేతెల్ ప్రార్థనామందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక అంశాలకు సంబంధించిన అనేక విషయాలను పొందుపర్చడం జరిగిందని, భక్తులకు ఎంతోగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. జీవితానికి సంబంధించిన అనేక విషయాలను ఆధ్యాత్మిక చింతతో కలిగే ప్రయోజనాలను తెలుసుకుని పెంపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. పుస్తక రచయిత డాక్టర్ కేఆర్. పద్మారావు మాట్లాడుతూ భక్తిలో ఉన్న ఆధ్యాత్మిక చింతను పెంచడానికి, సందేహాలను అంశాలను నివృత్తి చేయడానికి పుస్తకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. భక్తుల్లో ఆధ్యాత్మిక విషయాలపై, సేవామార్గం అంశాలపై దైవ చింతన పెంచడానికి ఆధ్యాత్మిక జీవితానికి సహాయపడే సత్యాలు దోహదపడనున్నాయన్నారు. 'ఆధ్యాత్మిక జీవితానికి సహాయపడే సత్యాలు' అనే పుస్తకాన్ని తన సతీమణి సౌభాగ్య జ్ఞాపకార్థంగా అంకితమిచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేతెల్ ప్రార్థనా మందిరం ప్రతినిధులు విద్యాధర్‌రావు, చర్చి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శబరి యాత్రకు తరలిన అయ్యప్పలు



**మాదన్నపేట, జనవరి 1 :** మాదన్నపేట సాయిలాల్ తోట శ్రీబాలజీ శివ కేశవ ఆలయం నుంచి అయ్యప్ప స్వాములు 41 వరోజుల దీక్షలు పూర్తి చేసుకొని ఇరుముడి కట్టుకొని స్వామి దర్శనార్థం బయలుదేరారు. యాదయ్య గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజా కార్యక్రమం జరిగింది. పడిపూజా కార్యక్రమంలో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకం, నైవేధ్య సేవ, గణపతి, కుమారస్వామిల ప్రత్యేక పూజలు, భజన పాటలతో ఘనంగా నిర్వహించారు. భజన కీర్తనలు పలువురిని విశేషంగా ఆకర్షించాయి. అనంతరం భక్తులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరణ్ స్వామి, క్రాంతి స్వామి, సంతోష్ స్వామి ,ప్రమోద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇరుముడిలతో బయలుదేరిన అయ్యప్పస్వాములు

## తాగిన మైకంలో కత్తులతో దాడి

- నిందితుల రిమాండ్

**మలక్‌పేట, జనవరి 1 :** పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని తాగిన మైకంలో తండ్రి, కొడుకుపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని మలక్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్‌ఐ తులసయ్య కథనం ప్రకారం.. గడ్డిఅన్నారం హరిజన బస్తీకి చెందిన రత్నం వెంకటేష్ (45)కుమారుడు రత్నం శివప్రసాద్ వృత్తిరీత్యా పెయింటర్. ఇంటి ఎదురుగా ఉండే చిత్రం సురేష్‌కుమార్, చిత్రం రంజిత్‌కుమార్‌లతో గడ్రంపల్లిలో ఉన్న వ్యవసాయ భూమి విషయంలో రత్నం వెంకటేష్(45)తో చాలా సంవత్సరాలుగా గొడవలు జరుగుతున్నాయి. వాటిని మనసులో పెట్టుకున్న సురేష్‌కుమార్, చిత్రం రంజిత్‌కుమార్‌లు రత్నం వెంకటేష్‌ను హతమార్చేందుకు యత్నిస్తున్నారు. ఆదివారం జనవరి ఫస్ట్ సందర్భంగా అర్ధరాత్రి 1.30-2.00 గంటల ప్రాంతంలో చిత్తుగా తాగివచ్చిన ఇద్దరు రత్నం శివప్రసాద్, రత్నం వెంకటేష్, వారి కుటుంబ సభ్యులతో గొడవపడి రత్నం వెంకటేష్‌ను పొట్టలో పొడిచారు. అడ్డుకోబోయిన శివప్రసాద్‌ను, అతని స్నేహితుడైన రవిని కూడా గాయపరిచారు. తీవ్రంగా గాయపడిన వెంకటేష్‌ను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించిన శివప్రసాద్ జరిగిన పోలీసులు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించారు.

## మద్యం సేవించి ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఢీ కొట్టిన వాహన చోదకుడి అరెస్ట్

**మలక్‌పేట, జనవరి 1 :** మద్యం సేవించి వాహనం నడుపుతుండగా ఆపేందుకు యత్నించిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టిన వ్యక్తిని మలక్‌పేట పోలీసులు అరెస్ట్‌చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జనవరి 1ని పురస్కరించుకొని మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు దిల్‌సుఖ్‌నగర్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్ ఎస్‌ఐ సైదులు సిబ్బందితో కలిసి దిల్‌సుఖ్‌నగర్‌లోని ఎంఆర్‌ఎర్ బార్‌వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, మద్యం సేవించి పల్సర్ బైక్ (టీఎస్ 07, ఎఫ్‌టీ 6175)పై ఎదురుగా వేగంగా వస్తున్న వ్యక్తి జి.సాంవబశివరావును ఆపేందుకు యత్నించగా జి.భాస్కర్ అనే కానిస్టేబుల్ బలంగా ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో భాస్కర్ చాతి, తల, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. ఎస్‌ఐ సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ తులసయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 126 మందిపై కేసులు

**మలక్‌పేట, జనవరి 1 :** జనవరి ఒకటి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం అర్ధరాత్రి మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన డ్రంకెన్‌డ్రైవ్‌లో భారీగా కేసులు నమోదయ్యాయి. మలక్‌పేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచోట్ల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో గతేడాదికన్నా ఈసారి ఎక్కువ కేసులు నమోదయ్యాయి. మూసారాంబాగ్ బ్రిడ్జి, గడ్డిఅన్నారం కల్లు కాంపౌండ్, దిల్‌సుఖ్‌నగర్‌లోని ఎంఆర్‌ఆర్ బార్‌వద్ద నిర్వహించిన డీడీ డ్రైవ్‌లో 126 కేసులు నమోదయ్యాయని మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకట్‌రెడ్డి తెలిపారు. గతేడాది 96 కేసులు నమోదవగా, ఈసారి 30 కేసులు అధికంగా నమోదయ్యాయని ఆయన తెలిపారు.

## నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

**సైదాబాద్, జనవరి 1 (నమస్తే తెలంగాణ) :** విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఆస్మాన్‌ఘడ్ సబ్‌డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సీబీడీఏడీఈ పాపయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ సమతా డిగ్రీ కాలేజ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు అంజనాద్రి టవర్స్, సాయి సదన్, వెంకట్రాది నగర్, గౌతం మాడల్ స్కూల్, యోగా సెంటర్, ఎస్‌బీహెచ్ కాలనీ, యమున టవర్స్, బీబీ కాలనీ, ఎబీ కాలనీ, టైకాన్ ఆపార్టుమెంట్, తిరుమల ఆపార్టుమెంట్ తదితర ప్రాంతాల్లో నిలిపివేస్తున్నారు. అదేవిధంగా 11కేవీ బి-బ్లాక్ సీ క్వార్టర్స్ ఫీడర్ పరిధిలో మలక్‌పేట బి-బ్లాక్, సీ, క్వార్టర్స్, ఎంసీ కాలనీ, మలక్‌పేట పోలీస్ స్టేషన్, ఆస్మాన్‌ఘడ్ జలమండలి కార్యాలయం, టీవీ స్టేషన్ వెనుక భాగం, సంహిత డిగ్రీ కాలేజ్, కేఎన్‌ఆర్ అపార్టుమెంట్, ఎంసీ క్వార్టర్స తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బీజేపీ డిసేబుల్ సెల్ సంయుక్త కన్వీనర్‌గా కరుణాకర్

**చాదర్‌ఘాట్, జనవరి 1 :** బీజేపీ డిసేబుల్ సెల జాయింట్ కన్వీనర్‌గా పబ్బా కరుణాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా పబ్బ కరుణాకర్ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలపై పోరాడుతామని పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు సరైన విధంగా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తనకు ఈ పదవి అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు ధనుర్మాస వైభవంపై ప్రవచనాలు

**సైదాబాద్ (నమస్తే తెలంగాణ) :** ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ శ్రీవేంకటేశ్వర భక్త సమాజంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళ, బుధవారం సాయంత్రం 6గంటలకు ధనుర్మాస వైభవంపై ప్రవచనాలను విశ్వామిత్ర భగవద్గీత ప్రచార సమితి ప్రతినిధి భక్త సరేష్ వ్యాఖ్యానం చేస్తారని శ్రీవేంకటేశ్వర భక్త సమాజం ప్రతినిధి వైఎస్‌ఆర్ గోపాల కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం భజన, శనివారం మహిళల సామూహిక కుంకుమార్చన , హరికథాకాలక్షేపం, 14న శ్రీగోధా రంగానాథస్వామి వార్ల కాల్యాణ మహోత్సవాన్ని అత్యంతవైభవంగా నిర్వస్తామని తెలిపారు.

## 'సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి'

**కాచిగూడ,జనవరి 1:** పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త తమవంతు బాధ్యతగా పాటుపడాలని మాజీ కేంద్ర మంత్రి,ఎంపీ బండారు దత్తాత్రేయ అన్నారు. కాచిగూడ డివిజన్‌లోని గుజరాతి భవన్‌లో పార్టీ సంస్థగత విషయలపై సోమవారం నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారు దత్తాత్రేయ హాజరై మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు జి.కిషన్ రెడ్డి,చింతల రాంచందర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలోపేతం కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు రాంచందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు ఇంద్రసేనరెడ్డి, బద్దం బాల్‌రెడ్డి, కేంద్ర బాల కార్మిక సలహా మండలి వైస్ చైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, గ్రేటర్ ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, దిలిప్‌కుమార్, ఎక్కాల నందు, ఉమాదేవి, గౌతమ్‌జీ, రాజశేఖర్, రామన్‌గౌడ్, జితేంద్రా, టి.నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌ముదిరాజ్, సల్లా నరేందర్, అజయ్‌కుమార్, బండారు సంతోష్‌కుమార్, అరవింద్, కృష్ణకుమార్, క్షీర్‌సాగర్, సుభాష్‌పటేల్, బీంరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కుల,మతరహిత సమాజాన్ని నిర్మించడమే సీఎం లక్ష్యం

### హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

కాచిగూడ,జనవరి1: తెలంగాణలో కుల, మతరహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నాడని హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య కన్నా ఆధ్వర్యంలో సోమవారం పార్టీ కార్యకర్తలతో కలిసి హోంమంత్రి నాయినికి 2018 నూతన సంవత్సర శుభకాంక్షాలు తెలిపారు.


హోంమంత్రి నాయినికి నూతన సంవత్సర శుభకాంక్షాలు తెలుపుతున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్య, కన్నా

**నెహ్రునగర్‌లో....**


మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

వార్డు సభ్యుడు భరత్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం గోల్నాక డివిజన్ నెహ్రునగర్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోల్నాక కార్పొరేటర్ కాలేరు పద్మా, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ కాలేరు వెంకటేషలు హాజరై కేక్ కట్‌చేసి సందడి చేశారు.

## జైస్వాల్‌గార్డెన్ నూతన అధ్యక్షుడిగా బాలకృష్ణయాదవ్


జైస్వాల్‌గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను అభినందిస్తున్న కార్పొరేటర్ కాలేరు పద్మా తదితరులు

**గోల్నాక, జనవరి 1:**గోల్నాక డివిజన్ జైస్వాల్‌గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ప్రముఖన్యాయవాది బాలకృష్ణయాదవ్ ఎన్నికయ్యారు. సోమవారం కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్, టీఆర్ఎస్ నేత కాలేరు వెంకటేశ్ అధ్యక్షతన జైస్వాల్‌గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా బాలకృష్ణయాదవ్‌తో పాటు ఉపాధ్యక్షులుగా వల్లబాయ్. జి.నాగేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సత్యంగౌడ్, సంయుక్త కార్యదర్శిలుగా ఈశ్వరయ్య, రవీందర్‌రెడ్డి, కోశాధికారిగా జె.శ్రీనివాస్‌గుప్తలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో లింగంగౌడ్, ఆర్‌కే.బాబు, నర్సింగ్‌యాదవ్, బుచ్చిరెడ్డి, శంకర్, గోపాల్, రాముగౌడ్, ప్రసన్న ఆంజనేయులు, యాదవరెడ్డి, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కాచిగూడ,జనవరి 1:** చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ యాదగిరి కథనం ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి(40) యాకత్‌పుర రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-1లో కొంత కాలంగా అనారోగ్యంతో ఉండగా సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆ వ్యక్తిని మెరుగైన చికిత్స నిమిత్తం గత నెల 29న ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుని ఓంటిపై నీలి రంగు చొక్క, దానిపై నిలువు డబ్బాలు కలిగి, బుడిద రంగు ప్యాంట్ ధరించి, 5.5 ఎత్తుగా ఉన్నట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు కోసం 8142210005, 040-2756 8355లో సంప్రదించాలని కోరారు.


గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

# కొత్త ఏడాదికి ఘన స్వాగతం

### -ఇంటి ముంగిట రంగవల్లులు

### రద్దీగా దేవాలయాలు


దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవిరమేష్

**అంబర్‌పేట, జనవరి 1(నమస్తే తెలంగాణ):** కాలచక్ర గమనంలో మరో సంవత్సరం ముగిసింది. 2017 చరిత్ర పుటల్లోకి వెళ్లిపోయింది. ఇక నా వంతు అంటూ 2018 దూసుకొచ్చింది. తీపి, చేదు జ్ఞాపకాలతో 2017కి వీడ్కోలు పలికిన ప్రజలు భవిష్యత్తుపై ఆశావాహ దృక్పథంతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం సందర్భంగా విందులు..వినోదాలు..ఆటలు.. పాటలు. . నడుమ చిన్నాపెద్ద అందరూ సంబరాలు జరుపుకొంటూ కొత్త ఆశలతో నూతన ఏడాదిలోకి అడుగులు వేశారు. కొత్త ఏడాదికి సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని దేవాలయాలన్నీ భక్తులతో రద్దీగా మారాయి. అంబర్‌పేట, బాగ్అంబర్‌పేట, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ తదితర ప్రాంతాలలో తెల్లవారు జామునే మహిళలు నిద్రలేచి ఇంటి ముందు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగు రంగుల ముగ్గులను వేశారు. టీఆర్ఎస్ నియోజకవర్గం ఇచార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే టీఆర్ఎస్ నేతలు తొలుపునూరి కృష్ణాగౌడ్, జె.భాస్కర్‌గౌడ్ మంత్రి తలసానిని కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


సీఎం కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డి


సీఎం కేసీఆర్‌ను కలిసి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్నటీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కిషోర్‌గౌడ్

**దుప్పట్ల పంపిణీ...**

టీఆర్ఎస్ నల్లకుంట వార్డు కమిటీ సభ్యుడు కె.శ్యామ్ ఆధ్వర్యంలో పుట్‌పాత్‌పై నిద్రించే వృద్ధులకు దుప్పట్లను అందజేశారు. డివిజన్ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవిరమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.


బర్కత్‌పుర పీఎఫ్ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న కె.సుబ్రమణ్యం తదితరులు


అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో పారిశుద్ధ్య కార్మికుల మధ్య కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ పులిజగన్



గోల్నాక ఢీ మార్డు వద్ద ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్ కాలేరు పద్మావెంకటేశ్


శివుడికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్య


పార్టీ కార్యాలయంలో..ఎడ్ల సుధాకర్‌రెడ్డి

## పోలీసులపై దాడి చేసిన విద్యార్థి అరెస్టు

**కాచిగూడ:** విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసిన విద్యార్థిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఇన్‌స్పెక్టర్ కె.సత్యనారాయణ కథనం ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా గోకారం గ్రామానికి చెందిన నాయని రామార్జున్(21) పాత బస్తీలోని సిటీ కళాశాలలో బీకాం రెండో సంవత్సరం చుదువుతూ కాచిగూడ ఎస్సీ హాస్టల్‌లో ఉంటున్నాడు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి రామార్జున్, తోటి హాస్టల్ విద్యార్థులు మద్యం సేవించి గొడవ పడుతున్నారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థులందరూ పోలీసులు హాస్టల్లోకి రావద్దని, ఈ గొడవను మేమే పరిష్కరించుకుంటామని నచ్చచెబుతూ అక్కడి నుంచి పోలీసులను పంపించారు.పోలీసులు హాస్టల్ నుంచి బయటకు వెలుతుంటే రామార్జున్ పోలీసులపై రాళ్లు, వాటర్ బాటిళ్లను తీసుకుని దాడి చేసి, దురుసుగా ప్రవర్తించినట్లు పేర్కొన్నారు. అనంతరం రామార్జున్‌ను అదుపులోకి తీసుకుని సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై టి.మధు తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు

**కాచిగూడ:** 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు రామంతపూర్ విశాల్ షాపింగ్ మాల్, ఛే నంబర్ చౌరస్తాలో కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి.చంద్రకుమార్ ఆధ్వర్యంలో రెండు స్పెషల్ టీంలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించాయి. ఈ తనిఖీలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 74 మంది వాహనదారులపై కేసు నమోదు చేశారు. ఇందులో రామంతపూర్ విశాల్ షాపింగ్ మాల్ సమీపంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మొత్తం 51లో... 41బైక్‌లు, 9 కార్లు, 1ఆటో, పట్టుబడ్డాయి. ఛే నంబర్ చౌరస్తాలో 19 బైక్‌లు, 3 కార్లు, 1ఆటో పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడుపరాదని, తాగుడుకు బానిసై వాహనదారులు విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడిపిన మందు బాబులకు జరిమానాతోపాటు లైసెన్స్‌కూడా రద్దవుతుందని ఆయన హెచ్చరించారు.

# ముషీరాబాద్

ntnews.com nthyd.com



## దోమలగూడలో ఆకాష్ బాయ్స్ హాస్టల్ ప్రారంభం



హాస్టల్‌ను ప్రారంభిస్తున్న నాయిని, నాయకులు

**కవాడిగూడ, డిసెంబర్ 1:** కవాడిగూడ డివిజన్ పరిధిలోని దోమలగూడ జేకే అపార్ట్‌మెంట్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆకాష్ బాయ్స్ హాస్టల్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్టల్ నిర్వాహకులు నాయినిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారుఖ్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి. శ్రీనివాస రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాంనగర్ రామాలయం ఈఓగా నర్సింహులు



**ముషీరాబాద్, జనవరి1(నమస్తే తెలంగాణ):** అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ రామాలయం కార్యనిర్వాహణాధికారిగా(ఈఓ) నర్సింహులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సికింద్రాబాద్ నామాలగుండు వీరాంజనేయ స్వామి దేవాలయ ఈఓగా పనిచేసిన ఆయన రామాలయం ఈఓగా బదిలీపై వచ్చారు. కాగా రామాలయానికి దేవాదాయ శాఖ ఇప్పటి వరకు ఈఓను నియమించక పోగా తొలిసారి నర్సింహులు ఈఓగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## అప్నా,టెక్ మహీంద్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగాలు

**రాంనగర్:** అప్నా,టెక్ మహీంద్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అప్నా స్వచ్ఛంద సంస్థ మొబిలైజేషన్ కోర్డినేటర్ దేవేందర్ ఒక ప్రకటన లో తెలిపారు. 10వ తరగతి పాసై,ఇంటర్ డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ , 18 నుంచి 27 ఏళ్ల మధ్య వయస్సు కలిగి, ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్న యువతీ, యువకులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే ముషీరాబాద్ చౌరస్తా సమీపంలో ఉన్న యాక్సిస్ బ్యాంకు వీధిలో ఉన్న అప్నా టెక్ మహీంద్రా ఫౌండేషన్ స్మార్ట్ వృత్తి శిక్షణ కేంద్రానికి నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫోన్:9949025230/8309610072 కు సంప్రదించాలని సూచించారు.



స్వామి వివేకానంద సొసైటీ ఫర్ రూరల్ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే లక్ష్మణ్ ఆవిష్కరించారు.-చిక్కడపల్లి

## 'ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలి'



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే లక్ష్మణ్

**చిక్కడపల్లి,జనవరి1:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మణ్ ఆదేశించారు.సోమవారం గాంధీనగర్ లోని పలు కాలనీ,బస్తీలలో అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గాంధీనగర్ డివిజన్‌లో పబ్లిక్ టాయిలెట్లను మరిన్ని పెంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రశేఖర్,స్ట్రీట్ లైట్ ఏఈ రమేష్,సంజయ్,సానిటరీ విభాగం ఆనంద్, లింగం,గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రత్నసాయి చంద్,నాయకులు గోపాల్,వీఎస్‌టీ రాజాసు,లక్ష్మణ్ యాదవ్,బాలాజీ,స్థానికులు శివ ప్రసాద్,రమణారావు తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం పురస్కరించుకుని శివశక్తి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, (మౌలాలి ) వ్యవస్థాపకులు జీయస్ వాసు ఆధ్వర్యంలోగానసభలో మనోహరంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. -త్యాగరాయగానసభ

## పద్మకాలనీలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**ముషీరాబాద్, జనవరి1(నమస్తే తెలంగాణ):** అడిక్‌మెట్ డివిజన్ పద్మకాలనీ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పద్మకాలనీ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు పుప్పల పుల్లయ్య పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు, పురుషులకు ప్యాంట్, చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ రాత్రి, పగలు తేడా లేకుండా బస్తీలు, కాలనీల శుభ్రత కోసం పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో సాయిజగన్నాథం, నవీన్‌కుమార్, రంగయ్య, వనం శంకరయ్య, ప్రకాశ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు...



మత పెద్దలను సత్కరిస్తున్న టీఆర్ఎస్ ముషీరాబాద్ నియోజకవకవర్గం ఇన్‌చార్జి ముఠా గోపాల్



కేక్ కట్ చేస్తున్న హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

**ముషీరాబాద్/చిక్కడపల్లి/బషీర్‌బాగ్/కవాడిగూడ, డిసెంబర్ 1:** కవాడిగూడ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వ గోపి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఇందిరాపార్కు చౌరస్తాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ ఫారుఖ్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, రాంనగర్ కార్పొరేటర్ వి. శ్రీనివాస్ రెడ్డిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా హోంమంత్రి నాయిని కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు అందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న రంగయ్య గౌడ్



హోంమంత్రికి నుతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ ముఠా పద్మానరేష్

**గాంధీనగర్‌లో:** డివిజన్ కార్పొరేటర్ ముఠా పద్మానరేష్ ఆధ్వర్యంలో సోమవారం టీఆర్ఎస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఆర్ఎస్ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు ముఠా గోపాల్ హాజరై కేక్‌కట్ చేశారు.నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం గాంధీనగర్ కార్పొరేటర్ ముఠా పద్మానరేష్ ముషీరాబాద్ నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు వీ.కే.మహేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రశాంతంగా ముగిసిన నూతన సంవత్సర వేడుకలు

**దోమలగూడ:** హైదరాబాద్ నగరంలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా ముగిసాయి.చిక్కడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని చిక్కడపల్లి,ముషీరాబాద్, గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.సబ్ డివిజన్ ఏసీపీ ప్రదీప్ కుమార్ రెడ్డి నేతృత్వంలో జరిగిన బందోబస్తులో మూడు పోలీస్ స్టేషన్ల సీఐలు భీం రెడ్డి,రామచంద్రా రెడ్డి,రాపోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



## భక్తులతో దేవాలయాలు కిటకిట

**చిక్కడపల్లి:** నూతన సంవత్సరం సందర్భంగా పలు దేవాలయాలో భక్తులతో కిటకిటలాడాయి.చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకం,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఈఓ. హేమంత్‌కుమార్ వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.అదే విధంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని లక్ష్మీ గణపతి దేవాలయంలో 2018 నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.దేవాలయం చైర్మన్ బీ.ఎన్.శ్రీనివాస్ రావు యాదవ్, హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో ఉదయం నుంచే భక్తుల రద్దీ కన్పించింది.స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు.



అయ్యప్ప పూజలో పాల్గొన్న కార్పొరేటర్ విజయసాయిరెడ్డి,మాజీ మంత్రి కృష్ణయాదవ్



చిక్కడపల్లిలో....ముషీరాబాద్‌లో పూజలో పాల్గొన్న ఎంపీ దత్తన్న తదితరులు

# రికార్డు స్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

**సుల్తాన్‌బజార్, జనవరి 1 :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మద్యం సేవించి వాహనాలు నడుపరాదని పోలీస్ అధికారులు హెచ్చరించినప్పటికీ వాహనదారులు పట్టించుకోకుండా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడ్డారు. తూర్పు మండలం పరిధిలోని సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం ఒక్కరోజే నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 127 మంది వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడ్డారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇంత మొత్తంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఒకే రోజు నమోదు కావడం ఇది మొదటిసారి. పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ మునావర్, ఎస్సైలు పాపయ్య, గోవింద్‌స్వామి సిబ్బందితో కలిసి తెల్లవారుజామున 4 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో ఓ ట్రావెల్స్ బస్ డ్రైవర్‌తో పాటు నలుగురు ఆటో డ్రైవర్లు, 14 మంది కారు డ్రైవర్లు,108 ద్విచక్ర వాహనదారులు ఉన్నారు.



సుల్తాన్ బజార్‌లో తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

## ఎస్ఎస్‌కె సేవా సమితి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు




ఎస్ఎస్‌కె సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ముగింపు పోటీల్లో సోమవారం పాల్గొన్న ఎస్ఎస్‌కె సమాజ్ ప్రధాన కార్యదర్శి కాటిగర్ శంకర్‌రావు, హెచ్ కుమార్, కబాలిషా, నగరి లక్ష్మీనారాయణ, ఎస్ సునిల్, సిరిగిరి సత్యనారాయణ తదితరులు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు.

–అబిడ్స్, నమస్తే తెలంగాణ

## క్యాలండర్ ఆవిష్కరణ



కొమ్ము సుకన్య జ్ఞాపకార్థం నూతన సంవత్సర క్యాలండర్‌ను ముద్రించగా కార్పొరేటర్ ముఖేష్‌సింగ్ ఆవిష్కరించారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో క్యాలండర్‌ను ఆవిష్కరించడంతో పాటు పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవాసంఘం అధ్యక్షుడు అడ్డాల నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి రాజు, చుడీబజార్ హరిజన సేవా సంఘం అధ్యక్షుడు విజి జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, బస్తీ సంఘం ప్రతినిధులు యు వెంకటేష్, లక్ష్మీనారాయణ, నర్సింగ్, తిరుమలేష్, సూరి, జగదీష్, గణేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

–అబిడ్స్, నమస్తే తెలంగాణ

## వృద్ధుడు అదృశ్యం



జర్నప్ప(ఫైల్)

**బేగంబజార్,జనవరి 1:** ఓ వృద్ధుడు(68) అదృశ్యమైన సంఘటన నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కథనం ప్రకారం.. బొగ్గులకుంట తిలక్‌రోడ్డులో నివాసం ఉండే జర్నప్ప తాగుడుకు బానిసవడంతో సంవత్సరం క్రితం ఇంట్లో నుంచి గొడవపడి నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని సులభ్‌కాంప్లెక్స్ ఎదురుగా ఫుట్‌పాత్‌పై జీవనం సాగిస్తున్నాడు. కాగా సోమవారం జర్నప్ప కోసం భార్య కళావతి ఫుట్‌పాత్ వద్ద,రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ప్రయోజనం లేక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ వృద్ధుడి ఆచూకి తెలిసిన వారు నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని కోరారు.

### మరోఘటనలో వ్యక్తి ..



పరితోష్ జైశ్వాల్ (ఫైల్)

**సుల్తాన్‌బజార్ :** పాలబిల్లు వసూలు చేసుకుని వస్తానని ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై వై లింగారెడ్డి కథనం ప్రకారం.. బడిచౌడీ ప్రాంతంలో నివాసముండే పరితోష్ జైశ్వాల్ (45) పాల వ్యాపారి. ఈ నేపథ్యంలో గత నెల 26న పాల బిల్లులు వసూలు చేసుకుని వస్తానని భార్య రమితా జైశ్వాల్‌కు చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### ఉస్మానియాలో రోగి ..



వెంకటయ్య (ఫైల్)

ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తి చికిత్స నిమిత్తం ఉస్మానియాకు వచ్చి తప్పిపోయిన సంఘటన అఫ్జల్‌గంజ్ పోలీ స్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై జే సైదులు కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా గట్టుతుమాన్ గ్రామానికి చెందిన పిట్టల వెంకటయ్య (45) ఫిట్స్‌తో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో గత నెల 29న అతడికి మూడు పర్యాయాలు ఫిట్స్ రావడంతో భార్య భూమమ్మ చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తీసుకువచ్చింది. పరీక్షలు నిర్వహించిన వైద్యులు మరుసటి రోజు రావాలని సూచించడంతో తిరిగి మరుసటి రోజు ఉస్మానియాకు వచ్చారు. అనంతరం భూమమ్మ భర్తను దవాఖాన భవనం బయట కూర్చోవాలని, తాను లోనికి వెళ్లి రిపోర్టులు తెస్తానంటూ వెళ్లింది. తిరిగి వచ్చే సరికి వెంకటయ్య కనిపించలేదు. దీంతో పరిసర ప్రాంతాల్లో బంధువుల వద్ద వెతికినప్పటికీ ఫలితం లేకుండా పోవడంతో సోమవారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర గ్రూప్–1 అధికారుల సంఘం అధ్యక్షుడు, ఉప రవాణా కమిషనర్ ఎం చంద్రశేఖర్‌గౌడ్

–సుల్తాన్‌బజార్



ఇటీవల నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలలో వేదికపై సీఎం కేసీఆర్ నిర్వహించిన గురు పూజోత్సవం చరిత్రలో నిలిచి పోతుందని ప్రశంసిస్తూ రెడ్డి జన సంఘం అబిడ్స్ ఆధ్వర్యంలో హోంమంత్రి నాయిని, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి,ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, రెడ్డిజన సంఘం ప్రతినిధులు వేంరెడ్డి నర్సింహారెడ్డి, ప్రొఫెసర్ కంచర్ల దశరథ్‌రెడ్డి సోమవారం రాష్ట్ర సీఎం కేసిఆర్‌ను కలిసి గురుపూజ ప్రశంసా మెమోంటోను అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

–బేగంబజార్

## నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం నాంపల్లి టీజీవో కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణాయాదవ్, నగరశాఖ అధ్యక్షుడు గండూరి వెంకటేశ్వర్లు, లక్ష్మినారాయణ,సామల సహదేవ్, విష్ణు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్

## ఉస్మానియాలో పండ్లు పంపిణీ



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఉస్మానియా దవాఖానలోని రోగులకు మాగ్నా ఇన్ఫ్రా సర్వీసెస్ లిమిటెడ్ ప్రతినిధులు అబ్దుల్ సుభాన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ ఆర్ఎంఓ డాక్టర్ రఫీ సిబ్బంది పాల్గొన్నారు.

–సుల్తాన్‌బజార్

## గోశాలలో పూజలు



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంజాపూర్‌లోని రాంచంద్ర్ డోంగ్రేజి మహారాజ్ గోశాలలో 'గో' మాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ గో మాత గాయకుడు గణేశానంద్ మహారాజ్,రామ్ కథా వాచక్ రతన్ బేన్ ఫౌండేషన్ ఛైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిదేశ్ జాగిర్దార్,ప్రతినిధులు నాన్‌జిబాయి పటేల్,నాను భాయి పటేల్, జీవరాజ్‌పటేల్, జయంతిపటేల్,కర్సన్ పటేల్‌లు మెమోంటోలను అందజేసి సన్మానించారు.

–బేగంబజార్



టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డిని సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న భాగ్యనగర్ తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల అసోషియేషన్ (బీటీఎన్జీవో) అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, సహ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి తదితరులు.

–సుల్తాన్‌బజార్

# కోలాహలంగా 'నయా' సందడి..

## చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆలయాల్లో పూజలు

**మెహిదీపట్నం జనవరి 1 :** నూతన సంవత్సరానికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత నాంపల్లి నియోజకవర్గంలోని మెహిదీపట్నం,ఆసిఫ్‌నగర్,మల్లేపల్లి,రెడ్‌హిల్స్‌లలో యువకులు యువత కేరింతలు కొడుతూ శుభాకాంక్షలు తలిపారు. అదే విధంగా సోమవారం ఉదయం ఆయా ప్రాంతాల్లో ప్రధాన ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. క్రైస్తవ సోదరులు చర్చిలలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. మెహిదీపట్నం ఎస్‌బీఐ కాలనీలో ఉన్న కనక దుర్గ దేవాలయం,పద్మనాభనగర్ కాలనీలో ఉన్న సాయిబాబాదేవాలయం,ఆసిఫ్‌నగర్‌లో ఉన్న నీల కంఠేశ్వరస్వామి ఆలయం, దాయిబాగ్‌లో ఉన్న వెంకటేశ్వర ఆలయం, బజార్‌ఘాట్ హనుమాన్ ఆలయాలు భక్తులతో రద్దీ ఏర్పాడింది.



మెథడిస్ట్ చర్చి ప్రార్థనలలో పాల్గొన్న ప్రతినిధులు



గుడిమల్కాపూర్ సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్న భక్తులు

### మెహిదీపట్నంలో అయ్యప్ప పడిపూజ

గుడిమల్కాపూర్ మణికంఠ భక్త సమాజం గురుస్వామి సదా శివ ఆధ్వర్యంలో సోమవారం జనవరి ఒకటిని పురస్కరించుకుని అయ్యప్ప పడిపూజను ఏర్పాటు చేశారు. ఈల పంటి శ్రీనివాసరాజు బృందం భజనలు చేసి భ క్తులను అలరించారు. ఈ పూజలో శ్రీముఖం గ్రహీత గణపతి రావు గురుస్వామి,కార్పొరేటర్ బంగారి ప్రకాష్ నాయకులు భాస్కర్, గిరిధర్,కరణ్‌కుమార్ ముదిరాజ్,మురళీ, స్వాములు మూర్తి, నవీన్, కిట్టు నటుడు శివ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి తలసానికి శుభాకాంక్షలు తెలుపుతున్న కురుమ సంఘం నాయకులు



ప్రగతి మహా విద్యాలయంలో కేక్ కట్ చేస్తున్న గుజరాతి ప్రగతి సమాజ్ కార్యదర్శి జిగ్నేష్ దోషి



హుమాయాన్‌నగర్‌లో కేక్‌కట్ చేస్తున్న టీఆర్ఎస్ నేత బండి రమేష్

### గోషామహల్ పరిధిలో..

**అబిడ్స్, సుల్తాన్‌బజార్, బేగంబజార్ :** 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2018 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. గోషామహల్ పరిధిలో ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌ను తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సత్యసాయి ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. మంత్రి తలసాని కురుమ సంఘం ట్రస్ట్ బోర్డు వైస్ చైర్మన్ దేవర రాజేశ్వర్, సంఘం నాయకులు బండారి నారాయణ, తూముకుంట అరుణ్‌కుమార్, కెండ్యాల శ్రీనివాస్, రెక్కాల కొండల్‌రాజ్, నర్స వినోద్, కంచెర్ల విజయ్‌కుమార్, కిష్టగోని సదానంద్, వస్పరి శంకర్, శంకర్, చీర శ్రీకాంత్ కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అయ్యప్ప సన్నిదానంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో టీఆర్ఎస్ నాయకుడు హరీష్‌గుప్తా పాల్గొన్నారు. గవర్నర్ నరసింహన్‌ను టీపీవైసీ అధ్యక్షుడు మురళీమోహన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## దాడికి పాల్పడిన రౌడీషీటర్, మరో నలుగురు అరెస్టు



సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న ఆసిఫ్‌నగర్ ఏసీపీ ఆశోక్, నిందితులు

**మెహిదీపట్నం జనవరి 1 :** డబ్బుల విషయంలో గొడవకు దిగి ఓ ఛానల్ రిపోర్టర్ ఇంట్లోకి చొరబడి నానా బీభత్సం సృష్టించి హత్యాయత్నానికి పాల్పడిన రౌడీషీటర్‌తో పాటు అతడితో పాటు దాడిలో పాల్గొన్న మరో నలుగురు లంగర్‌హౌస్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు సమావేశంలో ఆసిఫ్‌నగర్ ఏసీపీ ఆశోక్ చక్రవర్తి,లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య వివరాలు వెల్లడించారు. లంగర్‌హౌస్ డిఫెన్స్ కాలనీలో నివసించే మహ్మద్ అబ్దుల్ హకీం ఓ ప్రైవేట్ ఛానల్ రిపోర్టర్. ఇతడి ఇంటి సమీపంలో లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్‌కు చెందిన రౌడీషీటర్ సయ్యద్ జమీర్ అలియాస్ అమ్ము నివసిస్తున్నాడు. ఇదిలా ఉండగా 2017 నవంబర్ నెల 27న అమ్ము తన అవసరాల కోసం హకీం వద్ద రూ. 20 వేలు తీసుకున్నాడు. ఈ డబ్బులు తిరిగి ఇవ్వాలని 2017 డిసెంబర్ 27న హకీం అమ్మును కోరాడు. ఈ క్రమంలో అమ్ముకు,హకీంలకు చిన్న ఘర్షణ జరిగింది. దీన్ని మనస్సులో పెట్టుకున్న అమ్ము మరుసటి రోజు సాయంత్రం సయ్యద్ ఇమ్రాన్ (24), మహ్మద్ గౌడ్(31), మహ్మద్ కరీం (19), జాహేద్ ఖాన్ అలియాస్ ఇలియాస్(19),మహ్మద్ అబ్దుల్ కలీం అలియాస్ జునైద్, షేక్ అల్తాఫ్‌లతో కలిసి హకీం ఇంట్లోకి చొరబడి తమ వద్ద ఉన్న కత్తులు,రాడ్లు,కర్రలతో హకీం,అతడి భార్య,కొడుకుపై దాడికి పాల్పడ్డారు. అక్కడి నుంచి హకీం తప్పించుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈక్రమంలో హకీం ఇంట్లో నుంచి రూ. 80 వేల నగదును, కొన్ని ఆభరణాలను అమ్ము,అతడి అనుచరులు దోచుకుని పారిపోయారు. విచారణ ప్రారంభించిన ఇన్‌స్పెక్టర్ అంజయ్య ఆదివారం రాత్రి రౌడీషీటర్ అమ్ముతో పాటు సయ్యద్ ఇమ్రాన్(24),మహ్మద్ గౌడ్(31),మహ్మద్ కరీం(19),జాహెద్ ఖాన్ అలియాస్ ఇలియాస్(19)లను పట్టుకున్నారు. సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.కేసు దర్యాప్తులో ఉంది.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 288 కేసులు

**మెహిదీపట్నం జనవరి 1:** నూతన సంవత్సరం సందర్భంగా పోలీసులు డంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఆసిఫ్‌నగర్,టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆదివారం రాత్రి 10 గంటల నుంచి తెల్లవారు జాము వరకు గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ సంజీవ్‌కుమార్ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు బాలాజీ, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎస్సైలు అంజద్,శేఖర్,షానవాజ్ తనిఖీలు చేశారు. టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లంగర్‌హౌస్ బాపూఘాట్, షేక్ పేట్ నాలా, లంగర్‌హౌస్ లక్ష్మీనగర్ రింగ్ రోడ్డు,ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మెహిదీపట్నం,గుడిమల్కాపూర్ ప్రాంతాల్లో మందుబాబులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 112, టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 176 కేసులను పోలీసులు నమోదు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా మెహిదీపట్నం పీవీఎక్స్‌ప్రెస్‌వే ను మూసివేయడంతో ప్రజలు ఆదివారం అర్ధరాత్రి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు.

## నోట్‌పుస్తకాల పంపిణీ



మెహదీపట్నంలో సోమవారం విద్యార్థులకు ఎమ్మెల్యే ఉచితంగా నోట్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొరాజ్ హుస్సేన్‌ను స్థానికులు సన్మానించారు. బస్తీనేతలు పాల్గొన్నారు. –మెహిదీపట్నం

## ఆలయ క్యాలెండర్ ఆవిష్కరణ



లంగర్‌హౌస్ గుండు పోచమ్మ ఆలయ క్యాలెండర్‌ను సోమవారం ఆలయం ఆవరణలో కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. చైర్మన్ వసంత్‌రెడ్డి, ఆరెళ్ల కృష్ణయాదవ్, నాయకులు గోవింద్‌రాజ్, సంజయ్ కుమార్, శ్రీనివాస్, నందకిషోర్ మోడీ, సురేష్, ప్రవీన్,రవి, చందు,శ్యాం తదితరులు పాల్గొన్నారు.

–మెహిదీపట్నం

## సీఎం సేవా పథకం లభించడం సంతోషంగా ఉంది : డీఐ



ప్రవీణ్‌కుమార్
డీఐ అఫ్జల్‌గంజ్

**సుల్తాన్‌బజార్, జనవరి 1:** సీఎం సర్వోన్నత పోలీసు పథకం లభించడంపై ఎంతో సంతోషంగా ఉందని అఫ్జల్‌గంజ్ డీఐ ఎం ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సీఎం సర్వోన్నత పథకానికి ఎన్నికైన ఆయన సోమవారం 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. తాను పోలీసు విభాగంలో చేరిన అనంతరం పలు సందర్భాలలో ఉన్నతాధికారుల నుంచి రివార్డులు పొందినట్లు తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల అనంతరం తాను జాతీయ దర్యాప్తు సంస్థతో కలిసి బాంబు పేలుళ్ల విచారణ టీంలో కూడా పని చేసినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ నేరాల నియంత్రణకు పని చేస్తున్న తనను గుర్తించి సీఎం సేవా పథకానికి ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## నాంపల్లి టీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



నాంపల్లి నియోజక వర్గ టీఆర్ఎస్ నాయకుడు సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్‌కట్ చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి బండి రమేష్ నాయకులు మహ్మద్ యూ సుఫ్,మహ్మద్ ఇక్బల్,సర్వర్,విజయ్‌కుమారి తదితరులు పాల్గొన్నారు. –మెహిదీపట్నం



లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ అంజయ్య కేక్‌ను కట్‌చేశారు. అదనపు ఇన్‌స్పెక్టర్ రఘు, ఎస్సైలు రవీందర్, జగన్,బాలస్వామి,ఎఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

–మెహిదీపట్నం

# చార్మినార్

ntnews.com nthyd.com





దక్షిణ మండలం డీసీపీ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకొంటున్న సిబ్బంది



ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో..

# పాతబస్తీలో నయా జోష్..

## వైభవంగా సంబురాలు

**చాంద్రాయణగుట్ట, జనవరి 1 (నమస్తే తెలంగాణ):** పాతబస్తీలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. స్టేజిలను ఏర్పాటు చేసి నృత్యాలు చేస్తూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షాలు తెలుపుకున్నారు. ప్రతి బస్తీలో నయాసాల్ జోష్ కనిపించింది. యువత,చిన్నారులు కేరింతలు కొడుతూ ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారు జాము వరకు సంబురాల్లో మునిగిపోయారు. మహిళలు, యువతులు అందమైన ముగ్గులను వేసి అబ్బురపర్చారు. దక్షిణ మండలం కార్యాలయంలో డీసీపీ సత్యనారాయణ చిన్నారులతో కేక్ కట్ చేశారు. ఛత్రినాక పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మనోజ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. భయ్యాలాల్‌నగర్‌లో యువసేన ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## కిటకిటలాడిన ఆలయాలు..


లలితాబాగ్ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**చాంద్రాయణగుట్ట, జనవరి 1(నమస్తే తెలంగాణ):** నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పలు దేవాలయాలు భక్తుల పూజలతో సందడిగా మారాయి. చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారు, రక్షాపురంలోని శివాలయం, లలితాబాగ్‌లోని శ్రీ మల్లికార్జునస్వామి ఆల యం, ఉప్పుగూడ శ్రీ మహంకాళి ఆలయం, లాల్‌దర్వా జ సింహవాహని, శ్రీ వెంకటేశ్వర ఆలయం, దత్తత్రేయస్వామి ఆలయం, చాంద్రాయణగుట్ట శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం, శివగంగా నగర్‌లోని శ్రీ లక్ష్మాణేశ్వరస్వామి ఆలయం, గౌలిపురాలోని శ్రీ కొదండ రామస్వామి, శివాలయాలు, శ్రీరాంనగర్‌లోని శ్రీ అయ్యప్పస్వామి ఆల యం భక్తుల పూజలతో కిటకిటలాడాయి.



జియాగూడ డెవలప్‌మెంట్ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న కార్పొరేటర్ మిత్రకృష్ణ, నాయకులు

### జియాగూడలో..

**జియాగూడ :** కార్వాన్ నియోజకవర్గంలోని జియాగూడ, పురానాపూల్ చౌరస్తా, గుడిమాల్కాపూర్, కార్వాన్, గోపిహోటల్ తదితర ప్రాంతాల్లో నూతన సంబురాలు నిర్వహించారు. వెస్టన్, ఇండియన్ మ్యూజిక్‌ల మధ్య చిందేసిన యువత నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. డెవలప్‌మెంట్ కార్యాలయంలో కార్పొరేటర్ మిత్రక్రిష్ణ కేక్‌కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు కె. ఎన్. వినోద్‌కుమార్, మనోజ్‌కుమార్, జాహంగీర్ హుస్సేన్, ముకుంద్‌రావు, సాయికన్నా తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు

మంత్రి లక్ష్మారెడ్డిని సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మెహిదీపట్నం సరోజిని దేవి కంటి దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్ గౌడ్ -మెహిదీపట్నం





గుడిమల్కాపూర్ డివిజన్ వార్డు కమిటీ సభ్యుడు ప్రహ్లాద్ యాదవ్ అధ్వర్యంలో కార్వాన్‌లోని ప్రభుత్వ బాలుర హాస్టల్‌లో స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రతను కాపాడతామని విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో వనం హరి, శ్రీకాంత్ సాగర్, పంబి శ్రీనివాస్, మల్లిఖారున్, సంగమేష్, హాస్టల్ ట్యూటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

-కార్వాన్



జియాగూడలోని జోషిగల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సోమవారం ఇంగ్లిష్ ఆవేర్‌నేస్ డే,క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. స్కూల్స్ అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్. కేటీఎస్ పౌండర్ డైరెక్టర్ జైపాల్‌రెడ్డి, జోషిగల్లి శాఖ డైరెక్టర్ కామేశ్వర్ రావు, ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, వైస్ పిన్సిపాల్ ఆమితా, వికాస్‌చంద్ర, ఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు. -జియాగూడ

### ఆలయ ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

**కార్వాన్, జనవరి 1:** గుడిమల్కాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ బంగారి ప్రకాష్ పేర్కొన్నారు. భోజగుట్టలోని బంగారు మైసమ్మ ఆలయానికి రూ. రెండు లక్షల నిధులతో నిర్మిస్తున్న రిటర్నింగ్ వాల్ పనులను పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భోజగుట్టలో స్థానికులు నిర్వహించిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బంగారి ప్రకాష్

## గుండెపోటుతో బీజేపీ కార్యవర్గ సభ్యుడు మృతి


కందడి వెంకటేష్ (ఫైల్)

**చాంద్రాయణగుట్ట, జనవరి 1(నమస్తే తెలంగాణ):** ఉప్పుగూడ శివసాయి నగర్‌కు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందడి వెంకటేష్ (39), ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. పదిహేను ఏళ్లు గా పార్టీకి సేవలను అందిస్తున్నారని పలువురు నాయకులు కొనియాడారు. సోమవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలను నల్లవాగు శ్మశాన వాటికలో పూర్తి చేశారు. అంత్యక్రియలకు పలువురు బీజేపీ నాయకులతో పాటు ఇతర కాలనీ వాసులు నివాళులర్పించారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ


జంగమ్మెట్‌లో ఐద్వా మహిళ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు లక్ష్మమ్మ, డీవైఎఫ్ఐ గుట్ట నాయకుడు కృష్ణ నాయక్‌తో పాటు పలువురు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

-చాంద్రాయణగుట్ట, నమస్తే తెలంగాణ


గుడిమల్కాపూర్ డివిజన్‌లోని సత్యనారాయణ నగర్ కాలనీ సోమవారం సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. కార్పొరేటర్ బంగారి ప్రకాష్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. -కార్వాన్


హనుమాన్ గల్లీ బస్తీ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రావు, దర్బార్ మైసమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ అమర్ సింగ్ -కార్వాన్

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి ఊరేగింపు


అయ్యప్పస్వామి ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ మిత్రక్రిష్ణ

**జియాగూడ, జనవరి 1:** భాగ్యనగర్ అయ్యప్పస్వామి అసోసియేషన్ వారు జియాగూడలోని పలు ప్రాంతాల్లో అయ్యప్ప స్వామి ఊరేగింపు కన్నుల పండుగగా నిర్వహించారు. సబ్జీమండి గంగా పరమేశ్వరీ దేవాలయం నుంచి అసోసియేషన్ అధ్యక్షుడు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మహేశ్ ఆధ్వర్యంలో ఊరేగింపు ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మిత్రక్రిష్ణ హాజరై అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. అంబారిపై స్వామి వారి ఊరేగింపు డివిజన్ పరిధిలోని గంగానగర్, నవోదయనగర్, కేశవస్వామినగర్, సంజయ్‌నగర్, బీమ్‌నగర్ గోపిహోట్ చౌరస్త నుంచి దుర్గానగర్, టీఆర్‌ఎస్ కార్యాలయం నుంచి డోర్‌బస్తీ సోనా హోటల్ మీదుగా గంగాపరమేశ్వరీ ఆలయానికి చేరుకున్నది. అనంతరం స్వాములకు భిక్ష, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గురుస్వాములు రఘు, బసవేశ్వర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా న్యూఇయర్ వేడుకలు

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు - ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



ఎంపీ చామకూర మల్లారెడ్డికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఓల్డ్‌బోయిన్‌పల్లి టీఆర్ఎస్ అధ్యక్షుడు సయ్యద్ ఎజాస్



ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న పాపిరెడ్డినగర్ సంక్షేమ సంఘం సభ్యులు

**(కూకట్‌పల్లి జోన్ బృందం)**

**బాలానగర్‌లో:** కూకట్‌పల్లి నియోజకవర్గంలో వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా యువత కేరింతలు కొడుతూ కేక్‌లు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. పటాకులు కాల్చి నృత్యాలు చేశారు. నూతన సంవత్సరంలో అందరికి శుభం కలుగాలని నేతలు ఆకాంక్షించారు. కార్పొరేటర్లు, నేతలు, కార్యకర్తలు ఒకరి నొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు సయ్యద్ ఎజాస్ ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన ఎల్బీనగర్ వాసులు మల్కాజ్‌గిరి ఎంపీ చామకూర మల్లారెడ్డిని కలిశారు, కేపీహెచ్‌బీకాలనీ వాసులు స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావును కలివారు, బాలాజీనగర్ డివిజన్ కేపీహెచ్‌బీకాలనీ టెంపుల్ బస్ స్టాప్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో కార్పొరేటర్ కావ్యాహరిశ్‌రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా టీఆర్ఎస్ మహిళా నేతలు ఒకరినొకరు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

**కూకట్‌పల్లిలో:** కూకట్‌పల్లి మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావును బ్రహ్మకుమారీస్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాపిరెడ్డినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని అధ్యక్షుడు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ సంఘం సభ్యులు కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జీహెచ్ఎంసీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ములుగు కిరణ్ కుమార్ నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు. కూకట్‌పల్లి హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకంక్షలు తెలుపుకున్నారు.

★ అల్లాపూర్ డివిజన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకల్లో కార్పొరేటర్ సబీహా బేగం పాల్గొన్నారు. స్థానికంగా ఉన్న చర్చీలలో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఏరియా సభ మెంబర్ రాంరెడ్డి, దస్తగిర్, మల్లేష్, సుదర్శన్ గుప్తా, జహంగీర్, పులి శ్రీను, పాస్టర్ అనిల్‌కుమార్ రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

★ మూసాపేట్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు సోమవారం కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌ను ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సురేందర్ గౌడ్, తిరుపతి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

**హైదర్‌నగర్:** ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. డివిజన్‌కు చెందిన పార్టీ కార్యకర్తలు కార్పొరేటర్ దొడ్లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కూకట్‌పల్లి నమస్తే తెలంగాణ ఏజెన్సీ వద్ద నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న కూకట్‌పల్లి హాకర్స్ అసోసియేషన్ సభ్యులు



రాష్ట్ర గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్‌కు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య కుటుంబ సమేతంగా రాజ్‌భవన్‌కు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. - **బాలానగర్**



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కూకట్‌పల్లి నియోజకవర్గం టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మొగుడంపల్లి కిరణ్‌కుమార్‌గుప్త నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. - **బాలానగర్**



కూకట్‌పల్లికి చెందిన టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు నాయినేని అభిలాష్‌రావు సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన నివాసంలో కలిసి పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. - **కూకట్‌పల్లి**



టీఆర్ఎస్ సెక్రటరి జనరల్, రాజ్యసభ సభ్యుడు కేశవరావును మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ సోమవారం ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, జగదీష్, తూము నిఖిల్, నరేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. - **కూకట్‌పల్లి**



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్

# టీఆర్ఎస్ పార్టీలో చేరికలు



గౌరారం నర్సింగ్‌కు టీఆర్ఎస్ కాండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాలాజీనగర్ కార్పొరేటర్ పన్నాల కావ్య హరిశ్‌రెడ్డి

**బాలానగర్:** ప్రముఖ పారిశ్రామికవేత్త, మమత కన్‌స్ట్రక్షన్ అధినేత గౌరారం నర్సింగ్ టీడీపీ నుంచి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. బాలాజీనగర్ కార్పొరేటర్ పన్నాల కావ్య హరిశ్‌రెడ్డి ఆయనకు టీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం బాలాజీనగర్ డివిజన్ మూసాపేట ప్రగతినగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై టీఆర్ఎస్ పార్టీలోకి వలస వస్తున్నారన్నారు. ప్రభాకర్‌గౌడ్, మల్లేష్ యాదవ్, జిల్లా గోపాల్, కర్క పెంటయ్య, ఐలయ్య, విజయ్, అశోక్, ప్రభాకర్, శ్రీనివాస్, కృష్ణ, నారాయణరెడ్డి, మల్లారెడ్డి, పంచగంగేశ్వర్, సోమలింగం, నరేంద్ర, బాబు, గోపాల్ రత్నం, విశ్వనాథ్, లక్ష్మీబాయి, దేవీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యం

బాలాజీనగర్ డివిజన్‌లో టీఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ కావ్యాహరీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని మూసాపేట చిత్తారమ్మ బస్తీ ఆలయ సమీపంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభాకర్‌గౌడ్, కర్క పెంటయ్య, ఐలయ్య, జిల్లా గోపాల్, విజయలక్ష్మి, జగదేవి, ఎజాజ్, ఫరీద్, బాబురావు, వెంకట్ రావు, వినోద్, రవికుమార్, తలారి రాము, బుచ్చి రాములు, ఖాజా పాషా, అశోక్, ప్రభాకర్, శ్రీనివాస్, నారాయణరెడ్డి, సోమలింగం, విశ్వనాథ్‌లతో పాటు టీఆర్ఎస్ యూత్, మహిళా, స్టూడెంట్ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగులెవరూ బొకేలు తేవద్దు

### వెస్ట్ జోనల్ కమిషనర్ హరిచందన



**హైదర్‌నగర్, జనవరి 1:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వెస్ట్ జోనల్ కమిషనర్ హరిచందన తమ కార్యాలయ అధికారులు, ఉద్యోగుల శుభాకాంక్షలు అందుకునేందుకు మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే ఉద్యోగులు, అధికారులెవరూ ఎటువంటి బొకేలు తీసుకురావద్దని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు వెస్ట్ జోనల్ కార్యాలయానికి సంబంధించిన ఓ వాట్సాప్ గ్రూపులో కార్యాలయ పాలనాధికారి ఈ స్పష్టమైన సందేశాన్ని ఉంచారు.



సోమవారం ఫతేనగర్ డివిజన్ వెంకటేశ్వర్‌నగర్‌లో మూసాపేట్ సగర సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గ్రేటర్ సగర సంఘం అధ్యక్షుడు రాములు సాగర్, ప్రధానకార్యదర్శి జి. సత్యనారాయణ సాగర్, రాష్ట్ర సగర సంఘం స్టీరింగ్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు సాగర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై. క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మూసాపేట సగర సంఘం అధ్యక్షులు ఎ. సీతారామయ్య సాగర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, కోశాధికారి ఎం. జానకిరాం సాగర్ పాల్గొన్నారు. - **బాలానగర్**

# కూకట్‌పల్లి

ntnews.com nthyd.com




## కేపీహెచ్‌బీకాలనీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడిగా గంధం రాము


గంధం రాముకు నియామక పత్రాలను అందజేస్తున్న సర్వేసత్యనారాయణ

**బాలానగర్:** కాంగ్రెస్ పార్టీకోసం శ్రమించే వారికి పార్టీ తగిన గుర్తింపు నిస్తుందని కేంద్ర మాజీ మంత్రి సర్వేసత్యనారాయణ అన్నారు. సోమవారం కేపీహెచ్ బీకాలనీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడుగా గంధం రాము నియమితులయ్యారు. మాజీ మంత్రి సర్వేసత్యనారాయణ రాముకు నియామక పత్రాలను అందజేశారు. మాజీ కార్పొరేటర్ జి. వెంగళరావు, నాయకులు గంధం కరుణాకర్ నాయుడు, గాలి బాలాజీ, ఎడ్ల ప్రభాకర్, చున్ను పాషా, కృష్ణ, సంతోష్ పాల్గొన్నారు.

## ఘనంగా సూరారం కార్పొరేటర్ జన్మదినం

**దుండిగల్:** గాజులరామారం సర్కిల్ పరిధిలోని సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ జన్మదిన వేడుకలు సంజయ్‌గాంధీనగర్‌లోని ఆయన నివాసంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు రంగారెడ్డిజిల్లా ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు శంభీపూర్‌రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆయన అనంతరం పలువురు పేదలు, పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, రావుల శేషగిరిరావు, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, సీవో మురళీ, మండల పార్టీ అధ్యక్షులు నాగరాజుయాదవ్, సీనియర్ టీఆర్ఎస్ నేతలు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మహిళసమాఖ్య సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, చిత్రంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తదితరులు

## నాలా విస్తరణలో ఏ ఒక్కరినీ నష్టపోనివ్వం


భూదేవి హిల్స్ వాసులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ దొడ్ల

**హైదర్‌నగర్, జనవరి 1:** ఆల్విన్ కాలనీ డివిజన్ భూదేవీ హిల్స్ కాలనీ వాసులు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సోమవారం తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తమ కాలనీలో ఇండ్ల వద్ద నుంచి వెళ్లనున్న డ్రైనేజీ పనులను ఆపాలని భూదేవి హిల్స్ వాసులు ఎమ్మెల్యే గాంధీని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నాలాల విస్తరణను మంత్రి ఆదేశాల మేరకు చేపడుతున్నట్లు, ఈ విస్తరణలో ఏ ఒక్కరికీ నష్టం కలగకుండా చూస్తామని పేర్కొన్నారు. కాలనీ వాసుల విన్నపంపై అధికారులతో సంప్రతించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, రాజు, అనూరాధ పాల్గొన్నారు.

## ఘనంగా బీహెచ్‌ఈఎల్ ఆర్ అండ్ డీ 'డే'

**బాలానగర్:** బీహెచ్‌ఈఎల్ ఆర్ అండ్ డీ డే కార్యక్రమం బాలానగర్‌లో ఘనంగా జరిగింది. సోమవారం బీహెచ్‌ఈఎల్ ఆర్ అండ్ డీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ఈడీ ఎస్‌వీఎన్ జితిన్ సుందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రతి ఏడాది లాగే ఈ యేడాది కూడా జనవరి 1వ తేదీన బీహెచ్‌ఈఎల్ ఆర్ అండ్ డీ 'డే' ను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జీఎంలు సత్యకుమార్, తిరుజ్ఞానం, ఎల్ఎస్ఎన్ మూర్తి, బీపీ ముని, డాక్టర్ కుల్వీర్‌సింగ్, ఆర్ఎన్ దాస్‌లతో పాటు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


బీహెచ్‌ఈఎల్ ఆర్ అండ్ డీ 'డే'లో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు

## నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

**బాలానగర్:** కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జలమండలి అధికారి త్రినాథ్ ప్రకటనలో తెలిపారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, బాలానగర్, భాగ్యనగర్‌కాలనీ, బాలాజీనగర్, ఎల్లమ్మబండ, మూసాపేట, హస్మత్‌పేట, హైదర్‌నగర్, నిజాంపేట, ఆల్విన్‌కాలనీ తదితర ప్రాంతాలలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.


నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గండిమైసమ్మ-దుండిగల్ మండలం, డీ.పోచంపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బండారీ మహేందర్‌యాదవ్ ముద్రించిన క్యాలెండర్‌ను కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యుడు కూన శ్రీశైలంగౌడ్ సోమవారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, డీ.పోచంపల్లి సర్పంచ్ రాముగౌడ్, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు శ్యామ్‌గౌడ్, సాయియాదవ్‌లతో పాటు ఆనబోయిన శ్రీకాంత్‌యాదవ్, పుల్లారావు, మల్లేష్‌యాదవ్, షేక్‌సర్వర్, సైఫ్, క్రిష్ణ, రాజేష్‌నాయక్, మధు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. – దుండిగల్


కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, సూరారం డివిజన్ పరిధి, శివాలయనగర్ శివాహిల్స్‌లోని ఉమామహేశ్వర ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆలయధర్మకర్త,టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నేత మద్దాపురం మధన్‌గౌడ్ తన తల్లితో కలిసి నూతన సంవత్సర క్యాలేండర్‌ను ఆవిష్కరించారు. ఆలయానికి విచ్చేసిన దాదాపు 1000 మంది భక్తులకు క్యాలెండర్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. – దుండిగల్


కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, సూరారం డివిజన్ పరిధి, శివాలయనగర్ శివాహిల్స్‌లోని ఉమామహేశ్వర ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆలయధర్మకర్త,టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నేత మద్దాపురం మధన్‌గౌడ్ తన తల్లితో కలిసి నూతన సంవత్సర క్యాలేండర్‌ను ఆవిష్కరించారు. ఆలయానికి విచ్చేసిన దాదాపు 1000 మంది భక్తులకు క్యాలెండర్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. – దుండిగల్


నూతన సంవత్సరం పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ 130 డివిజన్ కార్యకర్తలు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుబ్బల లక్ష్మినారాయణ, నౌరబ్‌సింగ్, బొచ్చా ప్రసాద్, దంపనబోయిన శ్రీనివాస్, గుబ్బల వెంకటరమణ, ఎల్‌వీ రమణ, పటేల్, మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


వార్డు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం. - **కూకట్‌పల్లి**

### షోకేస్

మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఏనుగు, మహిళా బొమ్మలు ఆందరిని ఆకట్టుకుంటున్నాయి. అందరిని ఆకట్టుకునే విధంగా వినూత్నంగా ఆలోచించిన డీసీ దశరథ్ సర్కిల్ కార్యాలయంలో ముందు మనిషి, మహిళా ఆకారంలో మట్టి తొట్లను ఏర్పాటు చేశారు. ఇప్పుడు దానికి పక్క పక్కనే ఏనుగు, మహిళా ఆకారంలో ఉన్న బొమ్మలను ఏర్పాటు చేసి వాటిపై పూల తోట్టను ఏర్పాటు చేశారు. సర్కిల్ కార్యాలయంలో ప్రవేశ మార్గంలో ఉన్న బొమ్మలు అందరిని ఆకట్టుకుంటున్నాయి.- **కూకట్‌పల్లి**



సర్కిల్ కార్యాలయంలో ఆకట్టుకుంటున్న బొమ్మలు

## లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రగతి ఆధ్వర్యంలో అన్నదానం

**హైదర్‌నగర్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దరణేశ్వర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా లయన్ లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రగతి ఆధ్వర్యంలో ఆలంబన సహాయ సహకార సలహా కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు సత్యవోలు రాంబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సుబ్బారెడ్డి, మధుసూధన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, భాస్కర్‌రావు, ప్రసాద్, శిరీష పాల్గొన్నారు.


అన్నదాన చేస్తున్న అధ్యక్షులు రాంబాబు తదితరులు


నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి కార్మికులకు తినిపిస్తున్న జీహెచ్‌ఎంసీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ములుగు కిరణ్‌కుమార్.- కూకట్‌పల్లి

# కుత్బుల్లాపూర్

ntnews.com nthyd.com





ఎమ్మెల్సీ రాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అముర ఇంద్రసేనాగుప్త తదితరులు



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీసీ సంక్షేమసంఘం నేతలు గంజి శ్రీకాంత్ తదితరులు

## ప్రజాప్రతినిధులకు 'నూతన' శుభాకాంక్షల వెల్లువ

**దుండిగల్, జనవరి1(నమస్తేతెలంగాణ):** 2018 నూతన సంవత్సర సందర్భంగా పలువురు నేతలు రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,టీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు శంభీపూర్‌ను సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్సీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కార్పొరేటర్‌లు మంత్రి సత్యనారాయణ, జగన్,లక్ష్మాపూర్ ఎంపీటీసి సభ్యులు తేళ్ల శ్రీధర్,నిజాంపేట ఎంపీటీసి సభ్యులు మేకల వెంకటేశం,నేతలు అముర ఇంద్రసేనాగుప్త,సురేష్‌రెడ్డి,మఖ్సూద్‌ఆలీ,లక్ష్మారెడ్డి,గంజి శ్రీకాంత్,విజయ రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

**జీడిమెట్లలో...**

**జీడిమెట్ల, జనవరి1 :** నూతన సంవత్సరాన్ని సందర్భంగా సోమవారం సుభాష్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ దేవగారి శాంతిశ్రీరాజేందర్‌రెడ్డిలను పలు బస్తీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఆర్ నాయక్ నగర్‌లో ఉన్న కార్పొరేటర్ నివాసానికి చేరుకున్న టీఆర్ఎస్ నాయకులు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సుభాష్ నగర్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు దేవగారి రాజేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కృష్ణస్వామి, గొరిగె బాలప్ప, అనిల్‌కుమార్, జగతయ్య, రామారా వు, తారా సింగ్, కైసర్ పాషా, నాగిరెడ్డి, ఎంఏ మన్నన్, పాండు, శేషు, వెంకటస్వామి, శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు.



కార్పొరేటర్ శాంతిశ్రీరాజేందర్‌రెడ్డిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



జగద్గిరిగుట్ట నమస్తే తెలంగాణ ఏజెన్సీ వద్ద నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న జగద్గిరగుట్ట హాకర్స్ అసోసియేషన్ సభ్యులు

## జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 52 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు

**దుండిగల్, జనవరి1(నమస్తేతెలంగాణ):** నూతన సంవత్సర వేళ ట్రాఫిక్‌పోలీసులు జూలు విదిల్చారు. అర్ధ రాత్రి వేళ మందుబాబులకు చుక్కలు చూపించారు.ఆదివారం అర్ధ రాత్రి నుంచి సోమవారం తెల్లవారు జాము వరకు ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేట్టారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేసన్ పరిధిలోనే ఒక్క రాత్రి మొత్తం 52 మంది మందుబాబులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ అశోక్‌కుమార్ పేర్కొన్నారు.సహజంగా డిసెంబర్ 31 రోజు సాయంత్రం నుండి నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు యువంత సెలబ్రేషన్‌లు మొదలు పెట్టడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా అర్ధరాత్రి వరకు మద్యం సేవించడంతో విందువినోదాల్లో తేలియాడుతుండడటం సర్వసాదారణమే.అయితే పీకలదాక మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం నేరమే అవుతుంది.దీన్ని దృష్టిలో పెట్టుకున్న




బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ఆదివారం రాత్రి 10 గంటల నుంచి సోమవారం తెల్లవారు జా మున 2ః30 గంటల వరకు తనీఖీలు చిర్వమించారు.ఐడీపీఎల్,సాయిబాబానగర్ చౌరస్తాలలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 52 మంది తాగి వాహనాలు నడుపుతూ పట్టుపడ్డారు.వీరిపై కైసులు నమోదు చేసిన పోలీసులు కోర్టుకు పంపేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

**62 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు...**

**పేట్‌బషీరాబాద్, జనవరి 1 :** డిసెంబర్ 31 పురస్కరించుకుని ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదురు 44వ నెంబర్ జాతీయ రహదారితో పాటు తూముకుంట ప్రాంతాల్లో తనిఖీలు చేసినట్లు సీఐ రాములు తెలిపారు. తనిఖీల్లో 62 కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో 30 కార్లు, 2 చిన్న బస్సులు, 1 డీసీఎం, 1 ఆటోతో పాటు 28 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామన్నారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఆపన్నహస్తం



హెల్పింగ్ హార్ట్ సొసైటీ కార్యాలయంలో వృద్దులకు నిత్యవసర సరుకులను అందచేస్తున్న సంస్థ అధ్యక్షుడు విజయ్‌కుమార్

**జగద్గిరిగుట్ట, జనవరి 1 :** మురికివాడలలోని నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తూ అపన్నహస్తం అందిస్తున్న హెల్పింగ్ సొసైటీ తన ప్రత్యేకను చాటుకుంటుంది. సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ గల హెల్పింగ్ హార్ట్ సొసైటీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షుడు విజయ్‌కుమార్ పలువురు నిరుపేదలకు బియ్యం, కంది పప్పు, నూనె, పసుపు, కారం, చక్కెర, టీ పొడి, ఉప్పు, సేమియా, పచ్చడి వంటి నిత్యవసర సరుకులను అందచేశారు. అనంతరం విజయ్‌కుమార్ మాట్లాడుతూ హెల్పింగ్ హార్ట్ సొసైటీ ద్వారా ప్రతి నెల కొంత మంది నిరుపేద కుటుంబాలను ఎంపిక చేసుకుని ఆపన్నహస్తం కార్యక్రమంలో భాగంగా నిత్యవరస సరుకులను పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. వీటితోపాటు మురికివాలలో ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన వైద్యసేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో హెల్పింగ్ హార్ట్ సొసైటీ మరిన్ని సేవాకార్యక్రమాలను చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో దేవా, సాత్విక, నవీన్, దొరబాబు, నగేష్, విజయ్‌గౌడ్, సాహిర్, సురేష్, ఆకష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్ వెన్నెలగడ్డలోని సెయింట్ ఆంథోనీస్ స్కూల్ విద్యార్థులు సోమవారం రాజ్‌భవన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గవర్నర్ నర్సింహన్‌ను కలిసి పూలబొకేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సుందర్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

-పేట్‌బషీరాబాద్

## ముద్దాపురం కాలనీ నూతన అధ్యక్షుడిగా బి.జంగయ్య ఏకగ్రీవం



ముద్దాపురం కాలనీ నూతన అధ్యక్షుడు బి.జంగయ్య

**కుత్బుల్లాపూర్, జనవరి1 :** ముద్దాపురం కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా కే.పీ.వివేకానంద్, కె. ఎం.ప్రతాప్, సలహాదారులుగా కె. ఎం. గౌరీష్, అధ్యక్షుడిగా బి.జంగయ్య, ఉపాధ్యక్షులుగా ఎన్. ప్రతాప్, సాయికుమార్, నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చంద్రారెడ్డి, డిప్యూటి జనరల్ సెక్రెటరీగా సహదేవరెడ్డి, శ్రీరాం, జాయింట్ సెక్రెటరీగా జగదీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం. సత్యనారాయణ, శ్రీహరి, కోశాధికారిగా కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు మోహన్‌రెడ్డి, పుల్లారెడ్డి, అశోక్, విజయ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు.

## అయ్యప్ప ఆలయానికి రూ.1.50 లక్షల విరాళం



దూలపల్లి సర్పంచ్ లక్ష్మీదేవేందర్‌కు చెక్కును అందజేస్తున్న గోవిందరెడ్డి

**పేట్‌బషీరాబాద్, జనరవరి 3 :** ఆలయ అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని దూలపల్లి సర్పంచ్ చింతల లక్ష్మీదేవేందర్ అన్నారు. దూలపల్లి గ్రామ పంచాయతీ పరిధి 60 గజాలల నిర్మిస్తున శ్రీఅయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి దూలపల్లి గంగస్థాన్‌లో ఉండే గోవిందరెడ్డి విరాళం ప్రకించారు. సోమవారం గ్రామ సర్పంచ్ చింతల లక్ష్మీదేవేందర్‌లకు విరాళంగా రూ.1.50లక్షల చెక్కును అందజేశారు. దైవ చిందనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.



బాచుపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ సయ్యద్ సలీం జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్,రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులను కలిసిన ఆయన వారి నుంచి ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు బర్త్ డే కేక్‌ను కట్‌చేసి సలీంకు తినిపించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దూసకంటి వెంకటేష్,నేతలు చంద్రగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

-దుండిగల్, (నమస్తేతెలంగాణ)

# ఘనంగా న్యూఇయర్ వేడుకలు

**✎ భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు ✎ ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు ✎ ఆకట్టుకున్న రంగవల్లులు**



సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మమత, ఎంబీ కృష్ణయాదవ్, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎస్.పంకజ

**ఉప్పల్, జనవరి 1 (నమస్తే తెలంగాణ) :** న్యూఇయర్ వేడుకలు ప్రజల్లో జోష్‌ను నింపాయి. నూతన సంవత్సరం సందర్భంగా కాలనీవాసులు ఉదయం నుంచి ఆలయాలు సందర్శించుకున్నారు. ఇంటిముందు రంగవల్లులు, నూతన సంవత్సర శుభాకాంక్షలతో ముగ్గులు వేశారు. పలు సంఘాలు, నేతలు ప్రజాప్రతినిధులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్, టీఆర్ఎస్ ఇన్‌చార్జి బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు, అధికారులకు పలువురు అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాచారంలోని కాంక్రీట్‌ప్లాజా అపార్టుమెంట్‌లో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, చలం, సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు. అనంతరం ఉప్పల్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సాయిజెన్ శేఖర్, భాస్కర్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. నాచారం బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పోతగాని గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో హన్మంత్, రాజిరెడ్డి ఎమ్మెల్యేను కలిసి డైరీని అందజేశారు. టీఆర్ఎస్ అడహక్ కమిటీ సభ్యులు మేకల హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో వేముల సంతోష్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, సురవి సత్యపాల్‌రెడ్డిలు డిప్యూటీ సీఎం మహ్మద్ ఆలీ, కడియం శ్రీహరిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

**చర్లపల్లి, ఏఎస్‌రావునగర్ డివిజన్‌లలో...**

కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో కుషాయిగూడ సీఐ చంద్రశేఖర్, ట్రాఫిక్ సీఐ ప్రభాకర్‌రెడ్డి, ఎస్సైలు చంద్రశేఖర్, శ్రీనివాస్ ప్రధాన చౌరస్తాలతో పాటు కాలనీలల్లో బందోబస్తు నిర్వహించారు. కుషాయిగూడ శ్రీ పద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయం, కమలానగర్‌లోని సహస్త్ర లింగేశ్వర స్వామి దేవాలయం, కుషాయిగూడ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ పావనీమణిపాల్‌రెడ్డి, నాయకులు మణిపాల్‌రెడ్డి, నాగిళ్ల బాల్‌రెడ్డి, అనుముల నర్సింహరెడ్డి, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, మేక వీరనారాయణ రెడ్డి, బొడిగె రాజుగౌడ్, జాండ్ల ప్రభాకర్‌రెడ్డి, గిరిబాబు, కొల నరేశ్, కొక్కొండ బాల్‌రాజు, కనకరాజుగౌడ్, సురేందర్, నాగేశ్వర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు వేమూరి మహేశ్‌గౌడ్, గణేశ్ ముదిరాజ్, కె.వీఎల్ఎన్‌రావు, కొమ్ము నర్సింగ్‌రావు, లక్ష్మణ్ గౌడ్, ఆనంద్‌రాజుగౌడ్ తదితరులు పూజలు నిర్వహించారు.

* ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ పి.పావనీరెడ్డి యాభై మంది పారిశుధ్యకార్మికులకు చీరలను అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు పి.మణిపాల్ రెడ్డి, బాషా, శానిటరీ సూపర్‌వైజర్ ధనాగౌడ్, జవాన్ కుమార్, సత్తయ్య, ఎస్ఎఫ్ఏలు వసంత, శ్రీనివాస్, బాల నర్సింహ, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.


**తాడూరికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు**

ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ నివాసంలో కులసంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ సీఈఓ ఆలోక్‌కుమార్, నాయీ బ్రాహ్మణ సంఘం ఉప్పల్ నియోజకవర్గం నాయకులు గడియారం రామకృష్ణతో పాటు నగేష్, అవినాష్, సోమయ్య, పూసల సంఘం నేతలు పగిడిపల్లి సురేందర్, గుంటిపల్లి సతీష్, వరుణ్, సంపత్, ఆరెకటికె సంఘం, రజకసంఘం, ముదిరాజ్‌సంఘం, కుమ్మరిసంఘం నేతలు అల్లూరయ్య, టీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడు కనకరాజ్ గౌడ్, నాయకులు సుధీర్‌బాబు గౌడ్, సైదులు గౌడ్, శ్రీధర్‌గౌడ్, డాక్టర్ల సంఘం ప్రతినిధి చీమ శ్రీనివాస్, సూర్యఆర్థోపెడిక్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ జగదీశ్, ఉప్పల్ నేతలు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, కాప్రా మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, టీఆర్ఎస్ నాయకుడు కాసం మహిపాల్‌రెడ్డి, తదితరులతో పాటు అంబర్‌పేట్, ఎల్‌బీనగర్, మల్కాజిగిరి నేతలు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

* మీర్‌పేట్ హెచ్‌కాలనీ వార్డు కార్యాలయం ఆవరణలో కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య కేక్ కట్ చేశారు. డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, శ్రావన్‌కుమార్‌గౌడ్, రంగు ప్రసాద్‌గౌడ్, బోదాసు రవి, రాజుపెరిక, కృష్ణవేణి, రమేష్, నర్సింహ, శ్రీనివాస్, భాగ్యమ్మ, అలివేలు, భారతి, ప్రియాంక, శోభ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎం మహమూద్ అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న హన్మంతరెడ్డి



ఎంబీసీ చైర్మన్ తాడూరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంబీసీ కార్పొరేషన్ సీఈఓ ఆలోక్‌కుమార్





రాష్ట్ర గవర్నర్ నరసింహన్, సీఎం కేసీఆర్‌లను వేర్వేరుగా టీఆర్ఎస్ రాష్ట్ర మైనారిటీ నాయకుడు, కాప్రా ఈద్గాకమిటీ అధ్యక్షుడు ఎంకే బద్రుద్దీన్ సోమవారం కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. కాప్రా డివిజన్ టీఆర్ఎస్ మహిళావిభాగం అధ్యక్షురాలు సారా మాధురి, గౌస్, రఫీక్, షౌకత్ పాల్గొన్నారు. –కాప్రా



**ఉప్పల్ :** మంత్రి జి.జగదీష్‌రెడ్డిని ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డా.ఎన్.యాదగిరిరావు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



**ఉప్పల్ :** మంత్రి పద్మారావును టీఆర్ఎస్‌కేవీ మాజీ ప్రధాన కార్యదర్శి సాబేర్‌పాషా, మాజీ కౌన్సిలర్, ఏక్‌మినార్ మజీద్ అధ్యక్షుడు ఖాజా మోహినుద్దీన్, మహ్మద్ ముఖద్దాం, మహ్మద్ జహంగీర్, మహ్మద్ ఇక్బాల్, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు కాప్రా సర్కిల్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మంత్రి మహేందర్‌రెడ్డి

**కాప్రా, జనవరి 1 :** రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి కాప్రా సర్కిల్‌లో మంగళవారం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్టు సర్కిల్ అధికారులు తెలిపారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లో రూ. 40లక్షలతో చేపట్టే భూగర్భడ్రైనేజీ పనులకు శంకుస్థాపన, హెచ్‌బీకాలనీ డివిజన్‌లో రూ.50 లక్షలతో నిర్మించిన మోడల్ మార్కెట్ భవనం, అదే డివిజన్‌లోని వార్డు కార్యాలయం ప్రాంగణంలో రూ.8లక్షలతో నిర్మించిన ధర్మాకోల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారు. పంచాయతీ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధిపనులను ప్రారంభించనున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 21 మంది మందుబాబులు

**9 కార్లు, 12 ద్విచక్ర వాహనాలను సీజ్ జేసిన ట్రాఫిక్ పోలీసులు**

**మల్లాపూర్, జనవరి 1 :** నూతన సంవత్సర వేడుకల్లో బాగంగా ఆదివారం రాత్రి కుషాయిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌రెడ్డి నేతృత్వంలో ఈసీఐఎల్ నుంచి ఘట్‌కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఎస్సైలు, సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కొనసాగిన పోలీసుల తనిఖీల్లో 21 మంది మందుబాబులు పట్టుబడ్డారు. వీరినుంచి 9 కార్లు, 12 ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు. ట్రాఫిక్ ఎస్సైలు అనంతరాములు, కిషన్, ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

## నల్లా రాధాకృష్ణకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు



అవార్డును అందుకుంటున్న నల్లా రాధాకృష్ణ

**ఉప్పల్, జనవరి 1 (నమస్తే తెలంగాణ) :** దళిత సంఘర్షణ సమితి నేషనల్ కో ఆర్డినేటర్ నల్లా రాధాకృష్ణకు వే పౌండేషన్ ఆధ్వర్యంలో లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును సోమవారం అందజేశారు. టీవీ, సినిమా నటుడు ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. విద్యావేత్తగా, దళిత ఉద్యమకారుడిగా, బహుజన సాహితీవేత్తగా, అంగన్‌వాడి, ఆశావర్కర్ల సంఘాల మార్గనిర్దేశకుడిగా చేపడుతున్న కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్రం నుంచి ఈ అవార్డును రాధాకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం తనసేవలు నిరంతరం అందిస్తామన్నారు. దళితుల సంక్షేమానికి అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు రామచందర్‌రావు, వే పౌండేషన్ చైర్మన్ పైడి అంకయ్య, వెంకటేశ్వర్, సుధారాణి, శైలేష్, సుదర్శన్, నీరుడు కృష్ణ, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.



**చర్లపల్లి :** ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న చర్లపల్లి డివిజన్ బీజేపీ నాయకులు

# ఉప్పల్

ntnews.com nthyd.com



# ప్రారంభానికి సిద్ధమైన మోడల్ మార్కెట్

**-14కాలనీల ప్రజలకు ఒకే ప్రాంతంలో అందుబాటులో సరుకులు**

**మల్లాపూర్, జనవరి 1 :** కాప్రా సర్కిల్ హెచ్‌బీకాలనీలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ మార్కెట్ భవనం నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్‌ఎంసీ పరిధిలో వందరోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మోడల్ మార్కెట్ పలు ఒడిదొడుకులను తట్టుకొని ఎట్టకేలకు పూర్తయింది. కాప్రా సర్కిల్‌లో ఐదు మోడల్ మార్కెట్లు మంజూరు కాగా హెచ్‌బీకాలనీలో నిర్మాణం పూర్తిచేసుకున్న మార్కెట్ భవనమే మొట్ట మొదటిది కావడం విశేషం. రూ.50లక్షలతో చేపట్టిన ఈ మోడల్ మార్కెట్ భవనంను హెచ్‌బీకాలనీ ప్రధాన రహదారిపై అల్లూరిసీతారామరాజు విగ్రహం కూడలికి వెనుక వైపు ఉన్న వీధిలో సెయింట్ పాల్స్ స్కూలు ముందు ఉన్న ఖాళీస్థలంలో 356.42 చ.మీటర్లు/3831.5చ.అడుగుల విస్తీర్ణంతో నిర్మించారు. నిర్మాణం పూర్తి చేసుకున్న మోడల్‌మార్కెట్ భవనంను రాష్ట్ర మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి మంగళవారం లాంఛనంగా ప్రారంభించ నున్నారు.

## 15షాపులతో మోడల్ మార్కెట్...

మోడల్‌మార్కెట్ నిర్మాణంకోసం ఎంపికైన స్థలం మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్‌లో దాదాపు మధ్యలో ఉంటుంది. హెచ్‌బీకాలనీ ఫస్ట్‌ఫేజ్, సెకండ్ ఫేజ్, వెంకటేశ్వరనగర్, మంగాపురం, తిరుమలానగర్, తిరుమలానగర్ ఎక్స్‌టెన్షన్, ఇందిరానగర్ ఫేజ్-1, ఫేజ్-2, బక్షిగూడ, కైలాసగిరి, నవోదయనగర్, రాజీవ్‌నగర్, చైతన్యనగర్, కృష్ణానగర్ కాలనీలకు దగ్గరలో ఉండటంతో మోడల్‌మార్కెట్ ప్రజలకు అందుబాటులో నిర్మించినట్టుగా ప్రజలు చెప్పుకుంటారు. రెండతస్తుల్లో నిర్మించిన మార్కెట్ భవనం గ్రౌండ్‌ఫ్లోర్‌లో 178.21చ.మీటర్లలో ఏడు దుకాణాలు, మొదటి అంతస్తులో అంతే విస్తీర్ణంలో ఎనిమిది దుకాణాలు వేర్వేరు సైజుల్లో నిర్మించారు. 70 చ.అడుగుల సైజుతో 12 షాపులు, 106.చ.అడుగులతో 2షాపులు, 146చ.అడుగులతో ఒక షాపు మొత్తం 15 షాపులు అందుబాటులో ఉంటాయి. భవనం ముందువైపు ఖాళీస్థలాన్ని పార్కింగ్‌కు కేటాయించారు.



నిర్మాణం పూర్తి చేసుకున్న మోడల్ మార్కెట్ భవనం

### వేలం ద్వారా కేటాయింపులు



కాప్రా సర్కిల్‌లో నిర్మించిన మొట్టమొదటి మోడల్ మార్కెట్ హెచ్‌బీ కాలనీదే. రెండు అంతస్తుల్లో రూ.50లక్షలతో నిర్మించడం జరిగింది. వేర్వేరు సైజుల్లో నిర్మించిన మొత్తం 15 షట్టర్‌లు వ్యాపారులకు అందుబాటులో ఉంటాయి. జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతులు రాగానే వేలం ద్వారా షాపుల కేటాయింపులు జరుగుతాయి. **- బాలకృష్ణ, డీఈఈ**

### అందుబాటులో మోడల్ మార్కెట్



డివిజన్ మధ్యలో అన్నికాలనీలకు అందుబాటులో ఉండేలా హెచ్‌బీకాలనీ ఫస్ట్‌ఫేజ్‌లో మోడల్ మార్కెట్ నిర్మించడం జరిగింది. మార్కెట్ భవనం నిర్మాణంతో దూరంగా ఉండే దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. అన్నిరకాల సరుకులు, నిత్యావసర వస్తువులు ఒకే ప్రాంగణంలో ప్రజలకు లభించే అవకాశం కలుగుతుంది. ప్రజలందరికీ సౌకర్యంగా ఉండాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్‌ఎంసీ పరిధిలో మోడల్ మార్కెట్ల నిర్మాణం చేపట్టింది.

**గొల్లూరి అంజయ్య, కార్పొరేటర్, మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్**

## ఘనంగా అయ్యప్ప పడిపూజ



కాప్రా మండలం తహసీల్దార్ గౌతం కుమార్ నివాసంలో జరిగిన పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్లు తదితరులు

**చర్లపల్లి, జనవరి 1 :** ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని అశోక్ మనోజ్ కాలనీలోని తిరుమల్ హార్మొనిలో కాప్రా మండలం తహసీల్దార్ గౌతంకుమార్ నివాసంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు పావనీమణిపాల్‌రెడ్డి, గొల్లూరి అంజయ్య, స్వర్ణరాజు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు వంజరీ ప్రవీణ్‌కరిపే, మణిపాల్‌రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, మురళీధర్, మహ్మద్ బద్రుద్దీన్, నీలంరెడ్డి, సీతరామిరెడ్డి, సందీప్, గురుస్వామి రేగిళ్ల సతీష్‌రెడ్డిలు హజరై పూజలు నిర్వహించారు. పడిపూజ సందర్భంగా ఉదయం స్వామి వారికి అభిషేకం, హారతి, గణపతి హోమం నిర్వహించి బంగారు వర్ణంలో పద్దెనిమిది మెట్లు ఏర్పాటు చేయడంతో పాటు పండ్లు, పూలతో అందంగా అలకంరించారు. కేరళ సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన పడిపూజలో భజనలతో మారుమోగింది. అనంతరం స్వాములకు భిక్ష, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆర్య వైశ్య సంఘం వెంకట్‌రెడ్డి నగర్, రామంతాపూర్, అంబర్‌పేట ఆధ్వర్యంలో రూపొందించిన 2018 సంవత్సరం క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే ఎస్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ సోమవారం నెహ్రూనగర్‌లో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సంబు కృష్ణయ్య, కాచం సత్యనారాయణ, సంబు పాండయ్య, పారుపల్లి గణేశ్ గుప్త, జిల్లా హరిబాబు, బోనగిరి శ్రీనివాస్‌గుప్త, పల్లెర్ల భిక్షపతిగుప్త, కొత్తపల్లి రమేష్, ఊరె నగేశ్ గుప్త, గట్టు ప్రకాష్‌గుప్త, యాదయ్య, మంజునాధ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. **- రామంతాపూర్**



**మీర్‌పేట్ డివిజన్ కృష్ణానగర్‌కాలనీ వెల్‌ఫేర్ అసోసియేషన్ 2018 నూతన క్యాలెండర్‌ను కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య ఆవిష్కరించారు. కాలనీసభ్యులు వెంకన్నగౌడ్, మల్లారెడ్డి, దేవరాజ్, కృష్ణమూర్తి, డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, శ్రావన్‌కుమార్‌గౌడ్, అనంతచారి, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.- మల్లాపూర్**

## యువకుడి ఆత్మహత్య

**ఉప్పల్:** కుటుంబసమస్యలు, మద్యానికి బానిసగా మారిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. నాచారం ఎస్సై వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం ప్రకాశం జిల్లా విజయనగరం కాలనీ, కందుకూర్‌కు చెందిన కొండయ్య(25) గతకొన్ని సంవత్సరాలుగా మల్లాపూర్ బీరప్పగడ్డ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. కుటుంబంతో సహా మేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే డిసెంబర్ 31 రాత్రి సమయంలో కొండయ్య ఇంట్లోని రాడ్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోదరుడు హరిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 'యువకుడిపై దాడి కేసుతో మాకు సంబంధం లేదు'

**చర్లపల్లి:** దళిత యువకుడిపై దాడి కేసులో తమకు ఎటువంటి సంబంధం లేదని టీఆర్‌ఎస్ నాయకుడు, బద్రి బార్ యజమాని పాండల శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు. జమ్మిగడ్డలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత నెల 28వ తేదీన అర్ధరాత్రి బార్ పక్కన బార్‌కు సంబంధించిన వ్యక్తులకు కాకుండా ఇతర వ్యక్తులతో జమ్మిగడ్డ, బీజేఆర్ కాలనీకి చెందిన చిన్నారావు గొడవ పడిన్నట్లు సీసీ పుటేజీలు ఉన్నాయన్నారు. బార్‌కు చెందిన సిబ్బంది చిన్నారావుతో గొడవకుదిగి చితకబాదిన్నట్లు స్థానికులు ఆందోళన చేపట్టడంతో పోలీసులు బార్ వద్దకు వచ్చి విచారించారని, దీంతో బార్‌కు చెందిన వ్యక్తులు లేరని తెలిందన్నారు. గూడూర్ మహేశ్‌గౌడ్, శివశంకర్ పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంసీ అధికారుల స్వచ్ఛ ప్రతిజ్ఞ

**ఉప్పల్:** స్వచ్ఛత సాదనదిశగా జీహెచ్‌ఎంసీ రూపొందించిన స్వచ్ఛ ప్రతిజ్ఞ, నియమాల ఆచరణకు కృషిచేస్తామని డిప్యూటీ కమిషనర్ డా.ఎన్.యాదగిరి రావు అన్నారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ సమక్షంలో సోమవారం స్వచ్ఛ ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛ సర్కిల్ కోసం తమవంతు కృషిచేస్తామని తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు నిరంతరం శ్రమిస్తామని, ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఆచరణ కోసం తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు, నాయకులు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలి

**చర్లపల్లి, జనవరి 1 :** పేదల సమస్యలను పరిష్కరించడంలో కార్యకర్తలు, నాయకులు ముందుండాలని, డివిజన్ పరిధిలో పలు సామాజిక కార్యక్రమలు చేపట్టి పార్టీ బలోపేతానికి తగు చర్యలు తీసుకోవాలని మేయర్ సతీమణి బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని శుభోదయనగర్‌లో వార్డు కమిటీ సభ్యుడు మేక వీరనారాయణరెడ్డి, మారం సుధాకర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఆమె ముఖ్య అతిథులుగా హజరై గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీ లైఫ్ ప్రతినిధి దీపికారెడ్డి, వార్డు సభ్యురాలు శ్రీదేవి, నాయకులు క్రిష్ణారెడ్డి, బండారి రాజయ్య, చంద్రశేఖర్‌గౌడ్, హుస్సేన్, మహేశ్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, భాను, భాస్కర్, క్రిష్ణ, అనిల్ ముదిరాజ్, రాఘవరెడ్డి, కన్యకుమారి, చెంచురెడ్డి. సిద్ధులు, శ్రీనివాస్‌రెడ్డి, కనకయ్య, పరిశురాం, సాయిబాబాగౌడ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేస్తున్న మేయర్ సతీమణి బొంతు శ్రీదేవి తదితరులు

## అనాథలకు అండగా నిలవాలి

**ఉప్పల్:** అనాథలకు అండగా నిలిచి తమవంతు తోడ్పాటు అందజేయాలని టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కాంతాల నారాయణరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన జన్మదినం సందర్భంగా ఆదర్శ అనాథ బాలబాలికల అనాథాశ్రమంలో పిల్లలకు పండ్లు, బిస్కెట్లు, కేక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలతో పాటు, చిన్నారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజశ్రేయస్సులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలన్నారు. మేకల మధుసూదన్‌రెడ్డి, మాధవరెడ్డి, రామలింగారెడ్డి, మన్నె నర్సింహారెడ్డి, ముత్యంరెడ్డి, గడ్డం పాపిరెడ్డి, పాల్గొన్నారు.



అనాథపిల్లకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంతాల నారాయణరెడ్డి

# మల్కాజిగిరి

ntnews.com nthyd.com





మల్కాజిగిరి ఎమ్మెల్యే కనకారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.కే. మహేశ్



ఆనంద్‌బాగ్‌లో మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్‌కు పుష్పగులను అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న విశ్రాంతి ఉద్యోగులు

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### అంబరాన్నంటిన న్యూఇయర్ సంబురాలు... పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు... కిక్కిరిసిన స్వీట్ దుకాణాలు

**మల్కాజిగిరి,జనవరి1 (నమస్తే తెలంగాణ):** పార్టీని బలోపేతానికి అందరూ కృషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మల్కాజిగిరి నియోజకవర్గంలోని టీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే కనకారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి అహర్నిషలు పాటు పడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రజలకు పూర్తిగా నమ్మకం ఏర్పాడిందన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి అనేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నడన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రచారం చేయాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో టీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.కే. మహేశ్ ఉన్నారు.

**గౌతంనగర్‌లో....**

**గౌతంనగర్ ,జనవరి1 :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మౌలాలిలో సికింద్రాబాద్ శాఖకు చెందిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ బాలికల పాఠశాలలో సోమవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ శంకరయ్య కేక్‌కట్ చేసి విద్యార్థి బాలికలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తుందన్నారు. మైనార్టీల విద్యావ్యాప్తి కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం పుష్కలంగా నిధులు కేటాయించిందని అన్నారు. మైనార్టీ బాలికలను చదివించేందుకు తల్లిదండ్రులు ముందుకురావాలిన ప్రిన్సిపాల్ కోరారు. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు నస్రీన్ భాను, సమీనా, అస్మాబేగం, పిఇటీ సమతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కట్ చేసిన కేకును పంచిన తరువాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శంచించారు.



మౌలాలిలో రాష్ట్ర మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకల్లో ప్రిన్సిపాల్ శంకరయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది

## నూతన ప్రసూతి వార్డు నిర్మాణ పనులు పూర్తి


### మేడ్చల్ జిల్లా ఉప వైద్యాధికారి ఆనంద్

**అల్వాల్, జనవరి1:** ప్రతి ప్రసవం ప్రభుత్వ దవాఖానలోనే జరుగాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అల్వాల్ ప్రభుత్వ దవఖానలో నిర్మించిన అత్య ఆధునిక ప్రసూతి వార్డు పనులన్ని పూర్తి అయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. ప్రభుత్వం మాతశిశు సంరక్షణనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సీఎం కేఆర్ కిట్టు, నగదు బహుమతులతో ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై బరోస పెరుగడంతో ప్రభుత్వ దవాఖానలో గర్బిణుల నెలవారి పరీక్షలతో పాటు ప్రసూతి కేసుల సంఖ్య ఘణనీయంగా పెరిగింది. అందుకు అనుగుణంగా అన్ని వసతులతో కూడిన ప్రసూతి వార్డు అవసరమని గుర్తించిన ఆరోగ్య శాఖ అధికారులు అల్వాల్ దవాఖాన ఆవరణలో రూ. 20లక్షలతో పోయిన సంవత్సరం ప్రసూతి వార్డు పనులను ప్రారంభించారు. ఇటీవల పనులన్నీ పూర్తిఅయి ప్రారంభోత్సవానికి సిద్ధం అయినట్లు మేడ్చల్ జిల్లా ఉప వైద్య అధికారి ఆనంద్ తెలిపారు.



అల్వాల్ ప్రభుత్వ దవాఖాన ప్రాంగణంలో నిర్మాణం పూర్తి అయిన ప్రసూతి వార్డు

## మల్కాజిగిరి పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు



మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్

- మొత్తం కేసులు 21,341 విధించిన జరిమానాలు రూ.25,2835
- యువత-విద్యార్థులపైన ఎక్కువగా కేసులు నమోదు
- సిగ్నల్ జంప్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, విత్‌అవుట్ హెల్మెట్‌పై అధిక శాతం కేసులు నమోదు

**గౌతంనగర్ ,జనవరి1 :** మూడు నెలల నుండి ఇప్పటి వరకు మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 21, 341 ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు నమోదు చేశారు. ఉల్లంఘించిన వారికి విధించిన జరిమానులు రూ.25,2835 లక్షలు విధించారు. ఇందులో 80శాతం మేరకు జరిమానాలు చెల్లించారు. ఇందులో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 220మంది రూ.2,41400 లక్షల వరకు జరిమానాలు చెల్లించారు. సిగ్నల్ జంపింగ్, హెల్మెట్ లేకుండా ఎక్కువ కేసులు నమోదు అయ్యాయి. జరిమానాలను విధించిన వారిలో అధికంగా యువత, విద్యార్థులు ఉన్న ట్లు మల్కాజిగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ. వెంకటయ్య పేర్కొన్నారు. మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఏరియాలు వస్తాయి. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి రోడ్డు నియమాలను పాటించక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వాహనదారుపై కేసులు నమోదు చేయడంతో పాటు అవగాహన కల్పిస్తున్నామని ట్రాఫిక్ పోలీసులు తెలుపుతున్నారు.

### యువత జోష్‌తోనే కేసులు నమోదు



ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు ఎక్కువ శాతం యువత,విద్యార్థుల పైనే నమోదు అవుతున్నాయి. దీనికి కారణం యువత జోష్‌తో మోటార్ వైకిల్ చట్టం నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపిస్తున్నారు.18 సంవత్సరాలలోపు మైనర్లు వాహనాలు నడిపిస్తున్నారు వారిని మందలించాల్సిన తల్లిదండ్రులు ఎంకరేజ్ చేస్తున్నారు. ట్రాఫిక్ ఉల్లంఘలో భాగంగా పెనాల్టీ పాయింట్లు 12దాటితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తాం.ట్రాఫిక్ ఉల్లంఘనపై కరపత్రాలను పంచి అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి ఒక్కరిలో మార్పు వస్తేనే ట్రాఫిక్ ఉల్లంఘన, ట్రాఫిక్ అంతరాయం కాదు.

**–ఎ.వెంకటయ్య, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్**

### ముఖ్యమంత్రికి 'నూతన' శుభాకాంక్షల వెల్లువ



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు **-మల్కాజిగిరి**



నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం మల్కాజిగిరి టీఆర్ఎస్ నాయకులు జి.వి.ఎన్. సతీష్, గణేశ్, వెంకట్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. **-మల్కాజిగిరి**



నూతనం సంవత్సరం సందర్భంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తెలంగాణ రాష్ట్ర సోలార్ అసోసియేషన్ అధ్యక్షుడు బుర్ర అశోక్‌కుమార్‌గౌడ్ కలిసి పుష్పగుచ్ఛాలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **–గౌతంనగర్**

## అగ్గిపుల్లపై హ్యాపీ న్యూ ఇయర్ అక్షరాలు




అగ్గిపుల్లపై హ్యాపీ న్యూ ఇయర్ అక్షరాలు

**అల్వాల్, జనవరి1:** ఈ ఏడాది అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని అల్వాల్‌కు చెందిన సూక్ష్మ కళాకారుడు పూన ప్రదీప్‌కుమార్ అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా అగ్గిపుల్లపై హ్యాపీ న్యూ ఇయర్ అంటూ ఇంగ్లీషు అక్షరాలు లికించి అల్వాల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# నిరంతర విద్యుత్‌తో నూతనోత్సాహం

హస్తినాపురం,జనవరి 1: 2018వ సంవత్సరం మొదటి రోజు నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతర కృషితో 24 గంటలు విద్యుత్‌ను అందిస్తుండడంతో.. తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేని సంవత్సరంగా చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచిపోనుందని హస్తినాపురం కార్పొరేటర్ పద్మానాయక్, చైతన్యపురి కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు గొప్పగా నిర్వహించుకోవడంతో పాటు, ఉదయం నుంచి మొదలుకొని ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారు గృహల్లో కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ప్రజలు చేరుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొని ఆనందంగా గడిపారు. ముఖ్యంగా హస్తినాపురం, లింగోజిగూడ, చైతన్యపురి డివిజన్‌ల కార్పొరేటర్లు పద్మానాయక్, ముద్దబోయిన శ్రీనివాసరావు, జిన్నారం విఠల్‌రెడ్డిలను ప్రజలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడున్నర సంవత్సరాల్లోనే దేశంలోనే అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దిన తీరు అత్యద్భుతమైన ఘట్టంగా ఆవిష్కృతం అయ్యిందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా హస్తినాపురం కార్పొరేటర్ పద్మానాయక్ నందనవనంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా చైతన్యపురి కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి పారిశుద్ధ్య అధికారులతో, కార్మికులతో కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బోయ ఆదిలక్ష్మి, అరుణ్‌కుమార్, శోభారాణి, ప్రమీల, యాకయ్య, చిరంజీవి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ పద్మానాయక్



శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి

## నూతన విధానాలతో దేశం అభివృద్ధి

మన్సూరాబాద్, జనవరి 1: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన పారిశ్రామిక విధానాలతో దేశం అభివృద్ధిపథంలో దూసుకుపోతుందని ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ వంగా మధుసూదన్ రెడ్డి తెలిపారు. బీజేపీ ఓబీసీ మోర్చ నాగోల్ అధ్యక్షుడు కోసూరి కిషోరాచారి, నాయకులు సునీల్‌కుమార్, పంగ శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో సోమవారం నాగోల్ డివిజన్‌లో ర్యాలీలు నిర్వహించి కేంద్రంలోని బీజేపీ చేపడుతున్న అభివృద్ధికార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రమేష్‌గౌడ్, నాగోల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బద్దం బాలకృష్ణగౌడ్, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కటకం నర్సింగ్‌రావు, నాయకులు సిద్ధాల ఐలయ్య చరణ్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, లక్ష్మీ, రాజేష్‌తో పాటు పార్టీలో చేరిన వారిలో కృష్ణచైతన్య, నితిన్, సాయికిరణ్, రాముగౌడ్, మురళీచరణ్ తదితరులు ఉన్నారు.

## స్కూటర్ యాత్ర స్వాములకు ఘనస్వాగతం



స్వాములను సన్మానిస్తున్న దృశ్యం

వనస్థలిపురం, జనవరి 1: పదిరోజుల పాటు శబరిమలకు స్కూటర్ యాత్ర పూర్తి చేసి వచ్చిన అయ్యప్ప స్వాములకు ఘన స్వాగతం లభించింది. సాహెబ్‌నగర్‌కు చెందిన అయ్యప్ప మాల ధారణ స్వాములు పా రంద కృష్ణ గురుస్వామి, బంటు కృష్ణ, మణికంఠ, శ్రీనురెడ్డి, జంగారెడ్డి, కొంగరి కృష్ణ, ఆశయ్య, బాలాజీలు డిసెంబర్ 19న సాహెబ్‌నగర్ త్రినేత్రాంజనేయ స్వామి ఆలయం నుంచి స్కూటర్‌పై బయలు దేరారు. ఇరుముడితో స్కూటర్లపై శబరిమలకు చేరుకుని, స్వామివారిని దర్శించుకుని తిరిగి వచ్చారు. సోమవారం సాహెబ్‌నగర్‌కు చేరుకున్న స్వాములకు టీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు పారంద కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వాములను పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పారంద పెద్ద యాదయ్య, సాయి, శివ, వాణి, సత్య సాయి, శివసాయి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మన్సూరాబాద్: ద్వి చక్రవాహనం ఢీకొట్టిన ఘటనలో రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం హస్తినాపురం, క్రిస్టియన్‌కాలనీకి చెందిన కెతావత్ రవీందర్ (22) ఆదివారం రాత్రి 7:30 గంటల సమయంలో హస్తినాపురం, పోచమ్మ దేవాలయం వద్ద రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో బీఎన్‌రెడ్డినగర్ నుంచి సాగర్ రింగ్ రోడ్డు వైపుకు వేగంగా వెళ్తున్న యాక్టివా రవీందర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో రవీందర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ప్రైవేటు దవాఖానకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలి

హస్తినాపురం, జనవరి 1: హైదరాబాద్ నగరం అందమైన నగరంగా విరసించాలంటే ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించి అట్టి పరిమళాలు నగర వ్యాప్తం చేయాలని హస్తినాపురం కార్పొరేటర్ పద్మానాయక్ పేర్కొన్నారు. సోమవారం డివిజన్‌లోని డైమండ్ కాలనీలో స్వచ్ఛహైదరాబాద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కాలనీలో ఎక్కువగా మెకానిక్ గ్యారేజీలు, టింబర్‌డిపోలు అధికంగా ఉండడం వలన నిర్వాహకులు ఏమాత్రం స్వచ్ఛత పాటించకపోవడం వలన కాలనీ చెత్త మయంగా తయారవడమే కాకుండా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు రవీందర్, శ్రీనివాస్, జుకంటి మల్లేష్, వార్డు కమిటీ సభ్యులు సయ్యద్ పాషా, జవాన్ శంకర్, ఎస్‌ఎఫ్‌ఏ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛహైదరాబాద్‌లోపాల్గొన్న కార్పొరేటర్ పద్మానాయక్

## బీసీల చైతన్యానికి యువత సిద్ధం కావాలి



నియామక పత్రాన్ని అందజేస్తున్న సతీష్‌కుమార్‌గౌడ్

వనస్థలిపురం, జనవరి 1: అణగారిన బీసీ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు యువత సిద్ధం కావాలని తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ అన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజు యాదవ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ పత్రాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలో చాలా కులాలు రాజకీయ, సామాజికంగా ఎంతో వెనుకబడి ఉన్నారన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, ప్రభుత్వ పథకాల గురించి వారికి తెలియదని, వాటిపై అవగాహన కల్పించి చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసింహ్మ, జనార్దన్, రూపేష్, శివశంకర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరియా అనాథశ్రమంలో నూతన వేడుకలు

వనస్థలిపురం, జనవరి 1: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వనస్థలిపురం సిరియా అనాథాశ్రమంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి కేక్‌ను కట్‌చేసి, పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనాథలు, విధివంచితులకు సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆవేదన చెందకుండా విద్యలో రాణించి అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బలరాం, దిండి బాబుకుమార్, కృష్ణ, జగ్‌మోహన్, ప్రవీణ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు మిఠాయిలు తినిపిస్తున్న సతీష్‌కుమార్‌గౌడ్



మన్సూరాబాద్: ఎల్బీనగర్ రాక్‌టౌన్ కాలనీకి చెందిన గిన్నీస్ వరల్డ్ రికార్డు గ్రహీత, రచయిత, డాక్టర్ పెండెం కృష్ణకుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర గవర్నర్ నరసింహన్.

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

మన్సూరాబాద్, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారస్టేట్స్‌కాలనీలోని నాగలింగేశ్వర స్వామి దేవాలయం, సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని ఉమా నాగలింగేశ్వరస్వామి దేవాలయం, శివగంగాకాలనీలోని సదాశివేశ్వరాలయం, ఆదిత్యనగర్‌కాలనీలోని శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, విజయశ్రీకాలనీలోని శ్రీపద్మావతీ గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీరామ్‌నగర్‌కాలనీలోని సాయిబాబా దేవాలయం, మల్లికార్జుననగర్ నార్త్ కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవాలయం, శ్రీసాయినగర్ కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయం, సీఆర్ ఎన్‌క్లేవ్ కాలనీలోని పోచమ్మ తల్లి దేవాలయాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై తమ ఇష్ట దేవుళ్లకు పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

మన్సూరాబాద్, జనవరి 1: మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి వినాయక్‌నగర్‌కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కళ్లెం శంకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి జెట్టి మహేష్, ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శ్రీశైలం, సంయుక్తకార్యదర్శి బి. లక్ష్మణ్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. రంగారెడ్డి, కోశాధికారి పి. దామోదర్‌రెడ్డి, సభ్యులు ఏఆర్‌సీ రెడ్డి, కళ్లెం పెంటారెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు చుక్కమెట్టు శ్రీకాంత్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ టంగుటూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్



మన్సూరాబాద్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చండీశ్వర్‌కాలనీలోని చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, వార్డు కమిటీ సభ్యుడు కన్నా మహేష్‌కుమార్



మన్సూరాబాద్: నూతన సంవత్సరంను పురస్కరించుకుని ఎల్బీనగర్, అల్కాపురి చౌరస్తాలో కేక్‌ను కట్ చేసిన రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్‌భగవత్, చిత్రంలో జాయింట్ సీపీ తరుణ్‌జోషి, ఎల్బీనగర్ డీసీపీ వెంకటేశ్వర్‌రావు, క్రైమ్స్ డీసీపీ నాగరాజు, క్రైమ్స్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస రావు తదితరులు.



మన్సూరాబాద్: మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు సీహెచ్. మల్లారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎల్బీనగర్ లాల్‌బహదూర్‌నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్, ప్రధానకార్యదర్శి సతీష్, ఉపాధ్యక్షుడు భాస్కర్ తదితరులు.



మన్సూరాబాద్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా ప్రజాబింబం మాసపత్రికను ఆవిష్కరింపజేస్తున్న చీఫ్‌ఎడిటర్ కాచం సత్యనారాయణ.

# ఎల్‌బీనగర్

ntnews.com nthyd.com





నూతన సంవత్సరం సందర్భంగా పారిశుధ్య కార్మికులు ప్రజలు చెత్తవేసే చోట రంగవల్లులద్ది నేటి నుంచి ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, పారిశుధ్య డిపార్ట్‌మెంట్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు

**- హస్తినాపురం**



**వనస్థలిపురం:** బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ బాలాజీనగర్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు మొద్దు లచ్చిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏరియా కమిటీ సభ్యుడు ముడుపు సందీప్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



మహాపడి పూజ నిర్వహిస్తున్న స్వాములు

**చంపాపేట, జనవరి 1:** సరూర్‌నగర్ చెరువు కట్ట సమీపంలో అమ్మవారి దేవాలయం వద్ద అశోక్‌గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్పస్వామి మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. పదునెట్టంబడి పూజ, స్వామి వారికి ప్రత్యేక పూజలు, పల్లకీ సేవ నిర్వహించారు. అయ్యప్పనామ స్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



**ఆర్కేపురం:** మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం టీఆర్‌ఎస్ రంగారెడ్డి జిల్లా మైనార్టీ నాయకులు ఎస్.కె.మహ్మద్ ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ నివాసానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫారుఖ్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మారోజు రామాచారి, గణేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఓటర్ల నమోదు గడువును పెంచాలి

**కందుకూరు, జనవరి 1 :** ఓటర్ల నమోదు గడవును పెంచి తిరిగి రీ సర్వే నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధక్షుడు బొక్క నర్సింహారెడ్డి కోరారు. జిల్లాలో పెద్ద ఎత్తున బీఎల్‌ఓలు ఓటర్లను తొలగిచారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ గత నెల 31వ తేదీ వరకు గడువు విధించడంతో తొలగించిన ఓటర్లకు అన్యాయం జరుగుతుందని అందుకోసం గడువును పెంచి న్యాయం చేయాల్సిందిగా ఆయన కోరారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మ అంజిరెడ్డి, నాయకులు బొక్క సత్యానారాయణరెడ్డి, భూమిరెడ్డి ఆగిరెడ్డిలతో కలిసి మాట్లాడుతూ, ఓటరు సవరణ కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా అంగన్‌వాడీ, వీఆర్‌ఓలు, పంచాయతీల కార్యదర్శులకు ట్యాబ్‌లు ఇచ్చి ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించి ఎక్కడి ఓటర్లను అక్కడే నమోదు చేసి లేని పక్షంలో తొలగించాలని అధికారులు సూచించగా, వీరు మాత్రం ఇంటి వద్దే అన్ని కానిచ్చారన్నారు. మృతి చెందిన వారి ఓట్లను అలానే ఉంచారు. దీంతో అనేక గ్రామాల్లో వాస్తవంగా ఉన్న పేర్లను తొలగించినట్లు చెప్పారు. ఎక్కువ శాతం మహేశ్వరం, ఎల్‌బీనగర్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో ఓటర్లను తొలగిచారని తెలిపారు. ఈ నియోజక వర్గాల్లో రీ సర్వే నిర్వహించాలని కోరారు.



# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**హయత్‌నగర్, జనవరి 1 :** హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి సోమవారం జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులతో కలిసి ఆటోనగర్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హస్తినాపురం కార్పొరేటర్ రామవత్ పద్మానాయక్ హాజరై కార్పొరేటర్‌తో కలిసి కేక్ కట్ చేసి పారిశుధ్య కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఎల్లమ్మకు రూ.5 వేలు నగుదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పారిశుధ్య కార్మికులకు మంచి జరగాలని ఆకాంక్షించారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా చురుగ్గా పని చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణతో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోట రవీందర్‌రెడ్డి, ఎంవి.రావు, గడ్డం బాలు, ఎస్‌ఎఫ్‌ఏలు నవీన్, పి.రాకేష్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. అలాగే హయత్‌నగర్ డివిజన్‌లోని రాఘవేంద్ర నగర్ కాలనీలోని చర్చిలో క్రైస్తవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో కార్పొరేటర్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్టియన్ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్యామ్ బాబు, అబ్రాహం, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు. అదేవిధంగా బంజారా కాలనీ నాయకులు బానవత్ దేవ్రాం నాయక్, శంకర్‌నాయక్, రాజునాయక్, మోహన్‌నాయక్, శివ నాయక్, లక్ష్మణ్ నాయక్‌లు కార్పొరేటర్‌ణు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్లు సామ తిరుమలరెడ్డి, రామవత్ పద్మానాయక్

## భక్తులతో కిక్కిరిసిన సూర్యానందాశ్రమం

**నమస్తే తెలంగాణ-సిటీబ్యూరో:** కొత్త సంవత్సరం సందర్భంగా నాగోల్, మత్తుగూడలోని సూర్యానందాశ్రమం భక్తులతో కిక్కిరిసింది. ఆశ్రమంలో కొలువైన శ్రీకాత్యాయినీ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. నూతన సంవత్సరం మొదటి రోజు అమ్మవారిని దర్శించుకుంటే సంవత్సరమంతా శుభమే జరుగుతుందని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా జనవరి 1న అమ్మవారిని దర్శించుకునేందుకు నగరంతో పాటు రాష్ట నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారని శక్తి మంత్ర పీఠం పీఠాధిపతులు ఠాగూర్ సూర్య ప్రతాప్‌సింగ్ మహరాజ్ తెలిపారు. ఉప పీఠాధిపతులు ప్రముఖ సాఫ్ట్‌వేర్ నిపుణులు ఠాగూర్ సుధీర్‌సింగ్ మహారాజ్, ప్రముఖ రేడియాలజిస్టు డా.ఠాగూర్ సునీల్‌సంగ్, సైక్రియాట్రిస్ట్ డా.ఠాగూర్ శక్తిసింగ్ మహారాజ్, వారి శిష్యులు రాజుమనోహర్ తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

## తెలంగాణ జాగృతిలో పలువురి చేరిక



తెలంగాణ జాగృతిలో చేరిన వారితో అర్చన సేనాపతి, ఖాసీం

**ఆర్కేపురం, జనవరి 1 :** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ అర్చన సేనాపతి అన్నారు. సోమవారం ఎన్టీఆర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ జాగృతి ఆర్కేపురం డివిజన్ కన్వీనర్ షేక్ ఖాసీం, కో-కన్వీనర్ సందీప్ ఆధ్వర్యంలో ఆర్కేపురంకు చెందిన మహిళలు, యువత పెద్ద ఎత్తున తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్చన హాజరై వారికి జాగృతి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ నిరుపేదల అభ్యున్నతికి ఎల్లవేళలా పాటు పడుతూ వారి కోసం ఎన్నో మంచి పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు.అనంతరం తెలంగాణ జాగృతి నూతన సంవత్సరం 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దాసరి బాలప్ప, సౌజన్య, రంగ శ్రీనివాస్, యామ మని, యాసిమ్, అబ్దుల్ మన్నన్, సైయ్యద్, సాయి, నరేష్, సాదిక్, సుధ పాల్గొన్నారు.

## నూతన సంబురాలు చేసుకున్న కార్మికులు

**హస్తినాపురం,జనవరి 1:** లింగోజిగూడ డివిజన్ పరిధిలోని ఎల్‌బీనగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ వెనుక సీఎం రోడ్డులో చెత్త డంపు ఉండేది. ఇట్టి డంపు వలన విద్యార్థులు ఊపిరితీసుకోవడానికి ఇబ్బందులకు గురయ్యేవారు. ఈసమస్య 30 సంవత్సరాలు ఇలానే ఉంది. ఎవరూ పట్టించుకోకపోవడంతో చెడు వాసనకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనే విషయాన్ని.. ఎల్‌బీనగర్ డిప్యూటీ కమిషనర్ కాండూరి విజయకృష్ణ దృష్టికి ఎస్‌బీహెచ్ కాలనీ మాజీ అధ్యక్షుడు పెద్ది సుధాకర్‌నేత తీసుకువచ్చారు. సమస్యను పరిశీలించిన డీసీ గత నెల 25వ తేదీన యుద్ధప్రాతిపదికన డంపింగ్ పాయింట్‌ను తొలగింపజేసి 3 దశాబ్దాల సమస్యలను తీర్చి అందరి మన్ననలు, విద్యార్థుల ఆప్యాయతను పొందారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సానిటరీ విభాగం ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ అజీముద్దిన్, సానిటరీ జవాన్‌లు శంకర్, అంజయ్య, ఎస్‌ఎఫ్‌ఏలు ప్రకాశ్, శివా, ఆనంద్ పాల్గొన్నారు.



సంబురాలు చేసుకుంటున్న కార్మికులు

## పేకాట రాయుళ్లు అరెస్టు

**మన్సూరాబాద్, జనవరి 1:** పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 22, 300 వేల నగదు, 10 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ మారయ్య కథనం ప్రకారం ఎల్బీనగర్, బైరామల్‌గూడ, జీజేఆర్ గార్డెన్ సమీపంలోని సరళ పార్కింగ్‌లోని ఓ రూమ్‌లో కొందరు వ్యక్తులు మద్యం తాగుతూ పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. పేకాట ఆడుతున్న కర్మన్‌ఘాట్, దుర్గానగర్‌కు చెందిన బెక్కరి లక్ష్మారెడ్డి (47), బీహార్, బెడౌలీ, బనియాపూర్‌కు చెందిన శ్యామ్‌దేవ్‌రాయ్ (44), నందకిషోర్ యాదవ్ (34), ఆమన్‌గల్, ఆకుతోటపల్లికి చెందిన కొప్పుల వెంకటయ్య (45), చంద్రాయణ్‌గుట్టకు చెందిన సయ్యద్ హబీబ్ హుస్సేన్ (36), సంతోష్‌నగర్, మోయిన్‌బాగ్‌కు చెందిన ఎండీ ఫదల్‌అహ్మద్ (45), బాబానగర్‌కు చెందిన సయ్యద్ బాసిత్ (36), ఓంకార్‌నగర్‌కు చెందిన ఎండీ పాష (50), యాకత్‌పురకు చెందిన మహ్మద్ మహబూబ్ (45)లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## ఘనంగా అయ్యప్ప ఇరుముడి పూజ



శబరికి యాత్రకు బయలు దేరిన అయ్యప్ప స్వాములు

**కందుకూరు, జనవరి 1 :** మండల పరిధిలోని కొత్తగూడలో అయ్యప్ప మహ పడి ఇరుముడి పూజలను ఘనంగా నిర్వహించారు.చంద్ర నాయర్, ఎట్టయ్య, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ గురుసాముల సమక్షంలో ముందుగా అయ్యప్పకు గణపతి, సుబ్రమణ్య స్వామి, అభిషేకాలు చేసిన అనంతరం గ్రామంలో మాలల ధరించి 41రోజులు దీక్షలు పూర్తి చేసిన 26మంది అయ్యప్పలకు ఇరుముడి కట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, కందుకూరు పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ ప్రభాకర్, సర్పంచ్ యాదయ్య, మాజీ సర్పంచ్ పాండు, నాయకులు నరేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ అధ్యక్షుడు సామ ప్రకాష్‌రెడ్డి, తల్లోజు లక్ష్మణాచారి, వార్డు నెంబరు శ్రీధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మయ్య, వెంకటేష్‌గౌడ్, సుదాకర్‌రెడ్డి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మ అంజిరెడ్డి, బొక్క సత్యనారాయణరెడ్డి, తిరుపతిరెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు మమత, శ్రీధర్‌రెడ్డి, ప్రవళిక, అశ్విని, గుగుస్వాములు సాధ మల్లారెడ్డి, సౌడపు శేఖర్‌గౌడ్, సాధ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



**మహేశ్వరం:** 2017 సంవత్సరానికి మహేశ్వరం మండల ప్రజలు వీడ్కోలు పలికి 2018 సంవత్సరాన్ని స్వాగతించారు. కార్యకర్తలు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని కలిసి బోకేలు ఇచ్చి నూతన సంవత్సర సుభాకాంక్షలు తెలిపారు.

మహేశ్వరం
ntnews.com nthyd.com



**బడంగ్‌పేట:** మహేశ్వరం నియోజక వర్గం మాజీ ఇన్‌చార్జి కొత్త మనోహర్‌రెడ్డి, శివప్రసాద్ సోమవారం హోం శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి నివాసానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మీర్‌పేటలో ఉన్న ఆర్ఎంపీ వైద్యులు జె.వెంకటేష్, మోహన్‌తదితరులు ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిని కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి కొత్త మనోహర్‌రెడ్డి, చిక్కుళ శివ ప్రసాద్ -ఆర్కేపురం,

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కందుకూరు, జనవరి 1** : కొత్త సంవత్సర సంబురాలు అంబరాన్నంటాయి. స్నేహితులు, బంధువులు ఒకరికొకరు స్వీట్లను పంచుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కందుకూరు టీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని కలిసి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఉదయం మండల అధ్యక్షుడు పున్న భిక్షపతి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మూల హన్మంత్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అందుగుల సత్యనారాయణ, సర్పంచ్‌లు గోవర్ధన్, జయేందర్, మార్కెట్ డైరెక్టరు పొట్టి ఆనంద్, నాయకులు కిషన్, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, క్రిష్ణ, వెంకటేష్‌గౌడ్, రామక్రిష్ణరెడ్డి, సురేష్, అంజద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని కలిసిన టీఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్ వసంత

**కేంద్రమాజీ మంత్రిని కలిసిన జడ్పీటీసీ**

కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డిని జడ్పీటీసీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు రేవంత్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాములు నాయక్‌లు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు.

**బడంగ్‌పేట:** మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు సోమవారం ఆయన నివాసానికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కమిషనర్ వసంత, చైర్మన్ సామ నర్సింహాగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొర్ర జగన్‌రెడ్డి, వెంకటేష్, కమిషనర్ శ్రీహరి, తదితరులు ఉన్నారు.




## క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

**బడంగ్‌పేట, జనవరి1(నమస్తే తెలంగాణ):** బండ్ల గూడ ఖాల్సా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి పథంలో నడుస్తుందని రంగారెడ్డి జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి అన్నారు. బడంగ్‌పేట నగర పంచాయతీ పరిధిలోని బాలాపూర్‌లో ఉన్న బండ్ల గూడా ఖాల్సాలో సోమవారం 2018 క్యాలండర్, డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెంటారెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాలు, రైతుల సహకారంతో బ్యాంక్‌ను జిల్లాలోనే ప్రథమస్థానంలోకి తీసుకు వచ్చామన్నారు. మహిళలు,రైతులకు అనేక రకాల రుణాలు ఇస్తున్నామని ఆయన అన్నారు. బాలగణేష్ పథకం ప్రవేశ పెట్టామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ ఇబ్రాం రాములు, డైరెక్టర్లు శ్రీనివాస్, సింగిరెడ్డి దయాకర్‌రెడ్డి,గుడ్ల కొమరయ్య, నర్సింహ, కె.దశరథ్, శ్రీనివాస్‌రెడ్డి, బండరాములు,అండాలు అధికారులు ఈశ్వర్, ఎర్ర జైయింద్ ఉన్నారు.



క్యాలండర్, డైరీ ఆవిష్కరిస్తున్న చైర్మన్ పెంటారెడ్డి

## తడి పొడి చెత్తను వేరు చేయండి

**బడంగ్‌పేట, జనవరి1(నమస్తే తెలంగాణ):** ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్తను వేరు చేసి చెత్త బుట్టల్లో వేయాలని బడంగ్‌పేట నగర పంచాయతీ చైర్మన్ సామ నర్సింహాగౌడ్ అన్నారు. బడంగ్‌పేట నగర పంచాయతీ పరిధిలోని బాలాపూర్‌లో సోమవారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. తడి పొడి చెత్తను వేరు చేయడానికి ప్రభుత్వం రెండు చెత్త బుట్టలను అందజేశమన్నారు. వైఎస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి మాట్లాడుతూ అందరూ అనుకుంటేనే స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం విజయవంతమవుతుందన్నారు. కౌన్సిలర్ ఇబ్రాం శేఖర్, ఎర్రమహేశ్వరి జైయింద్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా కాలనీలో పర్యటించాలని అన్నారు. కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి,మెనేజర్ వెంకటేష్,షానిటేషన్ అధికారి వంకాలయ యాదగిరి, స్వచ్ఛ సర్వేక్షణ్ కోర్డినేటర్ శామ్‌ప్రసాద్, శ్రీనివాస్, సాయి,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ సామ నర్సింహాగౌడ్

## సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**బడంగ్‌పేట,జనవరి1(నమస్తే తెలంగాణ):** ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకుంటే సమాజంలో మార్పు వస్తుందని మీర్‌పేట ఎంపీటీసీ దిండు స్మృతి భూపేష్ గౌడ్ అన్నారు. బడంగ్‌పేట నగర పంచాయతి పరిధిలోని నాదర్‌గుల్‌లో ఉన్న ప్యారం విజయ భారతీ అనాథ ఆశ్రమంలో దిండు స్మృతి జన్మదినం సందర్భంగా అనాథ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, ప్లేట్స్, పండ్లు అందజేశారు. విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వేముల ఎల్లమ్మ,దిండు భూపేష్ గౌడ్, అడప రవి, దిండు శంకర్ గౌడ్, వేముల విజయ్, వేముల నర్సింహ, కిరణ్, సాయిగౌడ్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం




## కార్మికులకు అండగా బీఎమ్మెఎస్

**మహేశ్వరం, జనవరి 1:** మండలంలోని అన్ని గ్రామాల బీఎమ్మెస్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ ఎం. బాలస్వామి, జిల్లా కార్యదర్శి డి. నరేందర్, సంఘటన కార్యదర్శి టి. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. సమావేశం అనంతరం భవన నిర్మాణ బీఎమ్మెస్ మండల కమిటీ నియమించారు. బీఎమ్మెస్ మండల వర్కింగ్ అధ్యక్షులుగా కె.నర్సింగ్‌రావు, సిహెచ్.రామారావు, ఉపాధ్యక్షులు ఎం. మల్లేశం, ఎస్.గిరి, డి. మహేశ్, మంఖాల సత్యం, ప్రధానకార్యదర్శిగా ఎం. జానకిరామ్, సహాయ కార్యదర్శులుగా పి. కృష్ణ, డి. పరమేశ్, కె.సురేశ్, ఎస్. శివ, సీహెచ్. వివకుమార్, కోశాధికారిగా కె.కుశలయ్య ఎన్నుకున్నారు.



సమావేశమైన బీఎమ్మెస్ భవన నిర్మాణ కార్మికులు



నూతన సంవత్సరం సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేస్తున్న నాయకులు. ఈకార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పునుంతల శ్రీనివాస్, మంఖాల్ గ్రామ అధ్యక్షుడు బూడిద శ్రీకాంత్‌గౌడ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాములు యాదవ్, బాకి ప్రకాశ్, వార్డు సభ్యులు కుమార్‌సాగర్, శామ్యూల్‌రాజ్, బాదావత్ రవినాయక్, ఎండీ బషీర్,బాకి మంఖయ్య, బి. సందీప్, సంతోష్‌నాయక్, రంజిత్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, వినయ్‌కుమార్ ఉన్నారు

-మహేశ్వరం

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**పహాడీషరీఫ్:** అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ జల్‌పల్లి గ్రామ అధ్యక్షుడు దూడల సుధాకర్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అన్నివర్గాల పేద మహిళల వివాహాల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రాష్ట్రంలోని ఉన్న అన్ని చెరువుల అభివృద్ధికోసం మిషన్ కాకతీయ పనులు, ప్రజల దాహార్తిని తీర్చడంలో భాగంగా ఇంటింటికీ తాగు నీరు అందివ్వడానికి గ్రామ గ్రామానా మిషన్ భగీరథ ట్యాంకుల నిర్మాణం, వృద్ధులకు, వికలాంగులకు, ఆసరా ఫించన్లు పెంచిన ఘనత, భర్త నుండి విడిపోయి ఒంటరిగా జీవిస్తున్న మహిళలకు ఒక అన్నగా వారికి ఫించన్లు, స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా ప్రతి ఇంటింటికీ మరుగుదొడ్లు నిర్మాణం చేపడుతున్నారన్నారు.

## 5న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**మహేశ్వరం, జనవరి 1:** ఈనెల 5న మహేశ్వరం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నీరజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల, జిల్లా ప్రాదేశిక సభ్యులు (ఎంపీటీసీలు, జడ్పీటీసీ), గ్రామ సర్పంచ్‌లు, సంబంధిత శాఖల డివిజన్, మండల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈసమావేశంలో 22 అంశాలపై చర్చనీయాంశం జరగనున్నట్లు తెలిపారు.



# జోష్‌ఫుల్‌గా న్యూ ఇయర్ వేడుకలు


మణికొండ : మిమిక్రీతో ప్రేక్షకులను అలరిస్తున్న శివారెడ్డి

- ట్రెజర్ ఐ ల్యాండ్‌లో ఈఐపీఎల్ సంస్థ ఫ్యామిలీ సంబురాలు
- ప్రేక్షకులను అలరించిన ప్రముఖ సినీ ఆర్టిస్టులు శివారెడ్డి, కరుణ,చిత్రలేఖ
- ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు ప్రజలు

**మణికొండ, నమస్తే తెలంగాణ/ రాజేంద్రనగర్/ శంషాబాద్/శంషాబాద్‌రూరల్ :** నూతన సంవత్సర వేడుకలు జోష్‌ఫుల్‌గా.. జరిగాయి. కొత్త సంవత్సరం-2018కు స్వాగతం పలికేందుకు అన్నివర్గాల ప్రజలు ఉత్సాహభరితంగా సంబురాలను జరుపుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని గండిపేట, రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాల పరిధిలోని పలు రిసార్టులు, స్టార్‌హోట ల్స్, ఫాంహౌస్‌ల్లో నూతన సంవత్సర వేడుకలను ఘ నంగా నిర్వహించారు.

**ట్రెజర్ ఐ ల్యాండ్‌లో సంబురాలు..** ప్రముఖ నిర్మాణరంగ సంస్థ ఈఐపీఎల్ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను ఆదివారం రాత్రి గండిపేటలోని ట్రెజర్ ఐ ల్యాండ్ రిసార్టులో ఘ నంగా నిర్వహించారు. ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్టు, నటుడు శివారెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై ప్రేక్షకులను అనంద సాగరంలో ముంచెత్తారు. అదేవిధంగా గాయకులు కరుణ, చిత్రలేఖ మానస, సిందు, కిరణ్, డ్యాన్స్ బృందం ప్రదర్శనలతో ఇఐపీఎల్ ఉద్యోగుల్లో నూతనోత్తేజాన్ని నింపారు. ఇపీఐఎల్ సంస్థ ప్రతినిధులు శేఖర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఇఐపీఎల్ సంస్థ యాజమాన్యం,ఉద్యోగులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారు జాము వరకు నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

**ప్రముఖులకు శుభాకాంక్షలు...** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వివిధ రాజకీయ పార్టీల నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, మంత్రి పి.మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ కె.స్వామిగౌడ్, మాజీ మంత్రి పి.సబితారెడ్డిలతో పాటు కార్పొరేటర్లు తోకల శ్రీనివాస్‌రెడ్డి, కోరని శ్రీలత, రావుల విజయలకు నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు జాగృతి నాయకులు రగడంపల్లి శ్రావణ్, విజయ్‌కుమార్, ఎల్లప్ప, రవీందర్, యాదగిరి, స్వాములు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్‌రెడ్డి, ఇఎన్.అశోక్ కుమార్, కోరని బాల్‌రాజ్, కోరని సదానంద్, జాలిగం చిత్తారి, సామ ఇంద్రపాల్‌రెడ్డి, ఎస్.రరీందర్‌రెడ్డి, ఎ.సదాలక్ష్మీలు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

**శంషాబాద్ రూరల్ :** రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డిలకు గొల్లపల్లి సర్పంచ్ జిట్టె సిద్ధులు ఆధ్వర్యంలో వారి ఇంటికి చేరుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


మణికొండ : కార్యక్రమంలో పాల్గొన్న ఇఐపీఎల్ సంస్థ ఉద్యోగులు


రాజేంద్రనగర్ : కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ప్రేందాస్‌గౌడ్


శంషాబాద్‌రూరల్ : జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న గొల్లపల్లి సర్పంచ్ సిద్ధులు, తదితరులు


రాజేంద్రనగర్ : మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


శంషాబాద్‌రూరల్ : ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తొండుపల్లి సర్పంచ్ బక్క రత్నం, తదితరులు


మణికొండ : నార్సింగి గ్రామసర్పంచ్ క్యాతం ప్రసన్నఅశోక్‌యాదవ్‌కు గామ మహిళలు పెద్ద ఎత్తున ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు


శంషాబాద్ : మన్నా మినిస్ట్రిప్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ సిద్ధేశ్వర్


రాజేంద్రనగర్ : ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న జాగృతి నాయకులు


రాజేంద్రనగర్ : ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న అత్తాపూర్ డివిజన్ నాయకులు

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డి, టీచర్స్ యూనియన్ సంఘాల నాయకులు

**బండ్లగూడ, జనవరి1:** తెలంగాణ ఐఖ్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన క్యాలండర్‌ను జిల్లా చైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి, చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలు టీచర్స్ యూనియన్ సంఘాల ముఖ్యనాయకులు సోమవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్స్ ఎడిటర్ పి.మాణిక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి గాలయ్య, కోశాధికారి శ్రీధర్,మేడ్చెల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, రాజేంద్రనగర్, గండిపేట మండలా అధ్యక్షులు భీంరెడ్డి,టెలీశ్వరయ్యలు సోమవారం మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## శారదాధామంలో ప్రతిభా విద్యార్థులకు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు ప్రారంభం


బండ్లగూడ శారదాధామంలో శిక్షణ తరగతులలో పాల్గొన్న విద్యార్థులు

**బండ్లగూడ, జనవరి1:** జీవితంలో నిత్య క్రమశిక్షణను అలవాటు చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ ఉంటుందని విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి అన్నారు. బండ్లగూడలోని శ్రీ శారదాధామంలో ప్రతిభ కలిగిన పదోతరగతి విద్యార్థులకు రాష్ట్ర శిక్షణాశిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. శిశుమందిరాల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్త శిశుమందిరాల నుంచి 142 మంది విద్యార్థులు ఎంపిక చేసి 10 రోజుల పాటు ఈ శిక్షణాశిబిరాలను నిర్వహిస్తున్నటుల వెల్లడించారు. భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి యుగంధర్ రెడ్డి, శ్రీసరస్వతీ పీఠం రాష్ట్ర సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు, కృష్ణమాచార్యులు, గంగాధరరెడ్డి పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్

ntnews.com nthyd.com

## వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వడం హర్షించదగ్గవిషయం : దండు ఇస్తారి



సుల్తాన్‌పల్లిలో బోరు మోటర్‌ను పరిశీలిస్తున్న దండు ఇస్తారి, తదితరులు

**శంషాబాద్ రూరల్ :** వ్యవసాయానికి 24గంటల నితరంతర కరెంట్ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు దండు ఇస్తారి అన్నారు. సోమవారం మండలంలోని సుల్తాన్‌పల్లి గ్రామంలోని వ్యవసాయ పొలాల్లో తిరిగి పలువురు రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు బి ఈశ్వరయ్య,కృష్ణ, చాకలి వీరేశం,కావలి నర్సింహ,యాదయ్య, వెంకటేశ్,రైతు సంఘం నాయకుడు హగిరెడ్డిలతో పాటు పలువురు మహిళ రైతులు ఉన్నారు.

## శంషాబాద్‌లో వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ



అయ్యప్పస్వామి మహాపడిపూజ నిర్వహిస్తున్న మండల అయ్యప్ప సేవాసమితి అధ్యక్షుడు గణేష్‌గుప్త

**శంషాబాద్ :** శంషాబాద్‌లోని మహిళా మండలి ప్రాంగణం మారుమ్రోగింది. శంషాబాద్ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో గురు స్వాములు ఆర్.గణేష్ గుప్త గురుస్వామి, బాబు స్వాముల నేతృత్వంలో అయ్యప్ప స్వాములు సోమవారం సామూహిక మహాపడిపూజ నిర్వహించారు.



కాంగ్రెస్ పార్టీ హైదర్‌గూడ ఎర్రబోడ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా టి.రాంబాబు నియమితులయ్యారు. సోమవారం మాజీ హోంమంత్రి పి.సబితారెడ్డి నియామక పత్రాన్ని అందజేసినట్లు రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు కోరని బాల్‌రాజ్ తెలిపారు. అఖిలేశ్ తదితరులు పాల్గొన్నారు.
– రాజేంద్రనగర్, జనవరి 1



## వట్టినాగులపల్లిలో 13న ముగ్గుల పోటీలు

**మణికొండ, నమస్తే తెలంగాణ :** సంక్రాంతి పండగను పురస్కరించుకుని గండిపేట మండలం వట్టినాగులపల్లి గ్రామంలో మండలస్థాయి ముగ్గుల పోటీల లో భాగంగా ఈనెల 13 న మండలస్థాయి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు శ్రీ శివసేవా సమితి యువజన సంఘ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ముగ్గుల పోటీలల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గలవారు 9912274586 నెంబర్‌లో సంప్రదించవచ్చు.

# పాతకు స్వస్తి కొత్తకు స్వాగతం

- ఆదర్శవంతమైన పథకాలతో బంగారు తెలంగాణ వైపు అడుగులు
- నియోజకవర్గంలోని చెరువులకు జలకళ
- అన్నివర్గాల ప్రజల్లో ప్రభుత్వానికి విశేషమైన ఆదరణ
- ముగిసిన 2017
- 2018కి స్వాగతం

**మణికొండ, నమస్తే తెలంగాణ :** పాత సంవత్సరం 2017కు స్వస్తి పలికి కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ గతసంవత్సర అభివృద్ధిలో భాగంగా హార భద్రత, హాస్టళ్లకు సన్నబియ్యం, ఆసరా, గ్రామజ్యోతి, మిషన్‌కాకతీయ, మిషన్‌భగీరథ, డబుల్‌బెడ్ రూంలు, హరితహారం, స్వచ్ఛతెలంగాణ ఇలా కనీవిని ఎరగని సంక్షేమ అభివృద్ధి, ఆదర్శ పథకాలకు వేదికైయింది. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సహ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు గ్రామాలను దత్తత తీసుకోవడం మొదలు వివిధ పథకాలపై సమీక్షలు, క్షేత్రస్థాయి పర్యటనలు, సందర్శనల ద్వారా ప్రజలతో మమేకమవుతూ సాగిన టీఆర్‌ఎస్ ప్రభుత్వ పనితీరు పరిపాలనకు కొత్త అర్థం చెప్పింది. వివిధ వర్గాల సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో లక్షలాది మంది మోముల్లో చిరునవ్వు నింపే ప్రయత్నం చేసింది. ఏడాది చివరన రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గంలో రెడ్డి కులసంఘాలకు, గొల్ల, కురుమల సంఘాలకు పదెకరాల చొప్పున పదికోట్ల నిధులతో సంక్షేమ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టి బహిరంగసభతో టీఆర్‌ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపారు. దీంతో పాటు సంతోషం వెంటే దుఃఖాలు, విజయాల వెంటే అపజయాలు, ఇంకా పలు ప్రమాదాలు వ్యక్తిగతంగా కొందరికి మోదం, ఇంకొందరికి ఖేదం మిగిల్చాయి. 2017కు వీడ్కోలు చెప్పి ఈ ఏడాది చోటుచేసుకున్న పలు కీలక సంఘటనలను ఒక్కసారి అవలోకనం చేసుకుందాం!



కురుమయాదవుల సంక్షేమ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజాసంక్షేమానికే పెద్దపీట వేస్తూ వస్తోంది. ఈక్రమంలోనే 2017 సంవత్సరంలో ప్రజోపకరమైన అంశాలల్లో ప్రధానమైనది. వసతిగృహాలల్లో సన్న బియ్యం పంపిణీ, అర్హులైన వారందరికీ రూ.1000 ఆసరా పింఛన్లు ఇవ్వడం, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'మిషన్‌కాకతీయ పేరుతో మరుగున పడిన చారిత్రాత్మక చెరువుల మరమ్మతులతో బృహత్తరమైన కార్యక్రమాలకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టి దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమ ఫలితాలను కూడా వర్షాకాలంలో అద్భుతంగా కన్పించాయి. జలకళలతో చెరువులు సంతరించుకున్నాయి. ఒక్క రాజేంద్రనగర్ నియోజకవర్గంలోనే వందకు పైగా చెరువులకు పూర్వకళ తీసుకువచ్చేందుకు సుమారు రూ.30కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించడం విశేషం. అంతేగాక నిరంతర విద్యుత్ సరఫరాలో ప్రభుత్వం ఈఏడాది సంపూర్ణంగా సక్సెస్ సాధించిందని చెప్పాలి. ఎప్పుడో పదినిమిషాల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందంటే ఎక్కువ. క్లిష్టమైన పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. అదేవిధంగా విలువైన ప్రభుత్వ భూములను పరిరక్షించి సుమారు రూ.500 కోట్ల నిధులను సమకూర్చేందుకు రాజేంద్రనగర్/గండిపేట మండలంలోని భూములను రెవెన్యూ అధికారులు పరిరక్షణ చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఈ గతేడాది నవంబర్‌మాసంలో అక్రమ భవన నిర్మాణాల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం జీవో 58, 59లను జారీచేసింది. దీనితో పాటు 125 గజాల స్థలాలల్లో నిర్మితమైన ఇళ్లకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశాన్ని కల్పించింది. గతేడాదితో పోల్చితే 2017లో తెలంగాణ ప్రభుత్వం నియోజకవర్గ ప్రజలకు ఊహించని స్థాయిలో సంక్షేమ ఫలాలను అందజేసింది. అదేవిధంగా భూ ప్రక్షాళన కార్యక్రమాలతో పాటు డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది.





ఖానాపూర్‌లో మిషన్ భగీరథ కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే(ఫైల్)

ఇంటింటా నీటి కనెక్షన్ల కోసం మిషన్ భగీరథ కార్యక్రమాలను వేగవంతం చేసింది.

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోనూ రెండవ ఏడాదిలో చరిత్రలో నిలిచిపోయే పలు ప్రభుత్వ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేశారు. వీటిలో ప్రధానంగా మిషన్ కాకతీయ, స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమాలు ప్రధానమైవని చెప్పవచ్చు. అదే విధంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో మోడల్ మార్కెట్లు, బస్‌బేలు, వంద రోజుల ప్రణాళికలు, స్వచ్ఛ హైదరాబాద్, నిరుద్యోగులు, మహిళా గ్రుపులు, వికలాంగుల సమైఖ్యాలకు రుణాల పంపిణీ, మినీ ఫంక్షన్‌హాల్స్, డ్రైవర్ కం ఓనర్, కాలనీ, బస్తీల్లో ఇంటింటా చెత్తను తరలించేందుకు ఆటోలు పంపిణీ, చెత్తను వేసేందుకు ప్లాస్టిక్ డబ్బాల( డస్ట్‌బీన్స్) పంపిణీతో పాటు స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన పర్చుతూ బస్తీలకు వచ్చి సమస్యలు పరిష్కారించేందుకు కృషిచేశారు. సర్కిల్ పరిధిలో రూ. 2కోట్ల నిధులు మంజూరు చేసి అనేక కార్యక్రమాలకు సర్కారు శ్రీకారం చుట్టింది. అదే విధంగా ప్రభుత్వ పాఠశాల్లో తరగతులకు డిజిటల్ క్లాసులు, ప్రతి విద్యార్థికి ఆధార్ నమోదు, ఎస్సీ, ఎస్టీలకు 10 శాతం స్కాలర్‌షిప్‌ల పంపిణీ పథకాలు అందుబాటులోకి వచ్చాయి. త్వరలోనే మరిన్ని పథకాలు అందుబాటులోకి రానున్నాయి.2016 ఏడాదిలో ప్రభుత్వం అనేక ప్రజాసంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడంపై ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

**నేరాలు...ఘోరాలు..** ఈ ఏడాదిలో నేరాలు ఘోరాల విషయానికి వస్తే ఆస్తి అపహరణ, బంధిపోటు, దోపిడి, పగటి దొంగతనాలు, రాత్రి దొంగతనాలు, వాహన దొంగలు, పశువుల దొంగలు, ఇంటి దొంగతనాలు, గొలుసు దొంగతనాలు గతేడాదితో పోల్చితే చాలా వరకు తగ్గిపోయని పోలీసుల రికార్డులు చెబుతున్నాయి.అదేవిధంగా హత్యలు, వరకట్న హత్యలు, మాన భంగాలు, హత్యా ప్రయత్నాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై వేధింపులు, ఎక్సైజ్ కేసులు, అదృశ్యమైన కేసులు సగటున 23 శాతం వరకు మాత్రమే నియోజకవర్గ వ్యాప్తంగా నమోదైయ్యాయి. గతేడాదితో పోల్చితే చాలా వరకు తగ్గిపోయాయి. ఇందుకు ప్రస్తుత పోలిసింగ్‌లో వచ్చిన మార్పులే కారణమని ఆ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇక గతానికి వీడ్కోలు చెపుతూ కొత్త ఏడాది (2018)కి ఆహ్వానం పలుకుదాం.



హరితహారంలో నాటిన మొక్కలు

# రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త



అయ్యప్పసొసైటీ అంతర్గత రోడ్లపై దర్శనమిస్తున్న వ్యర్థాలు

**చందానాయక్ తండా, అయ్యప్ప సొసైటీ రోడ్లపై చెత్త, వ్యర్థాలతో దర్శనం**

**- చెత్తను డంప్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది**

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**- సమస్య పరిష్కరించాలని వేడుకోలు**

**మాదాపూర్, జనవరి 1 :** స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చే దిశగా అడుగులు వేస్తుంటే అధికారులు మాత్రం నామమాత్రపు పనులను చేస్తున్నారు. అంతర్జాతీయ సదస్సులకు నిలయమైన మాదాపూర్‌లోని పలు కాలనీల్లో ఎక్కడ చూసినా రోడ్డుపై చెత్త, వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. హైటెక్‌సిటీకి కూతవేటు దూరంలో ఉన్న చందానాయక్‌తండా, అయ్యప్పసొసటీ రోడ్లపై చెత్త, వ్యర్థాలతో కలిసిన మురుగు కనుబడుతుంది. ప్రభుత్వం అభివృద్ధి వైపు దూసుకుపోతూ కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ అధికారుల అలసత్వంతో చెత్త, వ్యర్థాలు రోడ్లపై కుప్పలుతెప్పలుగా పేరుకుపోతున్నాయి. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారులకు ఏమాత్రం కనపడడంలేదు. పరిసరాల్లో రోడ్లపై చెత్త అస్తవ్యస్తంగా మారింది. కాలనీ వాసులకు జీహెచ్ఎంసీ అధికారులు కేటాయించిన స్థలాల్లో చెత్తను వేస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు డంప్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు పారిశుధ్య కార్మికులు.. ప్రక్కనే ప్రార్థన మందిరాలు, చాట్‌బండార్‌లు ఉన్నప్పటికీ వాటి ప్రక్కనే చెత్త, వ్యర్థాలను వేస్తున్నారు. పరిసరాలలో చెత్త ఎక్కడికక్కడే పేరుకుపోయి మురికిగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. పశువులు సైతం చెత్తను మేయడంతో అనారోగ్యం పాలై చనిపోతున్నాయి. చెత్తతో పాటు మురుగు కలవడంతో ఇంట్లోకి క్రిమికీటకాలు ప్రబలి వ్యాదులు, విష జ్వరాల భారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నామమాత్రంగా పనులను చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలేదని స్థానికులు వాపోతులన్నారు. ఎటుచూసిన అధికారుల అలసత్వమే ఇందుకు నిదర్శనమని స్పష్టంగా తెలుస్తుంది. ఇకనైనా అధికారులు కాలనీలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు.



డంపింగ్ యార్డు వద్ద పడి ఉన్న వ్యర్థాలను మేస్తున్న పశువులు



చందానాయక్ తండాలో డంపింగ్ యార్డు పక్కన వేసిన చెత్త

### సమస్యలను పరిష్కరిస్తా..



మాదాపూర్ డివిజన్ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటాను. చెత్త వేసే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్‌ను చేయించి దుర్వాసన, ఈగలు, దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకుంటాం. ప్రత్యేక కూడళ్లలో డంపింగ్ డబ్బాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

- జగదీశ్వర్‌గౌడ్, మాదాపూర్ కార్పొరేటర్

## శిల్పారామంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

**కొండాపూర్, జనవరి 1 :** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాదాపూర్‌లోని శిల్పారామంలో సందర్శకుల సందడితో మారు మోగింది. పల్లెటూరి అందాలను ఆస్వాదిస్తూ సందర్శకులు శిల్పారామమంతా తిరుగుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. బోటింగ్, బ్యాటరీ కారు, ఎడ్ల బండిపై ప్రయాణాలు సాగిస్తూ సంబురపడ్డారు. దీంతో పాటుగా శిల్పారామంలో ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు. నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శ్రీహరి మంగళంపల్లి, నేహాసింగ్ బృందాలచే భరతనాట్య ప్రదర్శన, న్యూఢిల్లీకి చెందిన కథక్ డ్యాన్స్ గ్రూప్, వాణి రమణ శిష్య బృందాలచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



చందానగర్ : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ప్రగతీభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసిన టీఆర్ఎస్వీ నాయకుడు హట్కర్ శ్రీనివాస్‌రావు

## టీటీడీ ప్రత్యేక పూజలు

### 200 కిలోల పులిహోరతో వెంకన్నస్వామి కైంకర్య సేవ

**చందానగర్, జనవరి 1 (నమస్తే తెలంగాణ) :** చందానగర్‌లోని శ్రీ విశాఖ శారద పీఠ పాలిత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ సముదాయంలో ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆనవాయితీ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఉదయం 4 గంటల నుంచి సుప్రభాత సేవ, సాలగ్రామ అభిషేకం, అర్చన, తిరుప్పావడ సేవ, 200 కిలోల పులిహోరతో కైకర్యం, శ్రీ వెంకటేశ్వర గద్య పారాయణం, సహస్త్ర నామార్చన, విశేషార్చనలు నిర్వహించారు. ఆంగ్ల సంవత్సరాది, ప్రభుత్వ సెలువు దినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



200 కిలోల పులిహోరతో స్వామికి కైంకర్యం నిర్వహిస్తున్న దృశ్యం



ప్రత్యేక పూజల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నా భక్తులు

## ఘనంగా కూచిపూడి బృందం న్యూఇయర్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కూచిపూడి నృత్య గురువు స్వేత, చిన్నారుల తల్లులు



కేక్ కట్ చేస్తున్న కమాండెంట్ సత్యనారాయణ

**చందానగర్ (నమస్తే తెలంగాణ) :** చందానగర్ పీజేఆర్ స్టేడియంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కూచిపూడి నాట్య గురువు స్వేత ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో చిన్నారి నృత్యకారిణిలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 2018కు స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నృత్యాకారిణీల తల్లులు పాల్గొని సందడి చేశారు.

**పోలీసు బెటాలియన్‌లో..**

**కొండాపూర్ :** కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ హెచ్ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బెటాలియన్ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రవిచెంద్ర, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.